nindam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, జనవరి 28, 2026 | సంపుటి - 22 | సంచిక 126 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## బహిరంగంగా వెళ్తే రహస్యం ఎలా అవుతుంది..?


- మంత్రుల భేటీపై సోషల్ మీడియా, కొన్ని ప్రసార మాధ్యమాల్లో 'విష ప్రచారం'
- అందరి ముందే ఒకే కారులో వెళ్లాం.. దాపరికాలు లేవు
- క్యాబినెట్ అనేది ఒక యూనిట్...
- పాలనను సమన్వయం చేసుకోవడం మా బాధ్యత
- మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పైనే మా భేటీలో ప్రధాన చర్చ
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

2



## ఫిబ్రవరి 11న మున్సిపోల్స్

12న అవసరమైతే రీపోలింగ్




**నేటినుంచే నామినేషన్ల స్వీకరణ..30 వరకు గడువు**

**ఫిబ్రవరి 13న కౌంటింగ్ ..అదేరోజు ఫలితం వెల్లడి**

- మోగిన తెలంగాణ మున్సిపల్ నగారా
- 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎంపిక
- 31న నామినేషన్ల పరిశీలన.. ఫిబ్రవరి 3 వరకు ఉపసంహరణ
- వెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- షెడ్యూల్ ప్రకటించిన కమిషనర్ రాణి కుముదిని






**హైదరాబాద్,జనవరి27(నినాదం):**

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈ ఎన్నికల ప్రక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు

▸▸తరువాయి 2లో..



6 విద్య

## అద్భుత ఘట్టం.. ఆవిష్కృతం

**నేటి నుంచే వనదేవతల మహాజాతర**

- మూడు రోజుల పాటు తల్లులకు ప్రత్యేక పూజలు
- నేడు సారలమ్మ.. రేపు సమ్మక్క గద్దెలపై కొలువుదీరనున్న వనదేవతలు
- భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మేడారం, (నినాదం):**

మేడారం అడవిలో అద్భుతఘట్టం ఆవిష్కృతం కానుంది. నేటి నుంచి వనదేవతల మహాజాతర ప్రారంభం కాబోతుంది. ప్రపంచ వ్యాప్తంగా మేడారం మహాజాతర కీర్తిని చాటేలా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మూడు రోజుల పాటు జరిగే ఈ మహాజాతరకు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల నుంచి భక్తులు తరలి రాబోతున్నారు. మహా జాతరకు 2నుంచి 3 కోట్ల మందికి పైగా భక్తులు వస్తారని అధికారుల అంచనా వేస్తున్నారు. దీనికి తగ్గట్లుగా ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది.

## జిందాల్ పవర్ ప్లాంట్‌తో వాతావరణ కాలుష్యం

- అనుమతి లేకుండానే నిర్మాణ పనులు
- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా

2

**కాకినాడ,జనవరి27(నినాదం):** పెద్దాపురం మండలం ఆనూరు పంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా, ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా నిర్మించ తలపెట్టిన జిందాల్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆర్డీఓ కార్యాలయం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

## ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

- రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు
- కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- పఠాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ భవనానికి నేడు శంకుస్థాపన
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

**హైదరాబాద్,జనవరి27(నినాదం):**

తెలంగాణ ప్రజలకు వేగవంతంగా పారదర్శకంగా అత్యుత్తమ సేవలు అందించాలనే లక్ష్యంతో రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత పదేళ్లలో ఆనాటి పాలకుల స్వార్థపూరిత నిర్ణయాల వల్ల రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని విమర్శించారు. గడచిన రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు, సూచనల మేరకు భ్రష్టుపట్టిన వ్యవస్థను సంస్కరిస్తూ రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నామని తెలిపారు.

▸▸తరువాయి 2లో..



## నేను చెబుతున్న మొదటి దయ్యం అతనే

- అతనే గుంపు మేస్త్రీ రేవంత్‌కు గూఢచారి
- కెసిఆర్ ఎన్ని ఇడ్లీ తిన్నాడన్నది చేరవేసే ఏజెంట్
- మాజీ ఎంపి సంతోష్ రావుపై మండిపడ్డ కవిత

2

**హైదరాబాద్,జనవరి27(నినాదం):**

తాను చెప్పిన మొదటి దయ్యం సంతోష్ రావేనని తెలంగాణ జాగ్రుతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. ఉద్యమకారులకు ఉద్యమ నాయకుడిని దూరం చేసింది అతనేనని కవిత ఘాటుగా విమర్శించారు. గద్దర్ లాంటి నాయకులు గేటు బయట ఉండాల్సి వచ్చిందంటే దానికి కారణం ఆయనేనని ఆరోపించారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.బీఆరఎస్ మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగ[illegible]తి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన కామెంట్స్ చేశారు.





11 విద్య

## దోచుకుంటున్న కార్పొరేట్ స్కూళ్లు

- నేను విద్యామంత్రి అయితే వాటిని మూయించేస్తా
- నల్లగొండలో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ స్కూలు నిర్మాణం
- 8కోట్లతో అత్యాధునికంగా నిర్మాణం
- రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## బడ్జెట్ పద్దులకు తుది మెరుగులు

- నార్త్ బ్లాక్‌లో హల్వా వేడుకలు • పాల్గొన్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ • పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలపై అఖిలపక్షం
- వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు



**న్యూఢిల్లీ,జనవరి27(నినాదం):**

ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుకను ఆర్థిక శాఖ కార్యాలయం నార్త్ బ్లాక్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సహాయ మంత్రి పంకజ్ చౌధరీ పాల్గొన్నారు. అలాగే ఆర్థిక శాఖ పరిధిలోని అన్ని విభాగాల కార్యదర్శులు, బ్జడెట్ రూపకల్పనలో భాగమైన అధికారులు కూడా హాజరయ్యారు. అనంతరం ఆమె బ్జడెట్ ప్రెస్‌ను పరిశీలించారు. ప్రింటింగ్, ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా తొమ్మిదోసారి. ఒక వైపు అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, మరోవైపు మన దేశం 7.4శాతం వృద్ధి సాధిస్తున్న తరుణంలో ఈ బడ్జెట్ వెలువడనుంది.

▸▸తరువాయి 2లో..

## టిడిపిలో కార్యకర్తలే అధినేతలు

5

- యువతకు పార్టీలో సముచిత స్థానం
- అన్ని పదవుల్లో సామాజిక న్యాయసూత్రం
- పార్లమెంటరీ కమిటీ శిక్షణ తరగతుల్లో లోకేశ్
- యువగళం పాదయాత్రకు మూడేళ్లు పూర్తి
- పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు



## భారత్, ఈయూ మధ్య స్వేచ్ఛావాణిజ్యం

**ఒప్పందం కుదిరిందన్న ప్రధాని మోడీ**

**వాణిజ్య ఒప్పందంతో తగ్గనున్న స్కాచ్, కార్ల ధరలు**

**న్యూఢిల్లీ,జనవరి27(నినాదం):**

భారత్`ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదిరినట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్`ఈయూ మధ్య ఎఫ్‌టీఏ కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. మంగళవారం గోవాలో ఇండియా ఎనర్జీ వీక్` 2026ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ట్రేడ్ డీల్ గురించి మాట్లాడారు. ఈ ఒప్పందంతో భారత్, ఐరోపా ప్రజలకు అద్భుతమైన అవకాశాలను అందిస్తుంది. ప్రపంచంలోనే

▸▸తరువాయి 2లో..



# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## జాతీయస్థాయి ఖో-ఖో పోటీలకు గురుకుల విద్యార్థి

### అభినందించిన ప్రిన్సిపల్ కృష్ణమాచార్య..

**సుల్తానాబాద్, జనవరి 27 (నినాదం):**



నారాయణపేట జిల్లాలో ఈ నెల 18, 19, 20 తేదీ లలో జరిగిన 35వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ అండర్14 బాలుర ఖో–ఖో పోటీలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సుల్తానాబాద్‌కు చెందిన విద్యార్థి ఎం మల్లేష్ అ ద్భుత ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయి ఖో–ఖో పోటీల కు ఎంపికయ్యాడు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.కృష్ణమాచార్య, వైస్ ప్రిన్సిపల్ కే. కోటి,పి. రాజ్ కుమార్,ఫిజికల్ డైరెక్టర్ పీడీ.డి. ప్రసాద్, పీఈటీ సురేందర్లు వెల్లడించారు. ఎంపికైన విద్యార్థిని పె ద్దపల్లి జిల్లా పీఈటీ అధ్యక్షులు వి. సురేందర్, కా ర్యదర్శి డీ. రమేష్, పీఈటీ కార్యదర్శి ప్రణయ్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, అం తర్జాతీయ ఖో–ఖో క్రీడాకారుడు గెల్లు మధుకర్ యాదవ్, పెద్దపల్లి జిల్లా ఖో–ఖో సంఘం కార్య దర్శి వేల్పుల కుమార్, అధ్యక్షుడు లక్ష్మణ్, కోశా ధికారి ఈ. నరేష్‌తో పాటు పాఠశాల ఉపాధ్యా యులు అభినందించారు.

### భక్తుల పుణ్యస్నానాల కోసం

## ఎల్లంపల్లి గేట్లు ఎత్తివేత

### నదీ తీర ప్రజలకు హై అలర్ట్!



**రామగుండం జనవరి 27 (నినాదం)**

సమ్మక్క–సారలమ్మ గద్దెల దర్శనానికి పోటెత్తే భక్తుల సౌకర్యార్థం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. భక్తుల పుణ్యస్నా నాల నిమిత్తం (మంగళవారం) మధ్యాహ్నం 03:00 గంటలకు ప్రాజెక్ట్ వరద గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.సుమారు 1000 క్యూసెక్కుల విడుదలరామగుండం, మంచిర్యాల నియోజకవర్గాల పరిధిలోని గద్దెల వద్దకు వచ్చే భక్తులకు నీటి ఎద్దడి కలగకుండా ఉండేందుకు, సుమారు 1000 క్యూసెక్కుల నీటిని గోదావరి దిగువ ప్రవాహంలోకి వదలనున్నట్లు ఇరిగేషన్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ పి. రవీంద్ర చారి ఒక ప్రకటనలో తెలిపారు.

**ప్రమాదం పొంచి ఉంది.. అప్రమత్తంగా ఉండండి!**

గేట్లు ఎత్తడం వల్ల నదీ ప్రవాహం ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉన్నందున, పరివాహక ప్రాంత ప్రజలు కింది జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు.

**భక్తులకు సూచన:**

పుణ్యస్నానాలకు వెళ్లే భక్తులు లోతైన ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలనీ, చేపల వేటకు వెళ్లేవారు, పల్లెకారులు నదిలోకి దిగరాదనీ, పశువులు, గొర్రెల మందలను నది పరివాహక ప్రాంతాలకు తీసుకెళ్లవద్దనీ,పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు.ప్రవాహం ఉధృతంగా ఉండే అవకాశం ఉన్నందున, ఎవరూ కూడా ప్రమాదకర ప్రాంతాల్లోకి ప్రవేశించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని నీటి పారుదల శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

## మంథని మున్సిపల్ బరిలో జనసేన

### అన్ని వార్డుల్లో పోటీ చేస్తాం : మంథని నియోజకవర్గ ఇన్చార్జి మాయ రమేష్





**మంథని, జనవరి 27( నినాదం)**

మంథని మున్సిపల్ పరిధిలో జనసేన పార్టీ ఉంటుందని మంథని నియోజకవర్గ ఇన్చార్జి మాయ రమేష్ స్పష్టం చేశారు. మంగళవారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్ లో జనసేన ఇన్చార్జి మాయ రమేష్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంథని మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల నుండి పోటీ చేస్తు న్నామని ఆయన వివరించారు. తెలంగాణ అంటే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఎనలేని అభిమానమని అన్నారు. జనసేనాని ఇష్టదైవమైన కొండగట్టు అంజన్న ఇచ్చిన ధైర్యంతో మంథని మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి తీరుతామని ఆయన తెలిపారు. త్వరలోనే విధివిధానాలను ప్రకటిస్తామని ఆయన ఖరారు చేశారు. జనసేన పార్టీకి అధికార చిహ్నమైన గాజు గుర్తు ఉందని, అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఎన్నికల్లో ముందుకు వెళ్తామని ఆయన వివరించారు. పార్టీ అభ్యర్థుల పేర్లు పరిశీలనలో ఉన్నాయని, పలు పార్టీల నుండి ఆశావాహులు జనసేన నుండి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. పార్టీల్లో కొనసాగుతున్న సీనియర్లకు అవకాశం కల్పిస్తామని, కచ్చితంగా మంథని మున్సిపల్ ఎన్నికల్లో జనసేన విజయం సాధించడానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మండల పార్టీ అధ్యక్షుడు బూడిద అనిల్, ముత్తారం పార్టీ అధ్యక్షుడు సట్ల సతీష్, జనసేన నాయకురాలు ఎడ్ల అంజలి, పార్టీ యువ నాయకులు గాజుల హరీష్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారులకు టియుడబ్ల్యూజే డైరీల అందజేత

**నిర్మల్ ప్రతినిధి, జనవరి 27.(నినాదం):**



టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో నూతన సంవత్సరము 2026కు సంబంధించిన డైరీలను జిల్లా అధికారులకు ఘనంగా అందజేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండూరు రవీందర్ నాయకత్వంలో మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకీ షర్మిల, జాయింట్ కలెక్టర్ కిశోర్ కుమార్లకు ఈ డైరీలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో పత్రికా రంగం నిర్వహిస్తున్న సేవలు అమూల్యమైనవని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతాయుత పాత్ర జర్నలిస్టులదని పేర్కొన్నారు. నూతన సంవత్సరంలోనూ ప్రజాహిత కార్యక్రమాలకు, సామాజిక అవగాహన కార్యక్రమాలకు మీడియా మరింత బలంగా నిలవాలని ఆకాంక్షించారు.మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభమని, ప్రభుత్వ–ప్రజల మధ్య వారధిగా పత్రికా రంగం కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు,జిల్లా ఉపాధ్యక్షులు గుమ్ముల ఆశోక్, జల్ద మనోజ్,రాజేశ్వర్,కూన రాజు, వేణు, ప్రతినిధులు పాల్గొన్నారు

## కార్పోరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి

- మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్
- కళ్యాణ్ నగర్ లక్ష్మి నగర్ లో కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డుల పంపిణీ



**గోదావరిఖని టౌన్ జనవరి 27 (నినాదం):**

అబద్దాలకు మోసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ, అడ్డగోలు హమిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది రేవంత్ సర్కార్ కాంగ్రెస్ పార్టీ అని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం స్థానిక కళ్యాణ్ నగర్ లక్ష్మినగర్లో కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాలుగా చేస్తున్న మోసాలను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రతేక్షంగా సంతకాలు చేసిన అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామిలను అమలు పర్చడం లేదన్నారు. ఎన్నికల సమ యంలో దొంగ హామీలు ఇవ్వడం అధికారం లోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్కు పరి పాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్య బట్టారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మి కులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబి డ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే ఆడ పిల్లలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మో సం చేశారన్నారు. రాజీవ్ యువ కిరణాల పేరుతో నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుని, ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజా ల్లోకి తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, పార్టీ కార కర్తలు బాకీ కార్డును గడపగడపకూ తీసుకె ప్రజలను చైతన్యం చేయాలని పిలుపు చ్చారు. కాంగ్రెస్ పార్టీ మెసాలను విసిగిపోయిన ప్రజలు తిరిగి కేసీఆర్ పాలన ను కోరుకుంటున్నారని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ కి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూల విజయ రెడ్డి గోపు అయిలయ్య యాదవ్ పర్లపల్లి రవి నారాయణదాసు మారుతి చెలకలపల్లి శ్రీనివాస్ కల్వచర్ల కృషవేణీ బాదె అంజలి ముద్దసాని సంధ్యా రెడ్డి బోడ్డుపల్లి శ్రీనివాస్ మేడి సదానందం ఆర్శనపల్లి శ్రీనివాస్ కుమార్ నాయక్ కరవేద శ్రీనివాస్ రెడ్డి పిల్లి రమేష్ జిట్టవేన ప్రశాంత్ కుమార్ బస్వరాజ్ గంగరాజ్ కిరన్ జీ కనక లక్ష్మి గుర్రం పద్మ అవూనూరి వెంకటేష్ పవన్ కుమార్ పాల్గొన్నారు.




### శాంతియుత వాతావరణంలో మున్సిపల్

## ఎన్నికల నిర్వహణ పోలీసు శాఖ ప్రధాన ధ్యేయం

- నేటి నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో నామినేషన్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు
- ఎన్నికల కోడ్ ముగిసే వరకు ర్యాలీలు, రాస్తారోకో లు పూర్తిగా నిషేధం
- సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు
- ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 27.(నినాదం):**

మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో రేపటి నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానున్న సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లాలో ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని రకాల భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేస్తుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటూ, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)ను కచ్చితంగా అమలు చేస్తామని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, కార్యకర్తలు, సాధారణ ప్రజలు అందరూ ఎన్నికల కమిషన్ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం, ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలు చేస్తే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కలగకుండా పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తు ప్రణాళికను రూపొందిస్తామని, పోలింగ్ కేంద్రాల వద్ద తగిన సంఖ్యలో పోలీస్ అధికారులను,సిబ్బందిని,అవసరమైన చోట అదనపు బలగాలను మోహరిస్తామని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అదనపు బందోబస్తు, మొబైల్ పెట్రోలింగ్ బృందాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.లైసెన్స్ కలిగిన ఆయుధాలు ఉన్న వారు వాటిని వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లలో జమ చేయాలని ఆదేశించారు. అలాగే అక్రమ ఆయుధాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టి, పట్టుబడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంత వరకు ఎలాంటి అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించరాదని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తలు, విద్వేషపూరిత సందేశాలు, రెచ్చగొట్టే పోస్టులు ప్రచారం చేస్తే సైబర్ చట్టాల ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉంటుందని, ప్రజల సహకారంతోనే శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడం సాధ్యమవుతుందని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి ప్రజాస్వామ్య పండుగను విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.



### రిటైర్మెంట్ తరువాత

## శేషజీవితం సుఖమయం కావాలి

### ప్రాజెక్టు ఇంజనీర్ ఉదయ్ భాస్కర్

**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 27(నినాదం):**

సింగరేణిలో సుధీర్ఘ కాలం విధులు నిర్వహించి సంస్థ అభివృద్ధిలో పాలుపంచుకున్న ఉద్యోగులు రిటైర్మెంట్ తర్వాత శేషజీవితాన్ని సుఖ సంతోషాలతో ఆనందత్సాహలతో గడపాలని అర్జీ–3 డివిజన్ పరిధిలోని ఓసీపీ–1 ప్రాజెక్టు ఇంజనీర్ ఉదయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం ఓసీపీ–1 బేస్ వర్క్ షాపులోని డోజర్ సెక్షన్లో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా హాజరై పాల్గొన్నారు. ఈ నెలాకరున ఉద్యోగ విరమణ పొందుతున్న జగన్నాథ్ రామ్(ఈపీ ఫిట్టర్)ను అధికారులు,తోటి ఉద్యోగులతో కలిసి పూలమాలలతో సత్కారించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బేస్ వర్క్ షాప్ హెచ్.ఓ.డి జీవీ. సత్యనారాయణ, సెక్షన్ ఇంచార్జ్ పి.శ్రీనివాస్ రావు, రఘుకుమార్, సాయి కుమార్, ఏఐటీయూసీ నాయకులు నక్క రమేష్, ఐఎన్టీయుసీ ఎనగందుల సదానందం, జక్కుల దామోదర్ రావు, కి.కిషన్ రెడ్డి, వెంకట్రాజం, ఆర్.రాజేందర్. జిటుకు శ్రీనివాస్, భోగం పూర్ణాకర్, కోట రాఘవ రెడ్డి, బచ్చా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### మంథని మున్సిపాలిటీ పరిధిలోని

## పదో వార్డ్ బరిలో బండారి సమ్మన్న

**మంథని,జనవరి 27 (నినాదం)**



మంథని మున్సిపల్ పరిధిలోని పదవ వార్డ్ అభ్యర్థిగా బండారి సమ్మయ్య బరిలో నిల్వనున్నారు. గతంలో మంథని పట్టణ ఎంపిటిసిగా పనిచేసిన అనుభవం ఉండటంతో పాటు అందరితో కలుపుగోలుగా ఉండే బండారి సమ్మయ్యను మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థిగా నిలువనున్నారు.కాగా తన అభిమానుల, ఆత్మీయుల కోరిక మేరకు బరిలో ఉంటున్నట్టు ఆయన తెలిపారు.



### బీసీ సంక్షేమ వసతిగృహ

## విద్యార్థులకు ప్రేరణ తరగతులు

**నిర్మల్ ప్రతినిధి, జనవరి 27 (నినాదం):**

జిల్లాలోని వివిధ బీసీ ప్రీ మెట్రిక్ సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థులందరికీ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు మోటివేషన్ క్లాసులు నిర్వహించారు. మంగళవారం బాసర ఐఐఐటీ ప్రాంగణంలో విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నిపుణులు పరీక్షలపై భయం, ఒత్తిడిని అధిగమించే మార్గాలను విద్యార్థులకు వివరించారు. ఉన్న సమయాన్ని పకడ్బందీగా వినియోగించుకొని పరీక్షలకు ఎలా సన్నద్ధం అవ్వాలో శిక్షణ ఇచ్చారు. పలువురు సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ లు సబ్జెక్టుల వారిగా తరచూ అడిగే ప్రశ్నలు, పరీక్ష రాసే మెలుకువలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎబిసిడిఓ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిస్తాం


### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి, జనవరి 27 (నినాదం):**





మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. రాష్ట్రంలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదలైనందున, మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం నిర్మల్, భైంసా, ఖానాపూర్ మూడు మున్సిపాలిటీలలో, 244 పోలింగ్ కేంద్రాల్లో, 80 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనట్నుట్లు వెల్లడించారు. ఆర్వోలు, ఏఆర్వోలు, ఇత ర అధికారుల విధులకు సంబంధించి ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రేపు ఉదయం 10 గంటల 30 నిమిషాల నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ 30వ తేదీ, సాయంత్రం 5 గంటలకు ముగుస్తుందని వివరించారు. రేపటి నుంచే వార్డుల వారిగా ఎలక్టరోల్స్ ప్రదర్శించబడతాయని తెలిపారు. ఈనెల 31వ తేదీన నామినేషన్ల పరిశీలన పూర్తి చేయడంతో పాటు, చెల్లు బాటు అయ్యే నామినేషన్ల జాబితాను ప్రదర్శిస్తామని అన్నారు. ఫిబ్రవరి 11 వ తేదీన ఎన్నికలు నిర్వహించి, 13 వ తేదీన ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఎఫ్ఎస్ టి, ఎస్ఎస్ టి బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు పెద్ద ఎత్తున తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడి యా మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్య లు తీసుకుంటామని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ స్వీకరణ మొదలుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసేంతవరకు అవసరమైన పోలీసు బందోబస్తు కల్పిస్తామని చెప్పా రు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్ప కుండా పాటించాలని అన్నారు. లైసెన్సు గల ఆయుధా లు కలిగిన వ్యక్తులు, వెంటనే తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించాలని వివరించారు. సరియైన పత్రాలు లేనిదే అనుమతికి మించి నగదు వెంట తీసుకెళ్లడం నిషేదమని అన్నారు. అక్రమ మద్యం, నగదుపై నియంత్రణ ఉంచుతామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా ఎఎస్పీ రాజేష్ మీనా, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డీపీఆర్ఓ విష్ణువర్ధన్, నిర్మల్, ఖానా పూర్ మున్సిపల్ కమిషనర్ లు జగదీశ్వర్ గౌడ్, సుంద ర్ సింగ్, పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మేడారం.. ఓ మహా జనజాతర !

సంపాదకీయం

తెలంగాణలో జాతరలకు ప్రత్యేక స్థానం ఉంది. చిన్నాచితకా జాతర్లను ప్రతీ గ్రామంలోనూ..ఆయా ప్రాంతాల్లోనూ చూస్తుంటాం. జాతరలో అనేక రకాల దేవతలను స్మరించుకుంటుంటారు. ఒక్కో జాతర ఒక్కో లక్ష్యంగా సాగుతుంది. స్థానిక దేవతులకు మొక్కులు చెల్లించుకునే జాతరలు ఈ ప్రాంతంలో కోకొల్లు. కొమురవెల్లి, కొత్తకొండ.. కొండపోచమ్మ...ఇలా అనేక జాతరలు ప్రసిద్ది చెందాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అనేక జాతరలు సాగుతుంటాయి. అయితే ఇవన్నీ ఒక ఎత్తయితే..మేడారం జాతర మరో ఎత్తు. కేవలం గిరిజన సంప్రదాయాలకే పరిమతమైన ఈ జాతర ఇప్పుడు సర్వజనావళి ఆమోదంగా మారింది. ఇక్కడి సమ్మక్క-సారలమ్మకు మొక్కులు చెల్లించుకోవడం కోసం గిరిజనేతులరే ఎక్కువగా వస్తున్నారు. గద్దెలను దర్శించుకోవడం, బంగారం సమర్పించుకోవడం..మొక్కులు చెల్లించుకోవడం వంటివన్నీ గిరిజన సంప్రదాయంలో సాగినా...అందరినీ ఆకట్టుకునే, ఆకర్శించే జారతగా మేడారం మారింది. అలాగే జాతర నాలుగు రోజులు కోట్ల రూపాయల వ్యాపారం కూడా సాగుతుంది. సామాన్య వ్యాపారులకు ఇక్కడ బతుకు సాగుతుంది. మొత్తంగా మేడారం... జనజాతరకు రంగం సిద్ధం అయ్యింది. రెండేళ్ల కోమారు జరిగే జాతర కోసం ప్రజలు కళ్లల్లో వత్తులు వేసుకుని చూస్తుంటారు. అమ్మవార్లను దర్శించుకోవడం ఆయనవాయితీగా పెట్టుకున్నవారికి మేడారం జాతర ఓ మహాపండగ. కుటుంబాలతో కలసి అమ్మవారి గద్దెలను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకోవడం..తృప్తిగా ఇంటికి రావడంతో మనసు పులకించి పోతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఓ మారుమూల గ్రామం మేడారం ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా తలెత్తుకుని చూసేలా సిద్దం అయ్యింది. నిజానికి మేడారం పేరులోనే ఒక మహత్తు ఉందేమో అనిపిస్తుంది. ఎందుకంటే ఈ పేరు చెప్పగానే గిరిజనులు సహా, ఇక్కడికి వచ్చే భక్తులు పులకించి పోతారు. కొత్త చైతన్యం కానవస్తుంది. అమ్మవారిని దర్శించుకోగానే సరికొత్త జీవితంలోకి అడుగు పెడుతుంటారు. అంతా అమ్మదయ అన్న ధీమాతో జీవనాయనం సాగిస్తుంటారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ జాతర నిర్వహణ జిల్లా పాలనా యంత్రాంగానికి ఒక పెద్ద సవాల్ లాంటిదే. అయితే వారు కూడా అలవోకగా ఈ జారతను నిర్వహిస్తుంటారు. అందుకు అమ్మదయ కూడా కారణం కావచ్చు. దాదాపు కోటి మందికి పైగా గిరిజనులు, గిరిజనేతరులు హాజరయ్యే ఈ జాతర గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలను ఇప్పటికీ పాటిస్తూ ప్రత్యేకంగా నిలిచింది. ఒక అటవీ కుగ్రామంలో మౌలిక సదుపాయాలు అంతంతమాత్రంగానే ఉన్న ప్రాంతంలో జరిగే ఈ జాతరను గిరిజన కుంభమేళాగా అభివర్ణిస్తారు. ఈ జాతరకు హాజరయ్యే భక్తజన కోటి ఏయేటికాయేడు పెరుగుతందే తప్ప తగ్గడం లేదు. కేవలం ఆ తల్లుల దర్శనం చేసుకుంటే చాలు తమ కష్టాలు మాయం అవుతాయన్న భరోసాతో భక్తులు వస్తుంటారు.అందుకే ఏటేటా భక్తుల రాక పెరుగుతోంది. ఎంతోమంది ఎడ్ల బండ్లలో మేడారానికి వచ్చి కనీసం మూడు రోజులు బస చేస్తారు. ఇక్కడే వంటావార్పు చేసుకుని తమ జీవితం ధన్యమయ్యిందని భావిస్తారు. మతాలు, దేశాలు, పద్ధతులు వేరైనా సరే జాతరలు సహజంగా జరిగేవే. కానీ, ఏ జాతరకూ లేని ప్రత్యేకతలు, ఏ జాతరలోనూ కనిపించని విశిష్టతలు మేడారంలో కనిపిస్తాయి. గలగల పారే సంపంగివాగులో పుణ్యస్నానాలు చేసే కుంభమేళా లాంటి దృశ్యాలు ఇక్కడా కనిపిస్తాయి. గణగణ మోగే గంటలు హిందూ దేవాలయాల వాతావరణాన్ని ప్రతిధ్వనిస్తాయి. కొండకోనల మధ్య జనసందోహం శబరిమలను తలపిస్తుంది. తలనీలాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించే మరో తిరుమల ప్రత్యక్ష మవుతుంది. ఈ జాతర కేవలం కోయల సంప్రదాయాలను గౌరవించడం, గుర్తించడం వరకు మాత్రమే పరిమితం కాదు. నమ్మిన జనం కోసం ప్రాణమైనా ఇవ్వాలనే ఓ సందేశం కూడా అంతర్లీనంగా ఉంటుంది. యుద్ధంలో గెలిచిన కాకతీయులు సామ్రాజ్యాన్ని విస్తరించుకుని చక్రవర్తులయ్యారు. పోరాటం చేసిన మేడరాజులు మాత్రం దేవుళ్లు అయ్యారు. అయితే ఇక్కడికి వచ్చే వారెవ్వరూ గత చరిత్రలోకి వెళ్లరు. అమమవార్లపై ఉన్న నమ్మకంతో మొక్కులు చెల్లించుకుంటారు. మళ్లీమళ్లీ వస్తామని మొక్కుకుంటారు. మేడారం మహా జాతరకు అందుకే భక్తులు పోటెత్తుతారు. సమ్మక్క, సారలమ్మ దర్శనం కోసం లక్షలాదిగా తరలివస్తుంటారు. వరాలిచ్చే దేవతలుగా వెలుగొందుతున్న తల్లులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర పరిసరాలు కిక్కిరిసిపోయిన, దర్శనం అవుతుందా కాదా అన్న సందేహం లేకుండా ముందుకు సాగుతుంటారు. మేడారం-పస్రా, మేడారం-తాడ్వాయి రహదారుల వెంట చెట్లకింద భక్తులు విడిది చేయడం ఆనవాయితీ. ప్రకృతి ఒడిలో వంటలు చేసుకొని విందుభోజనాలు చేస్తూ ఇళ్లకు తిరుగు ప్రయాణమవుతుంటారు. గుడిలో దేవుడు..పూజారి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పొర్లు దండాలు వంటివన్నీ ఏవీ లేని ఈ జాతర తెలంగాణ జాతరల్లో ప్రత్యేకంగా నిలిచిపోతుంది. కోటానుకోట్ల మందికి ఆర్థ్య దైవంగా సమ్మకక్క-సారలమల్మ జాతర నాలుగు రోజులు రంజుగా సాగనుంది.

## భారత ఎన్నికల్లో
# పెరుగుతున్న ఆర్థిక అసమానతలు!


### ప్రజాస్వామ్యానికి సవాలు

**భారతదేశంలో ఎన్నికలు ఎప్పుడూ అత్యంత ఉత్సాహభరితంగా, పోటీతత్వంతో కూడుకున్నవే, కానీ ఇటీవలి కాలంలో వెలువడిన ఆర్థిక గణాంకాలు ఈ రాజకీయ క్రీడా క్షేత్రం క్రమక్రమంగా అసమానంగా మారుతోందనే చేదు నిజాన్ని వెల్లడిస్తున్నాయి. భారత ఎన్నికల సంఘానికి సమర్పించిన పత్రాలను పరిశీలిస్తే, గత దశాబ్ద కాలంలో ప్రధాన రాజకీయ పార్టీలైన భారతీయ జనతా పార్టీ (బిజెపి) మరియు కాంగ్రెస్ మధ్య ఎన్నికల ఖర్చులో విపరీతమైన వ్యత్యాసం పెరిగినట్లు స్పష్టమవుతోంది. ఈ మార్పు కేవలం అంకెలకే పరిమితం కాకుండా, భవిష్యత్తులో దేశ ఎన్నికల పోటీ స్వభావాన్ని ఏ విధంగా మార్చబోతుందనే తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఒకప్పుడు ఈ రెండు పార్టీల మధ్య వ్యయాల విషయంలో కొంతమేర సమతుల్యత ఉండేది. 2014-15 ఆర్థిక సంవత్సరంలో సాధారణ ఎన్నికలు జరిగిన సమయంలో, బిజెపి తన ఎన్నికల సంబంధిత వ్యయం సు మారు 925 కోట్ల రూపాయ లుగా నివేదించగా, కాంగ్రెస్ సుమారు 582 కోట్ల రూపాయ లను ఖర్చు చేసింది. ఆ సమయం లో ఉన్న ఈ వ్యత్యాసం కొంత పోల్చదగిన పరిధిలోనే ఉండేది.**




ఐదేళ్ల తర్వాత, 2019-20 ఎన్నికల చక్రంలో బిజెపి ఖర్చు 1,352 కోట్ల రూపాయలకు పెరిగినప్పటికీ, కాంగ్రెస్ కూడా 864 కోట్ల రూపాయల వరకు ఖర్చు చేయగలిగింది. అప్పుడు కూడా వ్యత్యాసం ఉన్నప్పటికీ, అది ప్రజాస్వామ్య పోటీని దెబ్బతీసేంత భారీగా కనిపించలేదు.అయితే, 2024-25 నాటికి ఈ పరిస్థితి ఊహించని విధంగా మారిపోయింది. ఎన్నికల సంఘం గణాంకాల ప్రకారం, బిజెపి తన ఎన్నికలు మరియు సాధారణ ప్రచారం కోసం సుమారు 3,355 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. దీనికి విరుద్ధంగా, కాంగ్రెస్ పార్టీ నివేదించిన ఖర్చు కేవలం 896 కోట్ల రూపాయలుగానే ఉంది. అంటే, అధికార పార్టీ తన ప్రధాన జాతీయ ప్రత్యర్థి కంటే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ నిధులను ఖర్చు చేసింది. భారత ఎన్నికల చరిత్రలో ఇలాంటి భారీ వ్యత్యాసం గతంలో ఎన్నడూ చూడలేదు. ఈ మార్పు కేవలం సంఖ్యలకే పరిమితం కాకుండా, ఆధునిక ఎన్నికల ప్రచార నిర్వహణ తీరును కూడా మార్చివేస్తోంది.నేటి కాలంలో ఎన్నికల ప్రచారం అంటే కేవలం బహిరంగ సభలు, రోడ్ షోలకు పరిమితం కావడం లేదు. ఇది నిరంతరాయంగా సాగే ఒక భారీ కార్యకలాపంగా మారింది. ఇందులో ఎలక్ట్రానిక్ మీడియా విస్తృతి, భారీ ప్రకటనలు, నిరంతరాయ ప్రయాణాలు, క్షేత్రస్థాయి సమీకరణలు మరియు అత్యంత వేగంగా స్పందించే కమ్యూనికేషన్ బృందాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఇటువంటి అత్యున్నత స్థాయి వ్యవస్థలను నడపడానికి భారీ ఆర్థిక సామర్థ్యం మరియు స్థిరమైన నిధుల ప్రవాహం అవసరం, కేవలం అప్పుడప్పుడు చేసే నిధుల సేకరణతో ఇది సాధ్యపడదు.డబ్బు ఒక్కటే ఎన్నికల ఫలితాలను శాసించదని కొందరు వాదించవచ్చు, గతంలో కొన్ని రాష్ట్ర ఎన్నికల్లో భారీగా నిధులు ఉన్న పార్టీలు ఓడిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఓటర్లను ఎప్పుడూ డబ్బుతో కొనలేకపోవచ్చు, కానీ ఆర్థిక శక్తి అనేది ఓటింగ్ ప్రారంభం కాకముందే ఎన్నికల వాతావరణాన్ని ప్రభావితం చేస్తుంది. ఇది ఏ పార్టీ మీడియాలో ఎక్కువగా కనిపిస్తుంది, ఎవరి సందేశం ప్రజల్లోకి బలంగా వెళ్తుంది, మరియు చిన్న పొరపాట్లు జరిగినప్పుడు కూడా నష్టం జరగకుండా ఏ పార్టీ తట్టుకోగలదు అనే విషయాలను నిర్ణయిస్తుంది. డబ్బు విజయాన్ని ఖాయం చేయకపోవచ్చు కానీ, అది ఓటమి నుంచి కోలుకునే అవకాశాలను ఖచ్చితంగా పెంచుతుంది.ప్రస్తుతం తలెత్తుతున్న ప్రధాన ఆందోళన ఏమిటంటే, ఈ ఆర్థిక అసమానతలు వ్యవస్థాగతంగా మారిపోతున్నాయా అనేది. ఒక పార్టీ దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో ప్రచారం చేయగలిగి, మరో పార్టీ తన వనరులను పొదుపుగా వాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడితే, ఆ ఎన్నికలు సిద్ధాంతాల మధ్య పోరాటం కంటే కేవలం "శబ్దం" చేసే పోటీగా మారుతాయి. ఇది దీర్ఘకాలంలో రాజకీయ పోటీని దెబ్బతీస్తుంది, సిద్ధాంత స్పష్టత కంటే పార్టీ యొక్క ఆర్థిక బలం మరియు సంస్థాగత సంపదకు ప్రాముఖ్యత పెరుగుతుంది. దీనివల్ల చిన్న పార్టీలు మరియు ఆర్థికంగా బలహీనంగా ఉన్న వర్గాలు జాతీయ రాజకీయాల్లో తమ ఉనికిని కాపాడుకోవడం కష్టతరమవుతుంది.రాజకీయ నిధుల సేకరణలో ఉన్న నియంత్రణల సడలింపు గురించి కూడా మేధావులు చర్చలు జరుపుతున్నారు. కేవలం పారదర్శకత మాత్రమే ప్రజాస్వామ్యాన్ని కాపాడలేదని, ఈ నిర్మాణాత్మక అసమానతలు దేశ ప్రజాస్వామ్య పునాదులనే కదిలించే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. వనరుల లభ్యతలో ఇంత భారీ వ్యత్యాసం ఉన్నప్పుడు, పార్టీల మధ్య అంతర్గత పునరుద్ధరణ (తీవఅవఖుశ్రీ) జరగడం కూడా కష్టమవుతుంది, ఎందుకంటే కొత్త ఆలోచనలున్న నాయకులకు కూడా తమ గొంతు వినిపించడానికి భారీ ఆర్థిక వనరులు అవసరమవుతున్నాయి. ఇది చివరికి రాజకీయాల్లో ధనిక మరియు శక్తివంతమైన వర్గాల పెత్తనాన్ని పెంచి, సామాన్యుడి ప్రాతినిధ్యాన్ని తగ్గించే అవకాశముంది.భారత ప్రజాస్వామ్యం ఇప్పటికీ క్రియాశీలంగా ఉన్నప్పటికీ, పోటీదారుల మధ్య ఉన్న ఈ సామర్థ్యపు వ్యత్యాసం ఆందోళన కలిగిస్తోంది. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో ఓటర్లకు నిజమైన ప్రత్యామ్నాయ ఎంపికలు లేకుండా పోయే ప్రమాదం ఉంది. అంతిమంగా, ఎన్నికలు అనేవి అభ్యర్థుల యొక్క విశ్వసనీయత, నాయకత్వం మరియు ప్రజా నమ్మకంపై ఆధారపడి గెలవాలి తప్ప, కేవలం ప్రత్యర్థుల కంటే ఎక్కువ ఖర్చు చేసే సామర్థ్యం మీద కాకూడదు. ఆర్థిక శక్తి మరీ పెత్తనం చెలాయిస్తే, ప్రజాస్వామ్య క్షేత్రం అందరికీ తెరిచి ఉన్నట్లు అనిపించినా, దాని సమతుల్యత మాత్రం నెమ్మదిగా ఒకవైపే మొగ్గ చూపుతూ పోతుంది.

-వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863




# గోలివాడ...కదిలిన ఊరూవాడ

- మినీ మేడారంలా వనదేవతల జాతర
- రూ కోటి 15 లక్షల నిధులతో గద్దెలఅభివృద్ధి
- భక్తుల సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యత
- విస్తృత ఏర్పాట్లు,కనిపించని లోటుపాట్లు
- నేటినుండి మూడురోజులపాటు భక్తుల రాక
- శభాష్ అనిపించేలా చైర్మన్ శంకర్ రెడ్డి చొరవ
- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సహకారంతో సరికొత్త శోభ



***రామగుండం, జనవరి 27 (నినాదం): గోలివాడలో నిర్వహించనున్న సమ్మక్కసారలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రతీ ఏటా వేలాదిగా భక్తులు తరలివచ్చే ఈ మహాజాతరకు ఈసారి మరింత వైభవంగా ఏర్పాట్లు చేశారు.జాతర నిర్వహణకు సంబంధించి చైర్మన్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఏవో రాజ్ కుమార్ పర్యవేక్షణలో పటిష్టమైన ప్రణాళికతో ఏర్పాట్లు చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, రోడ్లు, దర్శన సౌకర్యాలు వంటి అన్ని మౌలిక వసతులను సమకూర్చారు...***

ప్రత్యేకంగా రూ కోటి 15 లక్షల వ్యయంతో సమ్మక్కసారలమ్మ ఆలయ పరిసరాల్లో చేపట్టిన పునర్నిర్మాణ పనులు అద్భుత ఘట్టాన్ని ఆవిష్కరిం చాయి. ఆలయ ప్రాంగణం విస్తరణ, భక్తుల రాకపోకలకు అనువుగా రోడ్ల అభివృద్ధి, శాశ్వత సౌకర్యాల కల్పన వంటి పనులు విజయవంతంగా పూర్తి చేశారు.జాతరకు వచ్చే భక్తులు ప్రశాంతంగా అమ్మవార్లను దర్శించుకునేలా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తుల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడంతో పాటు, సంప్రదాయబద్ధంగా పూజలు, కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.చైర్మన్ శంకర్ రెడ్డి భక్తి భవ్యత,గ్రామ అభివృద్ధిపై బాధ్యత చూపరులచే శభాష్ అనిపిస్తున్నాయి. ఈసారి గోలివాడ జాతర సౌకర్యాల సమ్మేళనంగా నిలవనుందని గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

#### మౌలిక వసతులు భక్తులకోసం

#### ప్రత్యేక చర్యలు...

తాగునీటి కోసం ప్రత్యేక వాటర్ ట్యాంకులు, పైప్‌లైన్ ఏర్పాట్లు, నిరంతర విద్యుత్ సరఫరా కోసం అదనపు లైటింగ్ హంగులు.ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బంది.భక్తుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా రోడ్లు, దారి మార్గాల అభివృద్ధి.వృద్ధులు, మహిళలు, పిల్లలకు అనుకూలంగా ప్రత్యేక దర్శన ఏర్పాట్లు.

#### ఆలయ పునర్నిర్మాణ పనులు...

ఆకర్షణగా నిలిచిన అభివృద్ధికోటి 15 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సమ్మక్కసారలమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులు ఈ జాతరలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఆలయ ప్రాంగణం విస్తరణ, గర్భగుడి పరిసరాల అభివృద్ధి, భక్తుల కోసం శాశ్వత సౌకర్యాల ఏర్పాటు చేయడం జరిగింది.

#### భద్రత క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి...


జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణ, జన సమూహ నిర్వహణకు పోలీస్‌లు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

#### గ్రామస్థుల సహకారం....

గ్రామస్తులు స్వచ్ఛందంగా జాతర ఏర్పాట్లలో వాలంటీర్లుగా పాల్గొంటూ, భక్తులకు సహాయం అందిస్తున్నారు. సమ్మక్కసారలమ్మల ఆశీస్సులతో జాతర విజయవంతం కావాలని గ్రామమంతా భక్తి వాతావరణంతో నిండిపోయింది.ఈసారి గోలివాడ సమ్మక్కసారలమ్మ జాతర ఆధ్యాత్మిక వైభవం, అభివృద్ధి, ప్రజా సేవకు నిలువెత్తు నిదర్శనంగా నిలవనుంది.









ఆలయ చైర్మన్ శంకర్ రెడ్డి

### బాల గేయ సాహిత్య ఆద్యులు
# గిడుగు సీతాపతి

**జనవరి 28గిడుగు వెంకట సీతాపతి జయంతి**

బాల సాహిత్య రచయితల్లో ప్రథముడిగా, ప్రముఖుడిగా భావిం చ బడతారు గిడుగు వెంకట సీతాపతి.1800 సంవత్సరానికి పూర్వం బాల సాహిత్యమనేది ఎక్కువగా కనిపించేది కాదు. ఉన్నా అది లిఖితం కానిదే. జానపద సాహిత్యంలో అంతర్భాగమై ఉండేది. 1819లో పిల్లల కోసం విక్రమార్కుని కథలు పుస్తకం అచ్చయ్యింది. ఆనాటి నుంచి బాలసాహిత్యం ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన సాహిత్యంగా వచ్చింది. 20వ శతాబ్ది ప్రారంభంలో అధునిక తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రి యలు ఆంగ్ల భాషా సాహిత్య ప్రభావ కారణంగా పరిణమించినట్లే బాలసాహిత్య ప్రక్రియ కూడా ఆంగ్ల సాహిత్య ప్రభావం వల్ల వచ్చింది. పిల్లలు చదివి అర్థం చేసుకో గల సాహిత్యం ఈ వికాస దశలోనే వెలువడింది. బాల సాహిత్యంతో గిడుగు వెంకట సీతాపతికి విడదీయ రాని సంబంధం ఉంది.సీతాపతి 1885వ సంవత్సరం జనవరి28 వ తేదీన విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం తెలుగు వ్యావ హారిక భాషోద్యమసారధి అయిన గిడుగు వెంకటరామ మూర్తి దంప తులకు జన్మించారు. మద్రాసు క్రైస్తవ కళాశాలలో చరిత్రలో పట్ట భద్రులై కొంతకాలం పర్లాకిమిడిలో చరిత్ర ఉపన్యాసకులుగా పని చేశారు. వ్యావహారిక భాషోద్యమం లోను, సవర భాషోద్దరణ లోను తండ్రికి కుడిభుజంగా నిలిచి విశేషా నుభవం గడించారు. రైతుబిడ్డ, స్వర్గసీమ, పల్నాటి యుద్ధం, భక్తిమాల వంటి కొన్ని చలన చిత్రాల్లోను మరియు కొన్ని నాటకా ల్లోను నటించారు. మాగంటి బాపినీడు సంపాదక త్వంలో వెలు వడిన ఆంధ్ర సర్వస్వానికి అనేక వ్యాసాలు రాశారు. తెలుగులో భాషాసమితి ఏర్పడినప్పుడు తెలుగు విజ్ఞాన సర్వస్వానికి ప్రధాన సంపాదకుడిగా నియమితు లయ్యారు. చరిత్ర - రాజనీతి శాస్త్ర సంపుట సంపాదక వర్గంలో ప్రముఖ పాత్ర పోషించారు. సూర్యరాయాం ధ్ర నిఘంటువు చివరి దశలో ఆయన సంపాదకత్వం వహిం చారు. ఆయన రచనల్లో ముఖ్య మైనవి భారతీ శతకం, సరస్వతీ విలాసం, కొద్దిమొర్ర కువలయావళీ నాటిక మొదలైనవి. కేంద్ర సాహిత్య అకాడమీ వారి అభ్యర్థనపై తెలుగు సాహిత్య చరిత్రను ఇంగ్లీషులోకి అనువదించారు. " తెలుగులో చంధోరీతులు' అనే గ్రంథానికి ఆంధ్ర ప్రదేశ్



Gidugu Venkata Sitapati
28th January 1885 - 19th April 1969

సాహిత్య అకాడమి పురస్కా రం లభించింది. ఆయనను ఆంధ్ర విశ్వకళా పరిషత్ కళా ప్రపూర్ణ బిరుదుతో గౌరవించింది. గిడుగు ఇంగ్లీషు రచనల్లోని విశిష్టతను గుర్తించి వాషింగ్టన్‌లోని అంతర్జాతీయ అకాడమీ డి.లిట్ ప్రదానం చేసింది. సీతాపతి రాసిన రచనలన్నీ ఒక ఎత్తు కాగా, బాలల కోసం సృష్టించిన సాహిత్యం మరొక ఎత్తు. ఈయన చిలకమ్మ పెళ్లి, ఎలుకా - పిల్లి, రైలుబండి, ఈగా-సాలీడు మొదలైన రచనలు 1907-1909 మధ్యకాలంలో 'వివేకవతి' పత్రికలో ప్రచురిత మయ్యాయి. ఆనాడు బాలగేయాలకు అసలు ఆదరణే వుండేది కాదు. రాతలు కాకుండా పిల్లలు మెచ్చేవి చిరకాలం మనసు లో నిలిచే కథలు, కబుర్లు తేలిక భాషలో చెప్పాలనేవారు సీతాపతి. తర్వాత 1940 సంవత్సరంలో సీతాపతి "భారతి' సాహిత్య మాస పత్రికకు సంపాదకులై నప్పుడు బాలలకోసం ఉపయుక్త రచనలు చేయమని కవులకు, రచయితలకు ప్రబోధించారు. అలా ప్రేరేపితులైన, నూతనోత్సాహ భరితులైన కవులు, రచయితలు బాలల కోసం రాసిన గేయాల్ని గేయకథల్ని, చిన్న కథల్ని 1955 సంవత్సరంలో 'బాలానందం' అనే అనే శీర్షికతో పుస్తకరూ పంలో ముద్రించారు. 1958 సం.లో బాలవినోదం అనే గేయసంపుటాన్ని ప్రచురించారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం స్థాపించిన బాలసాహిత్య రచనాల యాల్ని నిర్వహించి యువ రచయితలకు శిక్షణ కూడా యిచ్చా రు. ఎందరో, కవులకు రచయిత లకు మార్గ దర్శకులయ్యారు. పల్నాటి యుద్ధం(1947), భక్తి మాల(1941), రైతు బిడ్డ(1939), పంతులమ్మ(1943), మాలపిల్ల (1938) తదితర తెలుగు సినిమా లలో నటించారు. ఆయన ఏప్రిల్ 19, 1969లో హైదరాబాదులో తుది శ్వాస విడిచారు.

-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్,

బుధవారం, తెలంగాణ
28 జనవరి 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# ఎన్నికల నోటిఫికేషన్తో.. అభ్యర్థుల కసరత్తు

## పార్టీ బీఫామ్ కోసం అభ్యర్థుల ఎదురుచూపులు

## జమ్మికుంటలో త్రిముఖ పోటీ

## ఆసక్తి రేపుతున్న మున్సిపల్ ఎన్నికలు



**జమ్మికుంట, జనవరి 27 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో అభ్యర్థులు పార్టీ టికెట్ కోసం ఎదురుచూస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతనుండి28 బుధవారం నుండి 30వ తారీఖు వరకు నామినేషన్లు స్వీకరించుట 31న స్క్రూటీని, ఫిబ్రవరి 11న పోలింగ్ 13న కౌంటింగ్ తో పాటు అదే రోజు ఫలితాలు వెల్లడి కానుండడంతో జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల 30 వార్డులలో ప్రధాన కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో ఉండే అభ్యర్థులు వార్డులలో తమ బీఫామ్ టికెట్ కోసం విస్తృత ప్రయత్నాలు చేస్తున్నారు. హుజరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట హుజురాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ఆచితూచి అభ్యర్థులను ఎంపిక చేయడంతో పాటు గెలుపు గుర్రాలకు పట్టం కట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో సైతం తనదైన శైలిలో విస్తృత ప్రచారం నిర్వహించి సర్పంచి స్థానాలను సైతం ఎక్కువ మొత్తంలో హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచేలా ముందడుగు వేశారు. హుజరాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తే చూపుకునేందుకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు వ్యూహరచన చేస్తున్నారు. ఇప్పటికే రెండు మున్సిపాలిటీలలో పలు వార్డులకు కౌన్సిలర్ అభ్యర్థులను నియమించినప్పటికీ పూర్తిస్థాయిలో కొంతమంది బీఫాంలో ఇచ్చే విషయంలో సందిగ్ధంలో పడ్డారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఉన్న టిఆర్ఎస్ సైతం మున్సిపాలిటీలలో జెండా ఎగురవేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన ముఖ్య అనుచరులతో సమీక్షా సమావేశాలు నిర్వహించుతూ వార్డులలో మంచి పేరుతో పాటు అనుభవం ఉన్న అభ్యర్థుల కోసం వెతుకుతున్నారు. తన రాజకీయ భవిష్యత్తు సైతం హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలపైనే ఉండడంతో ఆచూతూచి అడుగులు వేస్తున్నారు. మరోవైపు 25 సంవత్సరాలు తన అడ్డాగా పేరు చెప్పిన ఈటల రాజేందర్ తన అనుచరులకు సమచితస్థానం కల్పించేందుకు బిజెపి పార్టీలో ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. బిజెపిలో బండి సంజయ్ వర్గానికి సంబంధించిన వారికే జమ్మికుంట హుజురాబాద్ మున్సిపాలిటీలో బిజెపి బీఫామ్ వస్తుందని పలువురు ఇప్పటికే చెబుతున్నప్పటికీ ఆశావాహులు మాత్రం తమ గెలుపు పై ధీమాగా ఉన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో పార్టీ బీఫామ్ అడుగుతున్న అభ్యర్థులు నాయకుల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు. కొన్ని వార్డులలో ఇప్పటికే పార్టీ నుండి బీఫామ్ దక్కని వారు సైతం స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి గెలవాలనే లక్ష్యంతో వార్డు ప్రజలను ప్రసన్నం చేసుకునే దిశగా ముందుకు అడుగులు వేస్తున్నారు. గతంలో కంటే కూడా ఈసారి జరగబోయే మున్సిపల్ ఎన్నికలు రసవత్తరంగా ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. నామినేషన్ వేసినప్పటినుండి పోలింగ్కు కొద్ది రోజుల సమయం మాత్రమే ఉండడంతో ఆ వార్డులలో ఉన్న ముఖ్య వ్యక్తులను పలుకుబడి ఉన్న వారిని కలుస్తూ తమ అభ్యర్థిత్వాన్ని బలపరిచాలంటూ కౌన్సిలర్ పోటీలో ఉండే అన్ని పార్టీల నాయకులు చర్చలు జరుపుతున్నారు. ఇప్పటికే చాలా వార్డులలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని సమాచారం మేరకు ముందస్తుగానే ఓటర్ లిస్టులను పట్టుకొని ఇంటింటికి తిరుగుతూ తమకు అందుబాటులో ఉంటూ సేవ చేయడంలో ముందు ఉంటానని హామీల వర్షం కురిపిస్తూ తమదైన శైలిలో ముందుకు దూసుకుని పోతున్నారు. ఈసారి జమ్మికుంట లో జరగబోయే ఎన్నికలు ఉత్కంఠ భరితంగా ఉంటాయని భావిస్తున్నారు.

## రోడ్డు నియమాలను ఉల్లంఘించటం నేరం




**మహేశ్వరం, జనవరి 27 (నినాదం):** రోడ్డు భద్రతా నిమయాలను ఉల్లంఘించటం ప్రమాదకరమని, రవాణచట్టం ప్రకారం నేరమని ఆర్టీఓ ఎం వీ ఐ లు అనూష, రాఘవులు, జగన్, ప్రసాద్ అన్నారు. సురక్షిత ప్రయాణాలకోసమే ప్రతిఒ క్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పక పాటించాలని వారు సూచించారు. జాతీయ రోడ్డు భద్రతమాసోత్సవాల్లో భాగంగా ఇబ్రహీంపట్నం ఆర్టీఓ ఆధ్వర్యంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం నాదర్గుల్ పరిధిలోని అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ ల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు, మోటార్ వెహికిల్ యాక్ట్ 1988, 2019లపై అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రోడ్డు భద్రత నియమా లను పాఠశాల స్థాయినుంచే విద్యార్థులకు పాఠ్యాంశంగా బోధిస్తే ప్రత్యేకంగా అవగాహన శిబిరాలు నిర్వహించాల్సిన అవసరం ఉండదని వారు పేర్కొన్నారు. నియమాలను ఉల్లంఘిస్తూ దేశంలో ప్రతియేటా లక్షలాదిమంది రోడ్డు ప్రమాదాల బారినపడి మృతిచెందుతున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడు తున్నవారిలో అధిక సంఖ్యాకులు హెల్మెట్ ధరిం చకుండా వాహనాలు నడుపుతున్న మైనర్లు, యువతేనని వారు తెలిపారు. ప్రమాదకరంగా వాహనాలు నడిపి విలువైన జీవితాలను కోల్పో వద్దని వారు సూచించారు. రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదములతో ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాణాలతో పాటు తమపై ఆధారపడిన కుటుంబ సభ్యుల భద్రత దృష్టిలో ఉంచుకొని జాగ్రత్త వాహనాలను నడపాలని సూచించారు. తప్పనిసరిగా హెల్మెట్ ను పెట్టుకోవాలని అదేవిధంగా కారులో వెళ్లేవారు సీటు బెల్టును పెట్టుకోవాలని తెలిపారు. మద్యం మత్తులో ప్రమాదాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఎంత తొందరగా చేరుకున్నామన్నది ముఖ్యం కాదని, ఎంత సుర క్షితంగా చేరుకున్నామన్నదే ముఖ్యమని వారు పేర్కొన్నారు. పాఠశాల యజమాన్యాలు అధికారులకు శాలుభతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, ఇంచార్జీ శ్రీనివాస్ విద్యార్థులు ఉపాధ్యాయుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
జిల్లాలో సరిపడ మందులు అందుబాటులో ఉన్నాయి.

## ప్రభుత్వ హస్పిటల్లో కార్పోరేట్ స్థాయి వైద్య సేవలు

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ రామారావు



**పాలేరు, జనవరి 27(నినాదం):** జిల్లాలోని అన్ని ప్రభుత్వ హస్పిటల్స్లో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీయంఅండ్హెచ్వో) డాక్టర్.డి.రామారావు పేర్కొన్నారు. మండలం లోని చెరువుమాధారం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యం కోసం వచ్చిన పేషంట్స్ ను సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న షెడ్ పనులను పరిశీలించారు. నేలకొండపల్లి నుంచి పీహెచ్సీ ని చెరువుమాధారం కు తరలించిన తరువాత సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన తాత్కాలిక మరమ్మతుల గురించి చర్చించారు. పనులను త్వరగా పూర్తి చేయించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు.జిల్లాలో ప్రభుత్వ హస్పిటల్ లో కార్పోరేట్ స్థాయి లో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా లో 20 ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు, 5 అర్బన్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రోగులకు మందుల కొరత లేదన్నారు. చెరువుమాధారం పీహెచ్సీ ని కొత్తగా ఏర్పాటు చేసిన తరువాత ప్రతీ రోజు 60 మంది కి పైగా పేషెంట్స్ వస్తున్నారని పేర్కొన్నారు. అన్ని రకాల వైద్య సేవలు సంపూర్ణంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దగ్గు జిల్లా వ్యాప్తంగా ఎక్కువగా ఉందన్నారు. చలి తీవ్రత తగ్గిన తరువాత తగ్గే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ప్రజలు ప్రభుత్వ హస్పిటల్స్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్.ఆర్.శ్రావణ కుమార్, వైద్యాధికారులు డాక్టర్.సన, డాక్టర్. నాగమణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా..

### 17వ వార్డు బరిలో ఎరుకల శంకరయ్య..



**చేవెళ్ల జనవరి 27 (నినాదం):** రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో చేవెళ్ల మున్సిపాలిటీ 17వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, న్యాయవాది ఎరుకల శంకరయ్య కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో పాటు చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరారు. 17వ వార్డులోని తన నివాసంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 68 సంవత్సరాలుగా తన తాత భీమయ్య తండ్రి విఠలయ్యతో పాటు తాను కాంగ్రెస్ పార్టీకి పనిచేసినట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి 68 సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం చేవెళ్ల మున్సిపాలిటీగా అభివృద్ధి చెందడం 17వ వార్డు రిజర్వేషన్ లో ఎస్టీ రిజర్వ్ కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎస్టీ వార్డు అయినా 17వ వార్డు నుండి తనకు అవకాశం ఇస్తే అందరి సహకారంతో ఘనవిజయం సాధించనున్నట్టు తెలిపారు.17వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ జెండాను రెప రెపలడిస్తానన్నారు. తనకు అధిష్టానంతో పాటు చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సహకారం ఎంతో అవసరమన్నారు.ప్రస్తుతం తాను 17వ వార్డులో పోటీ చేసేందుకు తగు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. 17వ వార్డు పరిధిలోని అన్ని వర్గాల ప్రజల మద్దతు తనకు ఉందన్నారు. ఇప్పటికే వార్డు ప్రజలను కలుస్తూ వారి సమస్యల సాధన కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. అధిష్టానంతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా ఆశీర్వదిస్తే రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తానని తెలిపారు.

## సీఎం కప్ మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయండి



**పాలేరు జనవరి 27 ( నినాదం):** ముఖ్యమంత్రి కప్-2026 మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల స్థాయి క్రీడల బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.పల్లె నుంచి ప్రపంచ స్థాయిలో క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పోటీల వలన గ్రామీణ ప్రాంతాలలో దాగి ఉన్న క్రీడా ప్రతిభవెలుగులోకి వస్తుందని అన్నారు. ఈ నెల 30 న బాలుర,31 న బాలికలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో విజేతలను జిల్లా స్థాయి కి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చెస్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలను విజయవంతం చేసేందుకు ప్రతీఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, పీఈటీలు అన్నపూర్ణ, రామకృష్ణ, ప్రశాంత్ పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపాలిటీని బిజెపికి అప్పగించండి





- అభివృద్ధి చేసే బాధ్యత మాది
- మున్సిపాలిటీల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంగ్రెస్, బిఆర్ఎస్
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి
- జమ్మికుంటలో బిజెపి నేతల బైక్ ర్యాలీ

**జమ్మికుంట, జనవరి 27 (నినాదం):** జమ్మికుంట మున్సిపాలిటీ ని బిజెపికి అప్పగిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తామని, పట్టణ రూపురేఖలు మారుస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. జమ్మికుంట బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వా నికి జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలనన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి గత కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం , నేటి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిందేమీ లేదని, పట్టణాల అభివృద్ధి వెనుకబాటుకు ఆ రెండు పార్టీలే కారణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిన మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ఒక్క పైసా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కేంద్ర ప్రభుత్వ 15 వ ఫైనాన్స్ నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం నేడు మున్సిపల్ ఎలక్షన్స్ నిర్వహిస్తుందన్నారు. 2014 లో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం పట్టణాల అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఆ దిశలోనే పట్టణాలను అమృత్ స్కీం లలో చేర్చిందని , కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను స్మార్ట్ సిటీ హోదా ఇచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వా నిధులతోనే మున్సిపాలిటీల అభివృద్ధి జరుగుతుందని, కరీంనగర్ స్మార్ట్ సిటీ కి వేల కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. మున్సిపాలిటీల, పట్టణాల ముఖ చిత్రాన్ని మార్చడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కృషితో జమ్మికుంట లోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల మైదానంలో రూ.6.5 కోట్ల కెలో ఇండియా నిధులతో నాలుగు లైన్ల అత్యాధునిక సింథటిక్ ట్రాక్ నిర్మాణం కానుందని, ఇది జమ్మికుంట కే తలమానికంగా మారనుందన్నారు. ప్రపంచ అథ్లెటిక్ ప్రమాణాలతో రూపొందునున్న ఈ ట్రాక్ ఉత్తర తెలంగాణ క్రీడాకారులకు ఓ వరం లాంటిదని, ఇక్కడ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణను అందిస్తుందన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జమ్మికుంటను మరింత అభివృద్ధి చేయాలని కృత నిశ్చయంతో ఉన్నారని , రైల్వే స్టేషన్ ను , పట్టణాన్ని అభివృద్ధి పథంలో కి తీసుకురావడానికి తగిన కృషి చేస్తున్నారని తెలిపారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సహాయ సహకారాలతో , కేంద్ర ప్రభుత్వం నిధులతో మున్సిపాలిటీలను అభివృద్ధి చేసే బాధ్యత బిజెపి తీసుకుంటుందని, జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు ఆకాశం ఇవ్వాలని కోరారు. బి, ఆర్ ఎస్ , కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసిగిపోయి ఉన్నారని , ప్రజలంతా నేడు బిజెపి వైపు చూస్తున్నారన్నారు. జమ్మికుంట పట్టణ ప్రజల దీవెనలతో మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జమ్మికుంట మున్సిపల్ ఇంచార్జి గోలి మసూద్ రెడ్డి, జెడ్పి మాజీ చైర్మన్ కనుమల గణపతి- విజయ, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుప్పాల రఘు, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, సర్పంచులు కావిడి కుమార్ స్వామి, బైరెడ్డి వెంకటరమణారెడ్డి, పుప్పాల రాజారం మరియు వెయ్యి మంది కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు

## కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**మునుగోడు, జనవరి 27 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం, నాంపల్లి మండలం. నేరేళ్లపల్లి గ్రామానికి చెందిన, బి ఆర్ఎస్ కార్యకర్త పొగాకు నగేష్ ఇల్లు కరెంటు షాక్ తో కాలిపోవడం జరిగింది.ఈ వార్త తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తక్షణ ఆర్థిక సాయం కొరకు 1,50,000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కుటుంబానికి అన్ని విధాలుగా నేను అండదండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యకర్తలే పార్టీకి బలమని వాళ్ళని ఎల్లవేళలా కాపాడుకోవడం నా బాధ్యతని వారికి ఏ కష్టం వచ్చినా ముందుండి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు. నగేష్ నీవు అదే పడుద్దని నీకు పార్టీ అండగా ఉంటుందని వారికి వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, నాంపల్లి బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు నరసింహారావు మరియు నేరెళ్లపల్లి గ్రామం సర్పంచ్ సాగర్ల యాదయ్య, ఉప సర్పంచ్ దాసరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దివంగత వీరమల్ల నరసింహ విగ్రహావిష్కరణ



**మునుగోడు, జనవరి 27 (నినాదం):** మునుగోడు మండలం కోతులారం గ్రామంలో, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దివంగత వీరమల్ల నరసింహ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. అనంతరం కుటుంబ సభ్యులు స్థానికులతో కలిసి, వీరమల్ల నరసింహ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, వీరమల్ల నరసింహ గతంలో ఊరికి చేసిన సేవలు గురించి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో, బీసీ సంఘం నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టి కోటి శేఖర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్



**మహేశ్వరం, జనవరి 27 (నినాదం)**
మృతురాలి కుటుంబాన్ని ఆదుకుంటామంటూ భరోసా ఇచ్చిన మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్ కడ్తాల్ మండల కేంద్రంలోని మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలో నిన్న సాయంత్రం అనారోగ్యంతో జటోత్ కమ్లి మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ విషయాన్ని గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న కడ్తాల్ మాజీ జడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలి కుటుంబానికి ఎలాంటి స్థిరాస్తులు లేవని, పూర్తిగా నిరుపేద కుటుంబమని తెలుసుకున్న దశరథ్ నాయక్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అధైర్యపడవద్దని, తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున వెంటనే రూ.5,000 ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబానికి అందజేశారు. అనంతరం జటోత్ కమ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా తమ ట్రస్ట్ ద్వారా అవసరమైన ప్రతి సందర్భంలో సహాయ సహకారాలు అందిస్తామని దశరథ్ నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్, మాజీ ఎంపిటిసి సక్రి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రవి నాయక్, మాజీ వార్డు సభ్యులు పత్తి నాయక్, నాయకులు శీను, శివ, శీను మల్లేష్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


## పేదల కళ్లల్లో వెలుగులు నింపుతున్న ఐక్యత ఫౌండేషన్



**మహేశ్వరం జనవరి 26 (నినాదం):** గత నెలలో కంటి శుక్లాల శస్త్రచికిత్సలు పూర్తి చేసుకున్న 143 మంది పేషెంట్లకు పునః సమీక్ష కార్యక్రమాన్ని మాడుగుల పట్టణ కేంద్రంలోని వాసవి ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ వైద్యుల బృందం సమర్థవంతంగా నిర్వహిస్తోంది. ఈ పునః సమీక్ష ప్రక్రియను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. పేషెంట్లను కలుసుకుని వారి కంటి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు ఇస్తున్న సలహాలు, సూచనలను ప్రత్యక్షంగా గమనించి పేషెంట్ల ఆరోగ్య పరిస్థితిపై సంతృప్తి వ్యక్తం చేశారు. గత నెలలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 143 మంది పేద పేషెంట్లకు విజయవంతంగా కంటి శుక్లాల ఆపరేషన్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈరోజు మరియు రేపు కూడా పేషెంట్ల పునః సమీక్ష కార్యక్రమం కొనసాగుతుందని వెల్లడించారు. పేద ప్రజల కళ్లల్లో వెలుగులు నింపే ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చెన్నైకి చెందిన వైద్య బృందం పేషెంట్లకు ఆరోగ్యకరమైన ఆహార విధానం గురించి వివరించి, కంటి సంరక్షణకు అవసరమైన జాగ్రత్తలు, సలహాలు సూచనలు అందజేశారు. పునః సమీక్షకు హాజరైన పేషెంట్లు మాట్లాడుతూ... ఎంతో ఖర్చుతో కూడుకున్న కంటి శుక్లాల ఆపరేషన్లు ఉచితంగా చేయించి, మళ్లీ వైద్యుల పర్యవేక్షణలో పునః సమీక్ష నిర్వహించడంతో పాటు ఉచితంగా కంటి అద్దాలు కూడా అందిస్తున్నారని తెలిపారు. తమ జీవితాల్లో వెలుగులు నింపిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని, ఆయన నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐక్యత మాడుగుల ఇంచార్జీ సూదిని జైపాల్ రెడ్డి, సభ్యులు రచ్చ శ్రీరాములు, శ్రీపతి, శేఖర్, నాగిళ్ళ శివ తదితరులు పాల్గొన్నారు.

## జంతు జాలం రక్షణ ధ్యేయంగా ర్యాలీ

### వెటర్నరీ వైద్యాధికారి డా. శ్రీలక్ష్మి



**నర్సంపేట జనవరి 27 (నినాదం) :** జంతు జాలం రక్షణ ధ్యేయంగా జంతు హింస నివారణ సంఘం వరంగల్ జిల్లా తరుపున నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల కేంద్రంలో బుధవారం ర్యాలీ నిర్వహించనున్నట్లు వెటర్నరీ వైద్యాధికారి డా. శ్రీలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి పశువుల హాస్పిటల్ వరకు విద్యార్థిని, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించబడుతుందన్నారు. అంతేగాక కుక్కలకు ఉచిత రేబీస్ టీకాలు వేయనున్నట్లు తెలిపారు. భూమిపై అవతరించిన జీవులు ఆహారం అన్వేషణలో వాటిని అనుసరించి నేర్చుకున్న మానవుడు కాలక్రమేణ నాగరికత అలవర్చుకుని నగరీకరణవైపు అడుగులువేసాడు. ఈ క్రమంలో మానవుడు ప్రకృతి అందులో నివసించే జంతుజాలం క్రమేణా అంతరించడానికి కారణమవుతున్నాడన్నారు. కొండలు, సరస్సులు, నదులు, సముద్రాలు, అడవులు చివరికి హిమఖండాలను కూడా నాశనం చేస్తూ ప్రకృతి వైపరీత్యాలకు కారణం అవుతున్నాడు. జీవించే ఆవాసాలు కోల్పోయి వేలసంఖ్యలో జీవజాలం కనుమరుగయ్యాయి. ప్రకృతిలో జీవిస్తూ ప్రకృతిని సంరక్షించే జీవజాలం అంతరించడంతో ప్రకృతి తన సమతుల్యత కోల్పోయి అనేక వైపరిత్యాలకు దారితీస్తున్నది. మానవ తప్పిదాలకు జంతుజాలం కూడ వేగంగా తమ ఉనికిని కోల్పోతున్నాయి. భూమిపై జీవించే జీవరాశు లకు హాని తలపెట్టిన నేరమవుతుందన్నారు. జీవుల సంరక్షణ లక్ష్యంగా అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం
28 జనవరి 2026




## తారకు ఐటిడీఏ పీ.ఓ ప్రశంస

**కొత్తగూడెం, జనవరి 27(నినాదం)**

భద్రాచలం ఐటిడీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో, గిరిజన బాలికల భద్రత, రక్షణ, సంక్షేమానికి అంకితంగా సేవలు అందిస్తున్న వసతి గృహ సంక్షేమ అధికారి తారకు అధికారిక గౌరవం లభించింది. జూలూరుపాడు మండలం పడమటి నరసాపురంలో ఉన్న బాలికల వసతి గృహాన్ని సురక్షిత ఆశ్రయంగా తీర్చిదిద్దిన ఆమె సేవలను గుర్తించిన ఐటిడీఏ పీ.ఓ రాహుల్ ఐ.ఏ.ఎస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేయబడింది. వసతి గృహంలో నివసిస్తున్న ప్రతి బాలిక భద్రతే ప్రథమ ప్రాధాన్యంగా తీసుకొని, రోజువారీ పర్యవేక్షణ, క్రమశిక్షణతో కూడిన నిర్వహణ, సిబ్బందిపై నిరంతర నియంత్రణతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా తీసుకుంటున్న చర్యలు అధికారుల ప్రశంసలు పొందాయి. బాలికలు భయం లేకుండా నివసిస్తూ చదువుపై పూర్తిగా దృష్టి పెట్టగల వాతావరణం ఏర్పడేలా తార చూపిన శ్రద్ధ ప్రత్యేకంగా గుర్తించబడింది. ఈ సందర్భంగా తార మాట్లాడుతూ.. గిరిజన బాలికలు భయమేమీ లేకుండా చదువుతూ తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నదే తన ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఈ ప్రశంస తన ఒక్కరిదే కాకుండా వసతి గృహంలో పనిచేస్తున్న సిబ్బంది అందరి కృషికి లభించిన గుర్తింపుగా భావిస్తున్నానని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా బాలికల భద్రత, గౌరవం, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మరింత అంకితభావంతో సేవలు కొనసాగిస్తానని స్పష్టం చేశారు.



## జి.వెంకట్రావుకు జిల్లా కలెక్టర్ ప్రశంస

**కొత్తగూడెం, జనవరి 27(నినాదం)**

టేకులపల్లి గిరిజన కళాశాల బాలుర వసతి గృహంలో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యా ప్రోత్సాహం కోసం అంకితభావంతో పనిచేసిన వసతి గృహ సంక్షేమ అధికారి జి.వెంకట్రావుకు జిల్లా స్థాయిలో ప్రతిష్టాత్మక ప్రశంసా పత్రం లభించింది. గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఐఏఎస్ చేతుల మీదుగా ఈ గౌరవం అందజేయబడింది. వెంకట్రావు వసతి గృహంలో సౌకర్యవంతమైన వాతావరణం, క్రమశిక్షణ, నాణ్యమైన భోజనం, ఆరోగ్య సంరక్షణ, విద్యా ప్రోత్సాహం కోసం చేసిన కృషిని అధికారులు ప్రత్యేకంగా గుర్తించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది ఆయన సమగ్రత, మానవీయ దృష్టి, క్రమశిక్షణకు ప్రశంసలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ.. ఈ గౌరవం తన వ్యక్తిగత కృషికి కాకుండా వసతి గృహ సిబ్బంది అందరి సహకారానికి గుర్తింపు అని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సంక్షేమాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఆయన చెప్పడం విశేషం.




## అంబేద్కర్, బీసీ భవన్‌లో నామినేషన్లు

**మిర్యాలగూడ జనవరి 27నినాదం:**

రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం సాయంత్రం మునిసిపల్ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడంతో మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రక్రియకు ఏర్పాట్లు ప్రారంబమ్మయ్యాయి. నామినేషన్లు బుధవారం నుండి శుక్రవారం వరకు తీసుకోవాలని కోరుతూ సంఘం ఆదేశించగా మిర్యాలగూడ మున్సిపాలిటీ అధికారులు ఎంజెపి బిసి భవన్, అంబేద్కర్ ఎస్సీ భవన్ లో ఏర్పాట్లు చేశారు. మునిసిపల్ 48 వార్డులకు గాను ఒక్కో భవనంలో 24 వార్డులకు నామినేషన్ స్వీకరణకు 24 టేబుల్స్ ఏర్పాటు చేశారు.ఏ భవనంలో ఏ ఏ వార్డు రిజర్వేషన్ వివరాలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణకు 16 మంది రిటర్నింగ్ ఆఫీసర్లు, రిజర్వులో 4, అదేవిధంగా 16 అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, రిజర్వులో నలుగురిని నియమించినట్టు తెలిపారు. ఏర్పట్లను ఆయనతో పాటు మేనేజర్ జి. జ్ఞానశ్వరి, డిఇఇ వెంకన్నలు పర్యవేక్షించారు.

### నైపుణ్యంతో కూడిన శిక్షణ అందించడం కోసం

# సెట్విన్ సిద్ధం




**జిల్లా కలెక్టర్ కె హైమావతి**

**సిద్దిపేట, జనవరి27 (నినాదం):**

మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సెట్విన్ శిక్షణ కేంద్రంలో ప్రధాన మంత్రి విశ్వ కర్మ పథకం లబ్ధిదారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరికీ ఉద్యోగాలు కల్పించలేదు కాబట్టి స్వయం ఉపాధి కల్పించడానికి ఉన్నతమైన విలువలు పెంపొందించడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. పురుషులు, మహిళలకు ఎన్నో రకాల ఇష్టాలు ఉంటాయి వారికి అనుగుణమైన కంప్యూటర్, ఉమెన్ ఒరియాంటెడ్ కోర్సులు, విద్యాకు సంభందించిన కోర్సులు, హోటల్ మేనేజ్మెంట్, టెక్నికల్, భవన నిర్మాణ సంభందించిన అనేక రకాల కోర్సులుసెట్విన్ లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఉపాధి కల్పించడంలో మహిళలకు ఎందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రతి ఒక్కరు ఇష్టమైన రంగంలో నిష్ణాతులు కావడానికి సెట్విన్ సెంటర్ ద్వారా ఆయా కోర్సులలో ప్రభుత్వం శిక్షణ అందించడం జరుగుతుంది.అన్నారు చదువు వచ్చిన వారికి డిప్లమా కోర్సులు నిరక్షరాస్యులకు ఉపాధి అందించడానికి పలు కోర్సులు ఉన్నాయి.అన్నారుఈ సెట్విన్ సెంటర్ పని తీరు గూర్చి ఎంత మందికి రుణాలు అందించారని తరుచు సెంటర్ ను పర్యవేక్షణ చేస్తానని తెలిపారు. అంగన్వాడి ప్రాథమిక పాఠశాలలో పిల్లల మేధస్సును పెంచడానికి వారికి ఏకాగ్రతను కల్పించడానికి సంబంధించిన కోర్సులలో ఈ సెంటర్ పలువురు ఉపాధ్యాయులకు ఈ శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. సెంటర్ లో హోటల్ మేనేజ్మెంట్ కోర్సు చేరాలని యువతకు సూచించారు.భవన నిర్మాణ రంగంలో పని చేసే సిబ్బంది చాలా తగ్గారు కావున ఈ రంగంలో ఎక్కువ మంది ఎంపిక చేసుకోవాలని తెలిపారు. నైపుణ్యం తో కూడిన శిక్షణ అందించడం కోసం సెట్విన్ సిద్ధంగా ఉందని తెలిపారు. కొత్త కొత్త ఆలోచనలు, ఉత్సాహం ఉన్న ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందించే అనేక కార్యక్రమాల ఉపయోగించుకోవాలని తెలిపారు.ప్రతి ఒక్కరు ఏ పని నేర్చుకున్న క్లుప్తంగా నేర్చుకోవాలని పనిని ఒక దైవంగా భావించాలని అప్పుడు రంగులో రానిస్తారని ఆ రంగంలో మంచి నిష్ణాతులు కావడంతో పాటు ఉపాధి పొందాలని తెలిపారు.అనంతరం పలువురు లబ్ధిదారులకు పలు యూనిట్, సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సెట్విన్ ట్రైనింగ్ అధికారి అమీనా భాను, జిల్లా సెట్విన్ మేనేజర్ శ్రీనివాస్, ఎల్డిఎం హరిబాబు, ఏంఎస్ఏంఈ అసిస్టెంట్ డైరెక్టర్ దుల్హాన్ సింగ్ బీస్ట్, డిపిఎంయు శిరీష, స్టేట్ లెవల్ పిఎంయు సభ్యులు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



### బొజ్జగూడెం తండాలో

## 150 ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు

**కోదాడ,జనవరి 27(నినాదం):**

బొజ్జగూడెం తండా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ గుగులోతు నీలాబాయి శ్రీనివాస్ అన్నారు. గ్రామంలో 170 విద్యుత్తు స్తంభాలకు ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేసినట్లుగా ఆమె తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. అవినీతి రహిత పాలన అందించి ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

## కృష్ణవేణి సేవలకు ఐటిడీఏ పీ.ఓ ప్రశంస



**కొత్తగూడెం.జనవరి 27 (నినాదం)**

భద్రాచలం ఐటిడీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గిరిజన బాలికల భద్రత, సంక్షేమం, విద్యా అభివృద్ధికి అంకితమై పనిచేస్తున్న కష్ణవేణి సేవలకు ప్రశంసలు దక్కాయి. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తూ, వసతి గృహాల్లో నివసిస్తున్న బాలికలకు సంపూర్ణ భద్రతతో పాటు ప్రభుత్వ నుండి లభించే అన్ని రకాల సౌకర్యాలు సమయానికి, సంపూర్ణంగా అందేలా నిరంతరం శ్రమిస్తున్న గిరిజన కళాశాల బాలికల వసతి గృహం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ (హెచ్.డబ్ల్యు.ఓ) ఎమ్.కృష్ణవేణి సేవలను ప్రత్యేకంగా గుర్తించిన ఐటిడీఏ పీ.ఓ రాహుల్ ఐ.ఏ.ఎస్ ఆమెకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ప్రతి బాలిక భద్రతే ప్రథమ ప్రాధాన్యంగా, 24 గంటల పర్యవేక్షణ, కఠిన క్రమశిక్షణ, సిబ్బందిపై నిరంతర నియంత్రణతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వం అందిస్తున్న భోజనం, వసతి, ఆరోగ్య సంరక్షణ, విద్యా ప్రోత్సాహక పథకాలు, స్కాలర్‌షిప్‌లు, అవసరమైన వస్తువులు వంటి అన్ని సౌకర్యాలు ఒక్క విద్యార్థినికీ లోటు లేకుండా చేరేలా ఎమ్.కృష్ణవేణి నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించే విధానం ప్రశంసనీయమని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో బాలికల జీవితాలను మార్చేలా అమలవుతున్నాయంటే అందులో ఆమె పాత్ర కీలకమని అన్నారు. బాలికలు భౌతికంగా మాత్రమే కాకుండా మానసికంగా కూడా ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ఎదగాలనే ఉద్దేశంతో వారితో నిరంతర సంభాషణలు జరపడం, చదువుతో పాటు జీవితంపై స్పష్టత కలిగేలా మార్గనిర్దేశం చేయడం, అవసరమైన సందర్భాల్లో తల్లిదండ్రులు మరియు ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుంటూ వారికి అండగా నిలవడం ఆమె సేవల ప్రత్యేకతగా పేర్కొన్నారు. ఆమె ఆధ్వర్యంలో వసతి గృహం బాలికలకు కేవలం నివాస స్థలంగా కాకుండా, భద్రత, నమ్మకం, అవకాశాలు కలిగిన కుటుంబ వాతావరణంగా మారిందని ప్రశంసించారు.ఈ సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్న కృష్ణవేణి మాట్లాడుతూ, గిరిజన బాలికలు ఎలాంటి భయాలు లేకుండా చదువుపై పూర్తిగా దృష్టి పెట్టి, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలన్నదే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ గౌరవం తన వ్యక్తిగత కృషికి మాత్రమే కాకుండా వసతి గృహంలో పనిచేస్తున్న సిబ్బంది అందరి సమిష్టి శ్రమకు లభించిన గుర్తింపుగా భావిస్తున్నానని చెప్పారు. భవిష్యత్తులో కూడా బాలికల భద్రత, గౌరవం, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అమలయ్యేలా అంకితభావంతో సేవలు అందిస్తానని స్పష్టం చేశారు.

### ఘనంగా టిబిజికెఎస్

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జెండా ఎగురవేసిన రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ**




**కొత్తగూడెం, జనవరి27(నినాదం)**

కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో ఏరియాలోని గనులు మరియు అన్ని డిపార్ట్మెంట్ ల వద్ద యూనియన్ కార్యాలయాల వద్ద జనవరి 27వ తేదీ సోమవారం నాడు ఘనంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించి టీబీజీకేఎస్ పథకాన్ని ఆవిష్కరించారు. రామవరం లోని టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయము మరియు వీకే సి ఏం ఓపెన్ కాస్ట్, పీవీకే ల లో జెండా ఆవిష్కరించిన కాపుకృష్ణ ముఖ్య ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... 2003 జనవరి 27వ తేదీన టీబీజీకేఎస్ సంఘం ప్రొఫెసర్ జయశంకర్, కొప్పుల ఈశ్వర్ చేతులమీదుగా ప్రారంభించబడిందని 23వ జన్మదిన చేసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు సింగరేణిలో జాతీయ సంఘాలను కాదని టీబీజీకేఎస్ ను కార్మికులు తమ గుండెలకు హత్తుకున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నో కొత్త హక్కులు తీసుకురావడంతో పాటు జాతీయ సంఘాలు పోగొట్టిన కారుణ్య నియామకలను తీసుకురావడం జరిగిందని దాని ద్వారా 17000 వేల ఉద్యోగాలు కార్మికుల పిల్లలు చేస్తున్నారని అన్నారు. టీబీజీకేఎస్ కోరిక మేరకు కెసిఆర్ సింగరేణిలో కార్మికులకు ఎనలేని హక్కులు అందించడం జరిగిందని ముఖ్యంగా తెలంగాణ ఇంక్రిమెంటు ,ఉచిత విద్యుత్తు, తల్లిదండ్రులకు కార్పొరేట్ ఉచిత వైద్యం లాంటి ఎన్నో సౌకర్యాలు అందించామన్నారు. గత రెండు సంవత్సరాలుగా సింగరేణిలో ఉన్న సంఘాలు సింగరేణి యాజమాన్యంతో కుమ్మక్కె కార్మికులను ఇబ్బంది పెడుతున్నాయని గెలిచినా యూనియన్స్ ప్రభుత్వం సింగరేణి ని రేవంత్ రెడ్డి భావ మరిది కి దోసి పెడుతుంటే సోద్యం చూస్తున్నాయి అని త్వరలో జరగనున్న సింగరేణి ఎన్నికలలో టీబీజీకేఎస్ ఘన విజయం సాధించి మరొక్కసారి సింగరేణి కార్మికుల హక్కుల సాధన తోపాటు ఆత్మ గౌరవాన్ని రక్షిస్తుందని గులాబీ జెండాకు తెలంగాణ అభివృద్ధి ప్రజల అభివృద్ధి ముఖ్యం అని ఇది మన జెండా తెలంగాణ జెండా అని దీనిని ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా కార్మికులందరికీ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బోరింగ్ శంకర్ సెంట్రల్ కమిటీ మెంబర్ కాగితపు విజయ్ కుమార్, అరుణ్ ఫిట్ సెక్రటరీలు రాజకుమార్, వెంకటేశ్వర్లు, సంతోష్, ఆంజనేయులు, రాజేష్,సుధాకర్,అనుదీప్, బాలాజీ, అశోక్, కోటేశ్వరరావు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



## దోమల నివారణకు ముమ్మర చర్యలు

**కోదాడ,జనవరి 27(నినాదం):**

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పాలవరం సర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం దోమల నివారణ చర్యలు చేపట్టారు. గ్రామంలో డెంగు మలేరియా వంటి వ్యాధులు సోకకుండా మురుగు కాలవలలో దోమల మందు పిచికారి చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఇంటి పరిసరాలలో నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణలో ప్రతి ఒక్కరు సహకరించాలని సర్పంచ్ కోరారు.

## కల్వకుర్తి ప్రజల సుఖసుభిక్షాల కోసం తిరుమలలో ప్రత్యేక పూజలు

**శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**మహేశ్వరం జనవరి 27 (నినాదం)**

కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి, నాయకులు సూదిని కొండల్ రెడ్డి, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కసిరెడ్డి విజేందర్ రెడ్డి తదితర నాయకులు ఎమ్మెల్యే గారితో కలిసి పాల్గొన్నారు.తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక దర్శనం ద్వారా స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కృపకటాక్షాలతో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు, రైతులు అన్ని విధాలా అభివృద్ధి చెందాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని, వ్యవసాయ రంగం పుష్కలంగా పండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే గారు వెల్లడించారు. అనంతరం తిరుమల ఆలయ నిర్వహకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో పాటు హాజరైన నాయకులను శాలువాలతో సన్మానించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



### వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తి సభను

## జయప్రదం చేయండి

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 27( నినాదం) :**




నిజామాబాద్ జిల్లా రూరల్ నియోజకవర్గంలోని సిరికొండ మండలంలోని గడుకోల్ గ్రామంలో ఈనెల 31న, వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తి సభను నిర్వహిస్తున్నామని, ఈ సభను ప్రతి ఒక్కరు విచ్చేసి జయప్రదం చేయాలని భీంగల్ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి బాలయ్య మంగళవారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. బాల్కొండ నియోజకవర్గంలోని న్యూ డెమోక్రసీ భీంగల్ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సిరికొండ మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. భారతదేశంలో 1925 డిసెంబర్ 20 తేదీన కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావించిందని ఆయన తెలిపారు. దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రైతులు కార్మికులు మహిళ కార్మికులు విద్యార్థులు, యువకుల అనేక సమస్యలపై పోరాడి, వేలాది మంది త్యాగాలతో అనేక విషయాల్లో విజయం సాధించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములను నిరుపేదలకు, ఇండ్ల స్థలాలను ఇల్లు లేని నిరుపేదలకు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీ ఏర్పాటుకై, ఖలీల్ వాడి స్కూల్ గ్రౌండ్ రక్షణకై, గుట్కాల నిషేధంపై, విద్య, వైద్య రంగ సంస్థలపై కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలను కొనసాగించి ఎన్నో విజయాలు సాధించుకోవడం జరిగిందన్నారు. జిల్లాలోనే సిరికొండ మండలంలోని గడుకోల్ గడుకోల్ గ్రామ చివరి గ్రామం కావడం వల్ల, ఇక్కడ భూ సమస్యతో పాటు, తునికాకు అనేక సమస్యలపై పోరాడుతూ కామ్రేడ్ విట్లం ఎల్లన్న అమరత్వం పొందిన నేలని ఆయన గుర్తు చేశారు. కమ్యూనిస్టు ఉద్యమాల ప్రభావంతో సామాన్య నిరుపేదలు ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత స్థాయి పదవులను అధిష్టించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. సమాజంలో దోపిడీ ఉన్నంతవరకు వర్గ రహిత ఉద్యమాలు, పోరాటాలు అనివార్యమన్నారు. వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తి సభను ఈనెల 31న, సిరికొండ మండలంలోని గడుకోల్ గ్రామంలో ఉదయం 11:30 గంటలకు ప్రారంభమవుతుందని, ముఖ్య అతిథులుగా ఈ సమావేశానికి న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దాసు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారని బాలయ్య తెలిపారు. అంతేకాకుండా నిజాంబాద్ డివిజన్ కార్యదర్శి పరుచూరి శ్రీధర్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు సూర్య శివాజీ, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు గౌతం కుమార్ సైతం విచ్చేసి ఈ ఈ సభలో ప్రసంగిస్తారని, అదేవిధంగా అరుణోదయ సాంస్కృతిక సమైక్య కళాకారులు ప్రదర్శనలు కొనసాగుతాయని బాలయ్య తెలిపారు. ఏమీ లేకుండా సమావేశంలో గులాబ్ హుస్సేన్, నిమ్మల చిన్న గంగాధర్, షార్, సంజీవ్, నర్సా గౌడ్, నడిపిన, పలువురు పాల్గొన్నారు.

## బెండకాయ నీళ్లను అసలు
# ఎలా తయారు చేయాలి
## ఏ సమయంలో తీసుకోవాలి..?

శరీర బరువును తగ్గించుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటా రు. వ్యాయామం చేయడంతో పాటు ఆహార విషయంలో కూడా జాగ్రత్తగా ఉంటారు. అలాగే బరువు తగ్గడానికి ఉపయోగపడే ఇతర ఆహారాలను కూడా తీసుకుంటూ ఉంటారు. బరువు తగ్గడానికి సహాయం చేసే ఇతర ఆహారాల్లో బెండకాయ నీరు కూడా ఒకటి. దీనిని ఓక్రా వాటర్ అని కూడా పిలుస్తారు. మనలో చాలా మంది ఈ పేరు వినే ఉంటారు. అలాగే ఈ నీటిని తీసుకునే వారు కూడా ఉన్నారు. అయితే ఈ నీటిని తీసుకునే విషయంలో కొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బెండకాయ ముక్కలను నానబెట్టడం మొదలు, ఆ నీటిని సరైన మార్గంలో త్రాగడం, అలాగే ఈ నీటిని ఎంత మోతాదులో ఎప్పుడు తీసుకోవాలి అన్న విషయాలపై దృష్టి పెట్టడం కూడా చాలా అవసరమని నిపుణులు తెలియజేస్తున్నారు.

**బరువు, షుగర్ లెవల్స్ తగ్గేందుకు..**

బెండకాయ నీటిని తాగడం వల్ల నిజంగా బరువు తగ్గుతారా.. అలాగే ఈ నీటిని ఎలా తయారు చేసుకోవాలి, ఎంత మోతాదులో తీసుకోవాలి, ఈ నీటిని తీసుకునే సరైన సమయం గురించి నిపుణులు ఏమంటున్నారో.. ఇప్పుడు తెలుసుకుందాం. బరువు తగ్గాలనుకునే వారు బెండకాయ నీటిని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. బరువు తగ్గించే ముఖ్యమైన ఆహారాల్లో బెండకాయ నీరు ఒకటి అని చెప్పవచ్చు. దీనిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఇది ఎంతో సహాయపడుతుంది. బెండకాయలలో కరిగే ఫైబర్ ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల ఎక్కువ సమయం కడుపు నిండిన భావన కలుగుతుంది. వీటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను నెమ్మదిస్తుంది. దీంతో ఆకలి త్వరగా వేయకుండా ఉంటుంది. తద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

**అల్పాహారానికి 30 నిమిషాల ముందు..**

అలాగే ఈ నీళ్లలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. మెగ్నీషియం, ఫోలేట్, విటమిన్ సి వంటి పోషకాలు కూడా ఉంటాయి. కనుక ఈ నీటిని తీసుకోవడం వల్ల మనం ఆరోగ్యవంతంగా బరువు తగ్గవచ్చు. అంతేకాకుండా ఈ నీటిలో ఫాలీఫినాల్స్ ఉంటాయి. ఇవి నిల్వ చేసిన కొవ్వును సమర్థవంతంగా విచ్చినం చేయడంలో సహాయపడతాయి. ఈ విధంగా బెండకాయ నీరు బరువు తగ్గాలనుకునే వారికి ఎంతో దోహదపతుందని చెప్పవచ్చు. అలాగే చాలా మంది బెండకాయ ముక్కలను రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగుతూ ఉంటారు. అయితే అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యాట్రిషన్ ప్రకారం భోజనానికి ముందు ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల మనం క్యాలరీలను తీసుకోవడం గణనీయంగా తగ్గించవచ్చు. కనుక బెండకాయ నీటిని అల్పాహారానికి 30 నిమిషాల ముందు తీసుకోవడం మంచిది అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**నీళ్లను ఇలా తయారు చేయాలి..**

అల్పాహారానికి అరగంట ముందు ఈ నీటిని తాగడం వల్ల ఆకలి అణచివేయబడుతుంది. అతిగా తినడం తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అంతేకాకుండా భోజనానికి ముందు బెండకాయ నీరు వంటి అధిక ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల 18 శాతం ఎక్కువ బరువు తగ్గుతారని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇక ఈ నీటిని సరైన మార్గంలో తయారు చేయడం కూడా అవసరం. ఈ నీటిని తయారు చేసుకోవడానికి గాను ముందుగా ఒక గ్లాస్ నీటిని తీసుకోవాలి. తరువాత 4 లేదా 5 తాజా బెండకాయలను శుభ్రంగా కడిగి చిన్న ముక్కలుగా కట్ చేసి నీటిలో వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయం పూట ఈ నీటిని బాగా కలిపి అల్పాహారానికి అరగంట ముందు పరగడుపున తాగాలి. ఈ నీటిలో రుచి కోసం నిమ్మరసాన్ని కూడా కలిపి తీసుకోవచ్చు. బెండకాయ నీరు ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ దీనిని ఒక గ్లాస్ కంటే ఎక్కువగా తీసుకోకూడదు. దీనిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది కనుక అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే మూత్రపిండాల్లో రాళ్ల సమస్యతో బాధపడే వారు ఈ నీటిని తీసుకోకపోవడమే మంచిది అని చెప్పవచ్చు. ఈ నీటిలో రాళ్ల తయారీని ప్రోత్సహించే ఆక్సలేట్లు ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారు వ్యాయామం, సమతుల్య ఆహారంతో బెండకాయ నీటిని తీసుకోవడం వల్ల గణనీయంగా బరువు తగ్గవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# అద్భుత ఘట్టం... ఆవిష్కృతం



- నేటి నుంచే వనదేవతల మహాజాతర
- మూడు రోజుల పాటు తల్లులకు ప్రత్యేక పూజలు
- భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

## నేడు సారలమ్మ.. రేపు సమ్మక్క గద్దెలపై కొలువు దీరనున్న వనదేవతలు

*మేడారం అడవిలో అద్భుతఘట్టం ఆవిష్కృతం కానుంది. నేటి నుంచి వనదేవతల మహాజాతర ప్రారంభం కాబోతుంది. ప్రపంచ వ్యాప్తంగా మేడారం మహాజాతర కీర్తిని చాటేలా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మూడు రోజుల పాటు జరిగే ఈ మహాజాతరకు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల నుంచి భక్తులు తరలి రాబోతున్నారు. మహా జాతరకు 2నుంచి 3 కోట్ల మందికి పైగా భక్తులు వస్తారని అధికారుల అంచనా వేస్తున్నారు. దీనికి తగ్గట్లుగా ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. లక్షలాది మంది భక్తులు నెల రోజుల ముందు నుంచే గద్దెల వద్ద మొక్కులు చెల్లిస్తున్నారు. ఇప్పటికే 30 లక్షల మందికి పైగా భక్తులు మొక్కులు చెల్లించుకున్నట్లు అధికారులు అంచనా వేశారు. నేటి నుంచి ప్రారంభమయ్యే మహాజాతరకు భద్రత, రద్దీ నియంత్రణ తదితర అంశాలకు ప్రాధాన్యమిచ్చి కట్టుదిట్టమైన ఏర్పాట్లలో ప్రభుత్వం, అధికారులు నిమగ్నమయ్యారు.*

**నయా మేడారం జాతర...**

దక్షిణ భారతదేశ కుంభమేళాగా చెప్పుకునే సమ్మక్క-సారక్క జాతర కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులతో ఇప్పుడు నవ మేడారంగా మారింది. మేడారం జాతర తీరుతెన్నులు 2026 ఏడాదికి ముందు..ఆ తర్వాత అంటూ కోట్లాదిమంది భక్తులు మాట్లాడుకునే స్థాయికి మారింది. సమ్మక్కసారక్క గద్దెల చుట్టూరా భారీ తెల్లని పాలరాయి శిల్పాలు అక్కడికొచ్చిన వారిని ఆకట్టుకుంటున్నాయి. వాటిపై తల్లుల చరిత్ర, కోయ వంశీకుల ఇష్టదైవ జంతువులు, చెట్లు, సంప్రదాయాలు, గొట్టుగోత్రాలు, జీవనశైలీ తెలిపే చిహ్నాలు భక్తుల శిలలవైపే కన్ను అర్పకుండా చేస్తున్నాయి. గతంతో పోలిస్తే.. గద్దెల ప్రాంత విస్తరణను మరో మూడంతలు పెంచడమే కాకుండా కోయల సంప్రదాయాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టారు. దీంతో భక్తులు ప్రధాన ద్వారం గుండా గద్దెల ప్రాంతానికి అడుగుపెట్టిన మొదలు మొక్కులు చెల్లించే వరకు మనసులో తల్లుల జపం.. కళ్లరా అక్కడి సంప్రదాయ శిల్ప సౌందర్యాన్ని చూసేలా నవ మేడారం కనిపిస్తోంది.

**నేడు కన్నెపల్లి నుంచి సారలమ్మ...**

నేడు సమ్మక్క బిడ్డ సారలమ్మను కన్నెపల్లి నుంచి పసుపు, కుంకుమలను భరిణె రూపంలో తీసుకొచ్చి మేడారంలోని గద్దెపైకి చేర్చుతారు. మహాజాతరలో తొలిరోజు ప్రధాన పూజారి కాక సారయ్య అమ్మవారిని తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠిస్తారు.

**చిలుకల గుట్ట నుంచి సమ్మక్క...**

రేపు మేడారం మహాజాతర అతి ప్రధానమైన ఘట్టం ఉంటుంది. ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్య చిలుకల గుట్ట నుంచి కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మక్క తల్లిని తీసుకొచ్చి మేడారంలోని గద్దెపై ప్రతిష్ఠిస్తారు. ప్రభుత్వ లాంఛనాలతో ఈ కార్యక్రమం జరుగుతుంది. తల్లుల రాకకు గుర్తుగా.. ములుగు జిల్లా ఎస్పీ మూడు రౌండ్లు తుపాకీ పేల్చి సమ్మక్కను వస్తున్నట్లుగా సంకేతాలు పంపిస్తారు. దీంతో మేడారం ప్రాంతమంతా భక్తిభావంతో పులకించిపోతుంది. పూనకాలు.. ఎదురుకోళ్లు జంతుబలులతో మహాఘట్టం ఆవిష్కృతమవుతుంది.

**కొండాయి నుంచి గోవింద రాజులు**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని కొండాయి గ్రామంలో కొలువై ఉన్న సారలమ్మ భర్త గోవిందరాజులను పూజారి దబ్బకట్ల గోవర్ధన్ తీసుకొచ్చి అదే రోజు గద్దెలపైకి చేర్చుతారు.

**పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు**

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని పూనుగొండ్ల గ్రామంలో కొలువైన సమ్మక్క భర్త పగిడిద్దరాజును పూజారి పెనక సునేందర్ తీసుకొచ్చి ప్రతిష్ఠిస్తారు. ఆ వెంటనే పూజలు మొదలవుతాయి.

**మూడు రోజులు మొక్కులు**

నేడు సారలమ్మ, రేపు సమ్మక్క గద్దెలపై కొలువు తీరగా భక్తులు మూడు రోజులపాటు మొక్కులు చెల్లిస్తారు. మొక్కుల తర్వాత దేవతలు వనప్రవేశంతో జాతర ముగుస్తుంది. అయితే జాతర ప్రారంభానికి ముందే భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. దీంతో మేడారం వెళ్లే దారులన్నీ రద్దీగా మారాయి.

**ప్రత్యేక ఏర్పాట్లలో పోలీస్‌శాఖ...**

మహాజాతరకు వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. జాతర ముగిసే వరకు 25 మంది ఐపీఎస్‌ల పర్యవేక్షణలో 13 వేల మంది సిబ్బంది పని చేయనున్నారు. ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ సీపీ, రామగుండం సీపీ పర్యవేక్షణలో గద్దెలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, జాతర కోర్ ఏరియాలో భక్తుల రద్దీ నియంత్రణ విభాగాలు పని చేసేలా కసరత్తు చేశారు. అలాగే జాతరలో పాత నేరస్తుల సంచారం, తప్పిపోయిన వారి గుర్తింపు, దర్శన సందర్భంలో రద్దీ, ట్రాఫిక్ సమస్యలను గుర్తించేలా అధునాతన టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. వీటన్నింటి కోసం 20 డ్రోన్ కెమెరాలు, 450 సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంతో అనుసంధానించి నిఘా ఉంచుతున్నారు.

**మెరుగుపడిన సౌకర్యాలు...వసతులు..**

మేడారం సమ్మక్క సారలమ్మ ప్రాంగణంలో గతంలో ఏకకాలంలో అమ్మవార్ల గద్దెలను 2000 మంది దర్శించుకుంటే ప్రాంగణం రద్దీగా మారేది. కానీ ఇప్పుడు ప్రాంగణం విస్తరణతో ఒకేసారి 8-9 వేల మంది దర్శించుకునే సదుపాయం అందుబాటులోకి వచ్చిందని అధికారులు పేర్కొన్నారు. గతంలో సమ్మక్క-సారలమ్మ గద్దెల పక్కన పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలుండేవి. భక్తులు ఆ ప్రాంగణం లోపల వెనక్కి ముందుకు తిరిగేవారు. పునర్నిర్మాణంతో గద్దెలన్నీ ఒకే వరుసలోకి రావడంతో ఆ సమస్య రాదని చెబుతున్నారు. జాతరలో భక్తుల రద్దీ అనుగుణంగా ప్రైవేటు వాహనాలకు ఊరట్టం గ్రామం వద్ద 33 పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. అలాగే గద్దెలకు సమీపంలోనే ఆర్టీసీ బస్టాండ్, వీఐపీ వావానాలకు పార్కింగ్ సౌకర్యం ఉంటుంది. జాతర తేదీల్లో 3 లక్షల వాహనాలొచ్చినా నిలిపేందుకు సుమారుగా 2 వేల ఎకరాల స్థలాన్ని సిద్ధం చేశారు. గత సంవత్సరం కంటే ఈ సారి 500 బస్సులు పెంచనున్నారు. మహిళలకు ఆధార్ గుర్తింపుతో ఉచిత ప్రయాణ సౌకర్యం కొనసాగుతుంది. మొబైల్ సిగ్నల్ కోసం బీఎస్ఎన్ఎల్ 10 తాత్కాలిక టవర్లను ఏర్పాటు చేసింది. మేడారం మహాజాతరకు చేరుకొనే మార్గంలో 39 చోట్ల రహదారులను అభివృద్ధి చేశారు. అంతేకాదు తాడ్వాయి, పస్రా, బయ్యక్కపేట మార్గాల్లో ఇరుకు రోడ్లను విస్తరించారు. మేడారంలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించారు. జంపన్న వాగు వద్ద ఏర్పాట్లను ఆధునికీకరించారు. మేడారంలోని రెండు 33/11 కేవీ విద్యుత్తు ఉప కేంద్రాల సామర్థ్యాన్ని పెంచారు. నార్లాపూర్ వద్ద మరో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మించారు. విద్యుత్ కోసం 259 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. జంపన్నవాగుపై నుంచి వెళ్లే లైన్ల కోసం ఎత్తయిన టవర్లను కూడా నిర్మించారు.

**జిల్లాల వారీగా రూట్ మ్యాప్..**

– ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, మెదక్, వరంగల్ ప్రాంతాల వారంతా ములుగు, పస్రా మీదుగా రావాలి.

– ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల వాసులు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం, తాడ్వాయి మండలం కాల్వపల్లి మీదుగా మేడారం సమీప ఊరట్టం స్థూపం వద్దకు చేరుకోవాలి.

– మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ సహా భద్రాద్రి కొత్తగూడెం నుంచి వచ్చే వారు ఏటూరునాగారం వైపు నుంచి కొండాయి మీదుగా వెళ్లాలి.

– ఇక తిరుగు ప్రయాణంలో వరంగల్ వైపు వెళ్లే వాహనాలు ములుగు మీదుగా కాకుండా బయ్యక్కపేట మీదుగా భూపాలపల్లి వైపు నుంచి మళ్లించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు.

**విధుల్లో అన్ని శాఖల అధికారులు....**

మేడారం జాతర కోసం మొత్తం 21 శాఖలకు చెందిన 42,027 మంది సిబ్బంది విధులు నిర్వర్తించనున్నారు. 2 వేల మంది ఆదివాసీ వలంటీర్లు విధుల్లో ఉంటారు. 27 శాశ్వత, 33 తాత్కాలిక మొబైల్ టవర్స్ ఏర్పాటు చేశారు. 1418 ఎకరాల్లో 42 పార్కింగ్ కేంద్రాలను ఏర్పాట్లు చేశారు. 4 వేల ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగిస్తాయి. 10,441 మంది ఆర్టీసీ సిబ్బంది విధుల్లో ఉంటారు. 5,482 తాగు నీటి పాయింట్లు ఉంటాయి. జంపన్న వాగు వద్ద 119 డ్రెసింగ్ రూమ్స్ 5,700 టాయిలెట్స్ ఏర్పాటు చేయగా... 5,000 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఉంటారు. 196 ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయగా... 911 స్తంబాలు ఉంచారు. 5,192 మెడికల్ సిబ్బంది విధుల్లో ఉంటారు ఇలా అన్ని శాఖల అధికారులు మహాజాతర సందర్భంగా భక్తులకు వివిధ రూపాల్లో సేవలు అందించనున్నారు.



# మార్కెట్

## వాట్సప్ సంభాషణలను
# మెటా చదవగలదు..!

వాట్సప్‌లో గోప్యత విషయంలో అంతర్జాతీయ వాట్సప్ వినియోగదారుల బృందం కొత్త అనుమానాలను లేవనెత్తింది. మెటా వినియోగదారుల ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ సందేశాలను చదవగలదని పేర్కొంది. యాప్‌లో ఈ ఫీచర్ ఉన్నప్పటికీ మెటా ఉద్యోగులకు ప్రైవేట్ సందేశాలను యాక్సెస్ చేసే అవకాశం ఉంటుందని ఆరోపించింది. వాట్సప్ మాతృ సంస్థ మెటా ఉద్యోగులు తమ ఇంజినీర్ బృందానికి 'టాస్క్' అనే సందేశాన్ని పంపగానే వారు వినియోగదారుల ఐడీ నుంచి సందేశాలు చూసేలా కంపెనీ యాక్సెస్ ఇస్తుందని అంతర్జాతీయ వాట్సప్ వినియోగదారుల బృందం దావాలో పేర్కొంది. వారు యూజర్ల సందేశాలను ఎందుకు చూడాలనుకుంటున్నారనే విషయాలను కూడా మెటా పరిశీలించదని తెలిపింది. ఈ విషయంపై అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో కోర్టులో మెటా కంపెనీపై దావా వేసింది. తమను మోసం చేసినందుకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది. అయితే ఈ వాదనలకు ఎటువంటి ఆధారాలు సమర్పించలేదు. తర్జాతీయ వాట్సప్ వినియోగదారుల బృందం చేస్తున్న ఆరోపణలను మెటా కొట్టిపడేసింది. వాట్సప్‌లో ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ మెసేజీలు పంపేవారు.. అందుకొనేవారు మాత్రమే సందేశాలను చదవగలరని పేర్కొంది. ఎన్‌క్రిప్షన్ కీలు వినియోగదారుల పరికరాల్లోనే ఉంటాయి కాబట్టి వాటిని డీక్రిప్ట్ చేయడం సాధ్యం కాదని వెల్లడించింది. యూజర్ల గోప్యతను దృష్టిలోపెట్టుకొనే ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ ఫీచర్‌ను తీసుకువచ్చినట్లు తెలిపింది.



# భారత్-ఈయూ ట్రేడ్ డీల్...

ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక, ఆర్థిక అనిశ్చితులు నెలకొన్న వేళ.. భారత్, ఐరోపా సమాఖ్య మధ్య కుదిరిన కీలక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అంతర్జాతీయ సమాజం దృష్టిని ఆకర్షించింది. ప్రపంచ జీడీపీలో దాదాపు నాలుగోవంతుకు సమానమైన ఈ 'మదర్ ఆఫ్ ఆల్' డీల్ ముఖ్యంగా అమెరికాకు కంగారు తెప్పిస్తోంది. మరి ఈ ఒప్పందం ఎందుకంత ముఖ్యం..?ట్రంప్ టారిఫ్‌లకు ఇది పగ్గాలేస్తుందా?

**దశాబ్దాల చర్చలు ఫలించి..**

భారత్-ఈయూ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి 2007లోనే చర్చలు మొదలయ్యాయి. అయితే, ఆటోమొబైల్స్, వైన్‌పై దిగుమతి సుంకాలు, ఫార్మాస్యూటికల్స్ వంటి అంశాల్లో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో మధ్యలో నిలిచిపోయిన చర్చలు 2022లో తిరిగి ప్రారంభమయ్యాయి. గతేడాది ప్రపంచ దేశాలపై ట్రంప్ సుంకాల నేపథ్యంలో ఈ ఎఫ్‌టీఏ కోసం వేగంగా అడుగులు పడ్డాయి. ఈ ఒప్పందంతో దాదాపు 90శాతం భారత ఉత్పత్తులకు ఐరోపా మార్కెట్‌లో సుంకాలు ఉండవని సమాచారం. ముఖ్యంగా జౌళి, లెదర్, కెమికల్స్, ఆభరణాల రంగాలకు ఈ డీల్ ఊతమివ్వనుంది. భారత్‌కు ఐరోపా సమాఖ్య అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. 2023-24లో ఈ రెండింటి మధ్య దాదాపు 135 బిలియన్ డాలర్ల వర్తకం జరిగింది. ఈ రెండు పక్షాల మధ్య ఎఫ్‌టీఏ- దాదాపు 200 కోట్ల మందికి ఉమ్మడి మార్కెట్‌ను సృష్టిస్తుంది.

**ట్రంప్ టారిఫ్‌లకు కౌంటర్..**

ఇక, ప్రస్తుతం అంతర్జాతీయంగా నెలకొన్న వాణిజ్య ఉద్రిక్తతల సమయంలో భారత్- ఈయూ ట్రేడ్ డీల్‌ను ట్రంప్ టారిఫ్‌లకు వ్యూహాత్మక కౌంటర్‌గా చూడొచ్చని నిపుణులు చెబుతున్నారు. గతేడాది ఆగస్టులో భారత్‌పై ట్రంప్ 25శాతం టారిఫ్‌లు విధించారు. ఇక, రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంగా అదనపు పెనాల్టీలు వేయడంతో సుంకాల మొత్తం 50శాతానికి చేరింది. అటు ఈయూ విషయానికొస్తే.. ఐరోపా దేశాల నుంచి దిగుమతి అయ్యే ఉక్కు, అల్యూమినియంపై 25శాతం టారిఫ్‌లు వేశారు. ఆ తర్వాత ఆ సుంకాలను 15 శాతానికి తగ్గిస్తూ అమెరికా, ఈయూ ఓ ట్రేడ్ ఫ్రేమ్‌వర్క్‌ను ఆమోదించుకున్నాయి. ఇదిలాఉండగా.. ఇటీవల గ్రీన్‌లాండ్ వ్యవహారంలో ఐరోపా సమాఖ్యతో ట్రంప్ సంబంధాలు బెడిసికొట్టాయి. గ్రీన్‌లాండ్‌కు సహకరించే ఐరోపా దేశాలపై



టారిఫ్‌లు విధిస్తానని అమెరికా అధ్యక్షుడు బెదిరించడం గమనార్హం. ఆ సుంకాలపై ట్రంప్ వెనక్కి తగ్గినప్పటికీ.. వాణిజ్య ఉద్రిక్తతలపై ఈయూ భయాలు పూర్తిగా తొలగిపోలేదు. ఈ పరిణామాల వేళ భారత్‌తో ఒప్పందం చేసుకునేందుకు ఐరోపా సమాఖ్య వేగిరపడింది.

**డీల్‌కు తప్పని సవాళ్లు..**

భారత్-ఈయూ మధ్య ఈ ఒప్పందం అధికారికంగా కుదిరినప్పటికీ తక్షణ అమలు మాత్రం సాధ్యం కాదు. ట్రేడ్ డీల్‌కు సంబంధించిన న్యాయపరమైన అంశాలను పరిష్కరించుకునేందుకు దాదాపు ఆరు నెలల సమయం పట్టొచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. అంటే.. డీల్ కుదిరినా.. ఆ మేరకు ఉపశమనం లభించాలంటే ఇంకొంతకాలం ఆగాల్సిందే. మరోవైపు, ఐరోపా దేశాల్లో ఉన్న రెగ్యులేటరీ నిబంధనలు కూడా ఈ ఒప్పందంపై ప్రభావం చూపించనున్నాయి. ఎగుమతులు, దిగుమతులకు సంబంధించి ఈయూ గత కొన్ని దశాబ్దాలుగా కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. ఇక, ఈ ఏడాది జనవరి నుంచి కార్బన్ ట్యాక్స్‌ను తీసుకొచ్చింది. ఈ తరహా పన్ను వసూలుచేయడం ప్రపంచంలో ఇదే తొలిసారి. సిమెంట్, స్టీల్, అల్యూమినియం, ఆయిల్ రిఫైనరీ, పేపర్, గ్లాస్ వంటి ఉత్పత్తుల దిగుమతులపై ఈ పన్ను వర్తించనుంది. ఈయూకు భారత్ ఎగుమతి చేసే ఉత్పత్తుల్లో అత్యధికం అల్యూమినియం, ఇనుము, ఉక్కే కావడం గమనార్హం. ఇక, స్థానిక తయారీని ప్రోత్సహించేందుకు, కార్పొరేట్ సుస్థిరత కోసం కూడా ఈయూ రూల్స్ రూపొందించింది. ఇవన్నీ తాజా ఒప్పందంపై ఏమేరకు ప్రభావం చూపుతాయన్న దానిపై ఇంకా స్పష్టత రావాల్సిఉంది..!

## భారత్-ఈయూ ట్రేడ్ డీల్..
# లాభాల్లో దేశీయ మార్కెట్లు

దేశీయ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా నెలకొన్న సానుకూల సంకేతాల నడుమ.. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 319 పాయింట్ల లాభంతో 81,857 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 126 పాయింట్ల లాభంతో 25,175 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 91.73గా ఉంది. ఉదయం మార్కెట్ నష్టాల్లో ప్రారంభమైంది. సెన్సెక్స్ 449 పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 116 పాయింట్లు క్షీణించింది. అయితే భారత్-ఈయూ ట్రేడ్ డీల్ సానుకూలతలకు దోహదం చేసింది. మరోవైపు ఆసియా మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. రూపాయి కోలుకోవడం, ముడి చమురు ధరలు తగ్గడం ఉపకరించింది. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 65.12 డాలర్లుగా ఉంది. అలాగే అమెరికా టారిఫ్‌లు తగ్గిస్తుందన్న అంచనాలు మార్కెట్ సెంటిమెంట్‌ను బలోపేతం చేశాయి. దాంతో మన సూచీలు లాభాలబాట పట్టాయి. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, యాక్సిస్ బ్యాంక్, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, ఎన్‌టీపీసీ షేర్లు లాభపడ్డాయి. ఎంఅండ్ఎం, కొటక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, ఎటర్నల్, మారుతీ సుజుకీ స్టాక్స్ నష్టాల్లో ముగిశాయి.

## భారత్-ఈయూ ట్రేడ్ డీల్:
## వైన్, స్పిరిట్‌పై ఎంత తగ్గనుందంటే..?

భారత్-ఐరోపా సమాఖ్యల మధ్య స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం కుదిరినట్లు మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారు. ఈ ఒప్పందంతో పలు ఐరోపా ఉత్పత్తులపైనా దిగుమతి సుంకాలు భారీగా దిగిరానున్నాయి. ముఖ్యంగా లగ్జరీ కార్లు, వైన్, స్పిరిట్‌తో పాటు మెడికల్ ఉత్పత్తుల పైనా సుంకాల భారం తగ్గనుంది. ఈ ఒప్పందంపై పూర్తి వివరాలు ఇంకా వెల్లడి కానప్పటికీ.. డీల్ ఖరారైన తర్వాత ఈయూ చేసిన ప్రకటనతో కొన్ని ఉత్పత్తులపై సుంకాల వివరాలు బయటకు వచ్చాయి. ఈ స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం వచ్చే ఏడాది అమల్లోకి రానున్నట్లు ఐరోపా సమాఖ్య తమ ప్రకటనలో వెల్లడించింది. ఇది అమల్లోకి వచ్చిన తొలిరోజే 90శాతం భారత ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను తొలగించనున్నట్లు పేర్కొంది. మిగతా వాటిపై దశలవారీగా సుంకాలను ఎత్తివేస్తామని తెలిపింది. ఇక, భారత్‌లో రానున్న పదేళ్లలో 93శాతం ఐరోపా ఉత్పత్తులకు దశల వారీగా సుంకం తొలగిపోనున్నట్లు చెప్పింది. ఈ ఒప్పందం అమల్లోకి వచ్చిన తొలిరోజు 30 శాతం ఐరోపా ఉత్పత్తులపై భారత్ సుంకాలను ఎత్తివేయనున్నట్లు వెల్లడించింది.

## ఆధార్‌లో మొబైల్ నంబరు
## అప్‌డేట్ ఎప్పుడైనా.. ఎక్కడైనా..!

భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కొత్త సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆధార్‌కార్డులో మొబైల్ నెంబర్‌ను ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా అప్‌డేట్ చేసుకునే సౌకర్యం కల్పించింది .ఉడాయ్ డే సందర్భంగా తీసుకొచ్చిన ఈ కొత్త సౌకర్యం జనవరి 28 నుంచి అందుబాటులోకి రానున్నట్లు ఉడాయ్ తెలిపింది. దీని ద్వారా ఆధార్ సేవలు మరింత సరళం కానున్నాయని అభిప్రాయపడింది. బ్యాంకింగ్ సేవలు, సబ్సిడీలు, వివిధ ఆన్‌లైన్ ప్రభుత్వ సేవల కోసం ఆధార్‌కు మొబైల్ నంబర్ అనుసంధానించి ఉండటం తప్పనిసరి. దీన్ని అప్‌డేట్ చేసుకునేందుకు ఆధార్ కేంద్రాలకు వెళ్లిన వినియోగదారులు.. గంటలకొద్ది క్యూలైన్‌లో నిల్చొని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ కొత్త సౌలభ్యంతో వాటికి చెక్ పెట్టాలని ఉడాయ్ భావిస్తుంది. దీంతో ఆధార్ వినియోగదారులు తమ మొబైల్ నంబర్‌ను ఎప్పుడైనా.. ఎక్కడి నుంచైనా అప్‌డేట్ చేసుకోగలరు. వృద్ధులు, దివ్యాంగులు, మారుమూల ప్రాంతాల్లోని వారికి ఇది ప్రయోజనం చేకూరనుంది.



నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
28 జనవరి
2026

# కూతుళ్ళకోసం తండ్రుల ఆరాటం

**మున్సిపల్ బరిలో పెద్దల వారసులు**



**వికారాబాద్, జనవరి 27( నినాదం ):** రాజకీయాల్లో వారసత్వ రాజకీయాలు సహజమే ఈ నేపథ్యంలో దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలని తెలివి ఉన్న వారు చేసేపని అధికారం ఉండగానే వారసులను రాజకీయాల్లోకి అఱ్రం గెఱ్రం చేయించాలని అవకాశం కోసం ఎదురుచూడటం రివాజు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికలు కొందరికి సువర్ణనావకాశంగా భావించి వారసులను రంగంలోకి దింపాలన్న యోచన చేస్తున్నట్లు వికారాబాద్ జిల్లా కేంద్రంలో జోరుగా ప్రచారం జరుగతోంది. ప్రస్తుతం వికారాబాద్ నుండి శాసన సభ్యులుగా విజయం సాధించి శాసన శభాపతిగా కొనసాగుతున్న గడ్డం ప్రసాద్ కుమార్ ఆయన కూతురు అనన్య ను రాజకీయ అఱ్రం గెఱ్రం చేయించినడానికి రంగం సిద్ధమవుతున్న విషయం చర్చనీయాంశమైయింది. వికారాబాద్ జిల్లా కేంద్రం మున్సిపాలిటీ ఎస్సీ మహిళ స్థానంగా రిజర్వు కావడంతో ఇదే మంచి తరుణమని సన్నాహాలు చేస్తున్నారని మున్సిపాలిటీ పరిధిలోని వారు అనుకుంటున్నారు. వికారాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 34 వార్డులు ఉన్నాయి. వాటిలో ఎస్సీ సాధారణ, ఎస్సీ మహిళ రిజర్వు స్థాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎస్సీ సాధారణ స్థానాల్లో కూడా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మహిళలు పోటీ చేయడానికి అవకాశం ఉంటుంది. అదే విధంగా అదనంగా ఎస్సీ మహిళా స్థానాల్లో మెరుగైన అవకాశం ఉంటుంది. దీంతో మహిళలకు అధికంగా అవకాశాలు ఉంటాయి. దీంతో కలిసి వచ్చిన అవకాశం చెజార్చకూడద ని ముమ్మర ప్రయత్నం కొనసాగుతున్నట్లు చర్చజరుగుతోంది. ఎన్నికల షెడ్యూల్ సహితం రావడంతో ఆశావాహులు తెరపైకి వచ్చే సమయం ఆసన్నమైయింది. వికారాబాద్లోని తొమ్మిదవ వార్డు బూర్గుపల్లి, 13 వార్డు 21 వార్డులు ఎస్సీ మహిళ స్థానంగా రిజర్వు చేయబడింది. ఈ స్థానాలతో పాటు సాధారణ మహిళ రిజర్వు స్థానాల్లో, ఎస్సీ సాధారణ స్థానాల్లో కూడా ఎస్సీ మహిళలు పోటీ చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఛైర్పర్సన్ పోటీలో ఉన్న ఎస్సీ మహిళలు పోటీలో ఉండే అవకాశం ఉంటుంది. దీంతో అనువైన స్థానాల్లో పోటీ చేయించి ఛైర్పర్సన్ స్థానాన్ని కూతుళ్ళకు కానుకగా ఇవ్వాలన్న ప్రయత్నం కొనసాగుతు న్నట్లు ఓటర్లు పట్టణ ప్రజలు భావిస్తున్నారు. ఈ సదావకాశన్ని ఛేజిక్కించు కోవాలని మాజీ మంత్రి ఏ చంద్రశేఖర్ కూతురు డాక్టర్ చంద్రప్రియ కూడ మున్సిపల్ ఎన్నికలతో రాజకీయ అఱ్రం గెఱ్రం చేయిం చాలని సమా లోచనలో చేస్తున్నారని సమా చారం. అందుకు పార్టీ పరమైన అడ్డంకులు వస్తున్నాయని తెలుస్తోంది. అసలుకే ఎసరు వస్తుందని ఓ పార్టీ పెద్ద అడ్డుకుంటున్నారని ఈ విషయంలో కొంత సంద్దిగత కొనసాగుతోందని తెలుస్తోంది. వికారాబాద్ లో దళిత సామాజిక వర్గానికి చెందిన తాజా మాజీల వారసులే రావడానికి ప్రధాన కారణాలు ఛైర్పర్సన్ పదవి దక్కించుకునే సామర్థ్యం ఉన్న వారు ఈ సామాజిక వర్గాల్లో స్థానికంగా లేరని ఈ నేపథ్యంలో ఈ నాయకుల వారసుల పేర్లు వినబడుతున్నాయని అందుకు ఆర్థిక సామర్థ్య కారణమని భావిస్తున్నారు. ఇక్కడ ఈ సామాజిక వార్గాల నుండి ఈ స్థాయిలో పోటీ పడే స్థోమత ఉన్న వారు లేకపోవడానికి ప్రధాన కారణం పెద్ద చెట్ల క్రింద చిన్న చెట్లు ఎదగక పోవడమేనని మెథావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వికారాబాద్ శాసన సభకు స్థానికేతరులే అధికులు ప్రాతినిధ్యం వహించ డం ఉదాహరణగా చెప్పుకోవచ్చని వారు అంటున్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మెజారిటీ జనాభా ఉన్న ఈ నియోజకవర్గం లో నాయకులు ఉద్భవించలేకపోయారని ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల్లో ఛైర్పర్సన్ పదవికి పోటీ పడే స్థాయి నాయకులు కరువైయ్యారని పరిశీలకులు భావిస్తున్నారు. అవకాశం ఇస్తే ఈ ఎన్నికల్లో ఎస్సీ సమాజిక వర్గం నుండి కొత్తగా మరో నాయకురాలు వచ్చే అవకాశం ఉన్నదని లేపక్షంలో ఇప్పటికే అన్ని విదాలుగా ఎదిగిన వారికే మరో సారీ అధికారం లభించనుందని పరిశీలకులు భావిస్తున్నారు. తాను తలచింది దైవం కూడా తలవాలి కదా ఎం జరుగనుందో వేచి చూడాలి.

# రెండవ రోజు మొద్దులగూడెం

# చేరుకున్న పగిడిద్దారాజు





**గుండాల, జనవరి 27 (నినాదం):** గుండాల మండల కేంద్రంలోని యాపలగడ్డ గ్రామం అరేం వంశీయుల ఇలవేల్పు పగిడిద్దరాజు గర్భగుడి నుంచి పడగలకు శివశత్తులకు పురాతన కాలం నాటి ఆభరణాలకు పూజారులు వడ్డెలు ప్రత్యేక పూజలు నిర్వహించి డోలి చప్పుళ్లతో పగిడిద్దరాజు గద్దెల వద్దకు తీసుకెళ్ళి పూజలు చేసి అనంతరం గుండాల మీదుగా ఆదివాసి సాంప్రదాయ గిరిజన నృత్యాలతో, డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్తారు. యాపలగడ్డ గ్రామం నుండి మేడారం 70 కిలోమీటర్లు కాలినడకన సోమవారం సాయంత్రం బయలుదేరి లింగాల కోడిశాల మీదుగా మంగళవారం సాయంత్రం మొద్దులగూడెం చేరుకొని రాత్రి నిద్ర చేసి బుధవారం ఉదయం పూనుగొండ్ల కామారం నుండి బయలుదేరిన పగిడిద్దరాజును మొద్దులగూడెం క్రాస్ వద్ద కలుసుకొని పసర వెంగళపూర్ నార్లపూర్ చింతల క్రాస్ రోడ్ నుండి వెలుబాక పడిగాపురం మీదుగా జంపన వాగు చేరుకుని బుధవారం సాయంత్రం గర్భగుడిని చేరుకుని పగిడిద్దరాజు గద్దెలపై ప్రతిష్టిస్తారు.అనంతరం కన్నెపల్లి నుండి సారలమ్మను తీసుకువచ్చి గద్దెలపై ప్రతిష్టిస్తారు. గురువారం రోజున సమ్మక్కను చిలకల గుట్ట నుంచి గద్దెలకు తీసుకురావ డంతో నిండు జాతర ప్రారంభమవుతుంది. ప్రతి రెండెళ్లకు ఓసారి ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో జరిగే సమ్మక్క- సారక్క జాతరకు సమ్మక్క భర్త పగిడిద్దరాజును ముందుగా తీసుకువెళ్తాం అని అరేం వంశీయులు తెలిపారు.

# బ్యాంక్ ఎదుట ఉద్యోగుల సమ్మె

**ఐదు రోజుల పని విధానం**

**తక్షణమే అమలు చేయాలని డిమాండ్**




**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 27 (నినాదం) :** దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులకు 5 రోజుల పని విధానం అమలు చేయాలని తమ న్యాయమైన డిమాండ్ తో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపు మేరకు బ్యాంక్ ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. మంగళవారం నగరంలోని ప్రగతినగర్ శాఖ ఎస్ బిఐ వద్ద బ్యాంకు ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మార్చి 2024లో జరిగిన 12వ వేతన సవరణ చర్చల సందర్భంగా ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ డిమాండ్ ను అంగీకరించి ఒప్పందం చేసుకున్నప్పటికీ ఇప్పటి వరకు ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోక పోవడం వల్ల బ్యాంక్ ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. ప్రస్తుతం బ్యాంకింగ్ రంగంలో సిబ్బంది కొరత, అధిక పని భారం, లక్ష్యాల ఒత్తిడి, డిజిటలైజేషన్ పేరుతో పెరుగుతున్న బాధ్యతలు ఉద్యోగులపై తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడిని కలిగిస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పని వ్యక్తిగత జీవన సమతుల్యత కల్పించాల్సిన అవసరం అత్యవసరంగా మారిందన్నారు. ఇప్పటికే ఆర్ బిఐ, ఎస్ఈబీఐ, ఎల్ఐసి, నాబార్డు, ఐఆర్ డీఏ తదతర ఆర్థిక సంస్థల్లో వారానికి 5 రోజుల పని విధానం అమలులో ఉండగా, బ్యాంకు ఉద్యోగులకు మాత్రం దీనిని అమలు చేయకపోవడం అన్యాయమని యూఎఫ్ బీయూ స్పష్టం చేస్తోందన్నారు. 5 రోజుల పని విధానం తక్షణమే అమలు చేయాలని, ఐబీఏతో కుదిరిన ఒప్పందాలను గౌరవించి అమలు కోసం, బ్యాంకు ఉద్యోగుల పని భారం తగ్గించాలనే డిమాండ్ల సాధన కోసం సమ్మె అనివార్యమైంది. ప్రజలు, ఖాతాదారులు ఈ ఉద్యమానికి సహకరించి బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి మద్దతు ఇవ్వాలని యూఎఫ్ బియూ విజ్ఞప్తి చేస్తోంది. ఈ కార్యక్రమంలో కన్వీనర్ యూఎఫ్ బీయు, ఎన్ సీబీ రమేష్, ఎఐబీఓఎస్ నాయకులు రాజు, సింగరావు, గురునాథ్, ప్రమోద్, ఎఐబీఈఏ నాయకులు మనోజ్ సింగ్, ఇతర బ్యాంక్ అధికారులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ధర్నాలో ఇఫ్ట్ భూమన్న, ఎఐటియూసి నాయకులు ఓమయ్య, పదవి విరమణ పొందిన ఉద్యోగులు శ్రీధర స్వామి, వంశీ, ఓంకార్, క్రాంతి, జగన్, ఉదయ్, అన్వేష్, రాధా, మేఘన, శ్రుతి, నిశికాంత్, నాగభూషణం, కిషన్ రావు తదితరులున్నారు.

## ఏకలవ్య మహర్షి విగ్రహం ఏర్పాటు చేయాలి

**కౌన్సిలర్ కెమ్మసారం ప్రవీణ్**

**సిద్దిపేట , జనవరి 27(నినాదం):** పట్టణంలో ఏకలవ్య మహ ర్షి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని 26వ వార్డు కౌన్సిలర్ కెమ్మ సారం ప్రవీణ్ డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన సిద్దిపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రవీణ్ మాట్లా డుతూఅన్ని కులాలకు లభిస్తున్న గౌరవం మా ఏకలవ్య కులా నికి కూడా దక్కాలని ఆయన పేర్కొన్నారు.ఆదివాసీ గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఏకలవ్య మహర్షి విగ్రహాన్ని పట్ట ణంలోని ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేయాలని కోరు తూ మున్సిపల్ ఛైర్పర్సన్ మంజులకు కౌన్సిలర్ ప్రవీణ్ వినతి పత్రాన్ని అందజేశారు. మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు సానుకూలంగా స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్‌లో చేరిక



**సిద్దిపేట దుబ్బాక (నినాదం):** దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని దుంపల పల్లి వార్డు నుంచి బిజ్జ హరి గౌరవ దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో చేరినారుఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి కండవా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించినారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యం మాకు కలుగుతుందని ఇంకా ఉత్సాహంతో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పథకాలను తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 35 ఏళ్లుగా నరేంద్ర స్మారక పోటీలు నిర్వహించడం అభినందనీయం

**డాక్టర్ జలగం తిరుపతి రావు**



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 27 (నినాదం) :** విధి నిర్వహణలో జర్నలిస్ట్ మల్లెపూల నరేంద్ర ఆకస్మికంగా మరణించి 35 ఏళ్లు గడుస్తున్న ఆయనను గుర్తు పెట్టుకుని జర్నలిస్టులు నరేంద్ర స్మారక క్రీడా పోటీలు నిర్వహించటం అభినందనీయమని ప్రముఖ వైద్యులు జలగం తిరుపతిరావు అన్నారు. నరేంద్ర మెమోరియల్, నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఆఫీసర్స్ క్లబ్ లో మంగళవారం జర్నలిస్టులకు షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలను ప్రారంభించిన వైద్యుడు తిరుపతిరావు మాట్లాడుతూ అన్నిరకాల వయస్సుల గల జర్నలిస్టులు, వైద్యులు,అధికారులు అన్నిరంగాల్లో నిష్ణాతులైన వారున్నారన్నారు. ఎంత వయస్సు ఉన్న సరే వయస్సు నంబరే తప్పా మనస్సుకు కాదన్నారు. అటువంటి వారిని ప్రోత్సహించేందుకు ఇలాంటి క్రీడాలు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు. ప్రస్తుతం యువత మొబైల్లో గేమ్స్, వీడియో గేమ్స్ కు అలవాటై పోతున్నారని, మైదానంలో ఆడే క్రీడాలను పూర్తిగా మరిచి పోతున్నారన్నారు. మైదానంలో ఆడే క్రీడాలతోనే శారీరకంగా, మానసికంగా, ఉత్సహంగా, ఉల్లాసంగా ఉంటుందన్నారు. చాలా మంది చదువుతో ఒత్తిడిలకు గురైవుతున్నారు. అటువంటి వారికి ఆటలు ఆడటం అలవాటు ఉన్నట్లు అయితే ఒత్తిడిలు తగ్గి వారి ఆరోగ్యం మెరుగైతుందన్నారు. ఇలాంటి క్రీడాలను గత 35 సంవత్సరాలుగా పాత్రహిస్తున్న మల్లెపూల నరేంద్ర మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, కన్వీనర్, ప్రెస్ క్లబ్ జర్నలిస్టులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర మెమోరియల్ స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ డి.సాయిలు, కన్వీనర్ మల్లెపూల నర్సయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పంచరెడ్డి శ్రీకాంత్, ఐజేయూ నాయకులు బొబ్బిలి నర్సయ్య, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు చింతల గంగాదాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు హైమద్ అలీఖాన్, ప్రెస్ క్లబర్ ప్రధాన కార్యదర్శి వాగ్మేరే సుభాష్, కోశాధికారి రాజ్ కుమార్, ఆఫీసర్స్ క్లబ్ మేనేజర్ సురేష్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు మోగిన నగారా



**మంచిర్యాల, జనవరి 27 (నినాదం):** మున్సిపల్ ఎన్నికల కార్యచరణ విడుదల చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28, 29, 30 తేదీలలో నామినేషన్ల స్వీకరణ, 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించి నామినేషన్ స్వీకరించేందుకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి సంబంధించి లక్షెట్టిపేట మండల కేంద్రంలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో, క్యాతనపల్లి, బెల్లంపల్లి, చెన్నూర్ మున్సిపాలిటీలకు సంబంధించి ఆయా మున్సిపల్ కార్యాలయాలలో నామినేషన్ స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-205051 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు గంగాధర్ విగ్రహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నేత సిద్ధార్థ



**మిర్యాలగూడ జనవరి 27(నినాదం ):** స్వాతంత్ర్య సమరయో ధులు, మాజీ సైనికులు, మాజీ సర్పంచ్ కీ.శే తిరునగరు గంగాధర్ 6వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణం లోని రాజీవ్ చౌక్ వద్ద ఆయన విగ్రహానికి పూలమా లలు వేసి బిఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు నల్లమోతు సిద్ధార్థ నివాళులర్పించారు. కార్యక్రమంలో చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అన్నభి మోజు నాగార్జున చారి, మక్దుం పాషా, పెద్ది శ్రీనివాస్ గౌడ్, మాజీద్, హతిరాంనాయక్, కోల రామస్వామి, పిన్నబో యిన శ్రీనివాస్ యాదవ్, గయాజ్ , కోటేశ్వరరావు, ముఖేష్, దైద వెంకటేష్, చౌదరి, బాలే షహీద్, మాలోతు రవీంద ర్నాయక్, లింగయ్య, ఎస్డి, కోలా నాగరాజ్, కృష్ణ పాల్గొన్నారు.

## విద్యార్థుల సంక్షేమమే శ్వాస..

# బాలుకు దక్కిన ప్రశంసం

**ఖమ్మం వసతి గృహ సంక్షేమ అధికారి బాలు విశిష్ట సేవలు**

**ఐటిడీఏ పీ.ఓ రాహుల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేత**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి 27 (నినాదం) :** విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా, నిబద్ధతతో సేవలంది స్తున్న ఖమ్మం వసతి గృహ సంక్షేమ అధికారి బాలు తన విశిష్ట సేవల కు గాను ప్రశంసలం దుకున్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, అనుకూల వాతావరణం కల్పించడంలో ఆయన చేసిన కృషిని గుర్తించిన అధికారులు ఈ గౌరవాన్ని అందజేశారు. భద్రాచలం ఐటిడీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అధికారుల సేవలకు గుర్తింపుగా నిలిచాయి. గిరిజన విద్యార్థుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్న వసతి గృహ సంక్షేమ అధికారులకు ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ వేడుకల్లో ఖమ్మం కళాశాల బాలుర వసతి గృహం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ (హెచ్.డబ్ల్యు.ఓ) బాలు సేవలను ప్రత్యేకంగా గుర్తించిన ఐటిడీఏ పీ.ఓ రాహుల్ ఐ.ఏ.ఎస్, ఆయనకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం, క్రమశిక్షణను కచ్చితంగా అమలు చేయడం, భోజన నాణ్యతను నిరంతరం పర్యవేక్షించడం, ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం, విద్యార్థుల విద్యా ప్రగతికి ప్రోత్సాహక చర్యలు చేపట్టడం వంటి అంశాల్లో బాలు చూపిన అంకితభావం అధికారులను ఆకట్టుకుంది. విద్యార్థులు భౌతికంగా, మానసికంగా సురక్షితంగా ఉండేలా వసతి గృహాన్ని నిర్వహించడంలో ఆయన తీసు కుంటున్న చర్యలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని ఈ సందర్భంగా పలువురు అధికారులు ప్రశంసి ంచారు. ముఖ్యంగా గిరిజన విద్యార్థుల అభ్యాసానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంలో ఆయన పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్న బాలు మాట్లాడుతూ, ఈ గౌరవం తన వ్యక్తిగత కృషికి మాత్రమే కాకుండా వసతి గృహంలో పనిచేస్తున్న సిబ్బంది అందరి సమిష్టి శ్రమకు లభించిన గుర్తింపుగా భావిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా మరింత బాధ్యతాయుతంగా, అంకితభావంతో సేవలు అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా వసతి గృహాల నిర్వహణలో నాణ్యత, బాధ్యత, మానవీయ దృక్పథం ఎంత ముఖ్యమో మరోసారి స్పష్టమైందని పలువురు పేర్కొన్నారు. ఇలాంటి ప్రశంసలు వసతి గృహ సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని నింపి, గిరిజన విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో కీలకంగా మారుతాయని అభిప్రాయపడ్డారు.

# 5డే బ్యాంకింగ్ అమలు చేస్తూ..

# ప్రతి శనివారం సెలవు ఇవ్వాలి

**యూనియన్ బ్యాంకు అవార్డు ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ సెక్రటరీ బి శ్రీనివాస్**

**సిద్దిపేటలో విధులు బహిష్కరించి సమ్మె చేసిన బ్యాంకు ఉద్యోగులు**




**సిద్దిపేట, జనవరి 27(నినాదం):** బ్యాంకు ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం వెంటనే వారంలో ప్రతి శనివారం సెలవు ఇవ్వాలని, బ్యాంకులకు వారంలో ఐదు రోజుల పని దినాలు అమలు చేయాలని యూనియన్ బ్యాంకు అవార్డు ఎంప్లాయిస్ యూనియన్ సిద్దిపేట రీజియన్ రీజినల్ సెక్రటరీ బి శ్రీనివాస్? డిమాండ్? చేశారు. బ్యాంకులకు ఐదు రోజుల పని దినాలు (5 డే బ్యాంకింగ్) అమలు కోసం యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ అధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలో పలు బ్యాంకుల ఉద్యోగులు విధులు బహిష్కరించి మంగళవారం సమ్మె నిర్వహించారు. ఈ సంధర్బంగా శ్రీనివాస్, మహేష్ మాట్లాడుతూ..బ్యాంకింగ్ రంగ చరిత్రలో మొట్ట మొదటి సారిగా బ్యాంక్ ఉద్యోగ సంఘాలు సింగిల్ ఎజెండాతో 5 డే బ్యాంకింగ్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. యూనియన్లు ఉద్యమానికి దిగడం ఇదే తొలిసారి కావడం ఈ డిమాండ్ ప్రాధాన్యతను స్పష్టంగా చూపుతుందన్నారు. బ్యాంకింగ్ రంగంలో డిజిటల్ లావాదేవీలు పెరిగిన కాలంలో ఏటీఎం, యుపిఐ, ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్ వంటి సేవలు 24గంటలు అందుబాటులో ఉన్నాయన్నారు. కానీ బ్యాంకు ఉద్యోగులు మాత్రం ఇంకా అధిక పని ఒత్తిడితో వారానికి ఆరు రోజులు పని చేయాల్సిన పరిస్థితి కొనసాగుతుందన్నారు. కరోనా సమయంలో కూడా సేవలందించామని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, పీఎస్?యులు, ఐటీ, కార్పొరేట్ రంగాల్లో వారంలో ఐదు రోజుల పని అమల్లో ఉండగా బ్యాంకింగ్ రంగంలో మాత్రం ఇది అమలు కాకపోవడం అసమానత్వానికి నిదర్శనమన్నారు. ఐదు రోజుల పని దినాల అమలుతో ఉద్యోగుల వర్క్, లైఫ్ బ్యాలెన్స్ మెరుగుపడి ఆరోగ్యం, ఒత్తిడి లేకుండా వినియోగదారులకు సమర్థవంతమైన బ్యాంకింగ్ సేవలు అందుతాయన్నారు. తక్షణమే బ్యాంకింగ్‌లో వారంలో ఐదు రోజుల వర్క్ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎస్బిఐ ఓబిసి అసోసి యేషన్ మహేష్, ఆఫీసర్స్ యూనియన్ రీజినల్ సెక్రటరీ రమేష్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, డిస్టిక్ కోఆపరేటివ్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లకు చెందిన సుమారు 200మంది సిబ్బంది పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం
28 జనవరి
2026


## గ్రామీణ అభివృద్ధి రంగంలో విశేష సేవలు

### అడ్వకేట్ మైలారం యాదగిరికి ఏపీజే అబ్దుల్ కలాం టాలెంట్ అవార్డు






**చేవెళ్ల జనవరి 27 (నినాదం):** గ్రామీణాభివృద్ధి రంగంలో విశేష సేవలు అందిస్తున్న తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ మైలారం యాద గిరికి ప్రతిష్ఠాత్మకమైన ఏపీ జే అబ్దుల్ కలాం రూరల్ డెవ లప్మెంట్ అసోసియేషన్ టాలెంట్ అవార్డు లభించింది. చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలం శేరిగూడ గ్రామానికి చెందిన మైలారం యాదగిరి, హైకోర్టు అడ్వకేట్,గ్రామీణ ప్రజల హక్కుల పరిరక్షణతో పాటు ప్రజాసేవలో ఆయన చేస్తున్న నిరంతర కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అవార్డు ప్రదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపకులు, చైర్మన్ సయ్యద్ షిరీన్ సుల్తానా చేతుల మీదుగా అడ్వకేట్ మైలారం యాదగిరికి పురస్కారాన్ని అందజేశారు. కార్యక్ర మంలో పలువురు ప్రముఖులు, సామా జిక కార్యకర్తలు పాల్గొని ఆయన సేవలను ప్రశంసిం చారు. అడ్వకేట్ మైలారం యాదగిరి గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేదలు, రైతులు, కార్మికులు తదితర వర్గాలకు న్యాయ సహాయం అందిస్తూ వారి హక్కుల సాధన కోసం కృషి చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ సమస్యలపై చైతన్యం తీసుకురావడంలో,



ప్రజలకు చట్టపరమైన అవగాహన కల్పించ డంలో ఆయన పాత్ర కీలకంగా ఉందని వక్తలు తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా, లాభనష్టాలను పక్కనపెట్టి గ్రామీణ ప్రజల కోసం యాదగిరి మైలారం చేస్తున్న సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులు శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు విస్తరణ సమానంగా చేపట్టాలి



**అల్వాల్,జనవరి 27 (నినాదం) :** అల్వాల్: అల్వాల్?లోని ఇందిరాగాంధీ విగ్రహం కూడలి వద్ద రోడ్డు విస్తరణను మున్సిపల్ మంజూరు చేసిన డ్రాయింగ్ ప్రకారం, రోడ్డుమధ్య కేంద్రం నుంచి సమానంగా చేపట్టాలని స్థానికులు కోరారు. మంగళవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులకు వారు వినతిపత్రం అందజేస్తారు. రోడ్డు ఒక వైపుకే విస్తరించడం తో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని, వాహనాలు స్తంభించకుండా ఉండాలంటే రెండు వైపులా సమానంగా వెడల్పు చేయాలని వారు డిసికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, బాబు, కేఎంఆర్, తదితరులు ఉన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీలో చేరికలు

### మున్సిపల్ ఎన్నికలలో 17వ వార్డు నుండి పోటీలు సిపిఐ పార్టీ

**చేవెళ్ల, జనవరి 27 (నినాదం):** చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ నిరుపేదల కోసం కార్మికుల కోసం కర్షకుల కోసం బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పేదల పక్షాన పోరాటాలు చూసి సిపిఐ పార్టీలో చేవెళ్ల ప్రాంతానికి చెందిన సాత్రా వెంకటేష్ పరివేద సత్యం కుక్కుడాల వెంకటేష్ తదితరులు భారత కమ్యూనిస్టు పార్టీలో చేరారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నియోజకవర్గం ఇన్చార్జి కె రామస్వామి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ కలిసి వారికి సిపిఐ పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో 17వ వార్డు నుండి



సాత్రా వెంకటేశు రెండు డెక్ లేరా సిపిఐ పార్టీ నుండి పోటీలో పోటీలో ఉంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి ఎన్ఎఫ్ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల ఒగ్గు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ నియమాలను పాటించాలి

### మద్యం సేవించి వాహనాలు నడపరాదు : ఎస్సై మాధవరెడ్డి



**కల్వకుర్తి, జనవరి 27(నినాదం) :** ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించాలని ఎస్సై మాధవరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన అరైవ్, అలైవ్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం ఎస్సై మాధవరెడ్డి పట్టణంలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, హైదరాబాద్ చౌరస్తాలో విద్యార్థులతో మానవహారం నిర్వహించి వాహనదారులకు, ప్రజలకు విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు పాటించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాధవరెడిఢ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించి ఇతరుల ప్రాణాలు కాపాడాలన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని హెచ్చరించారు. డ్రైవింగ్ చేసే ప్రతి సందర్భంలో హెల్మెంట్, సెటిల్ బెల్టు ధరించాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు అన్నారు. ఓవర్ స్పీడు, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తు ఇతరుల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దన్నారు. పాదాచారుల రక్షణ డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయరాదని, పోలీసు వారు ఒకవేళ చాలాన్లు విధిస్తే సమయాన్నిసారంగా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు, వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.

## జెకె శేఖర్ యాదవ్ సమక్షంలో బిజెపి పార్టీలో భారీ చేరికలు



**కుత్బుల్లాపూర్, జనవరి 27 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీరప్ప నగర్ లోని నగర్ బిజెపి పార్టీ కార్యాలయంలో దేశ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆదర్శప్రాయమని నమ్మి బిజెపి పార్టీపై ఉన్న అభిమానంతో నరసింహ ఆధ్వర్యంలో జెకె శేఖర్ యాదవ్ సమక్షంలో పలువురు యువకులు బిజెపి పార్టీలో చేరారు. వారికి శేఖర్ యాదవ్ భారతీయ జనతా పార్టీ కండువప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపిలో చేరిన వారిలో శేఖర్, భద్రయ్య, రాజశేఖర్ రెడ్డి, సంపత్, పంకజ్, ఈశ్వర్, పరమేశ్వర్, రాము, పెంటయ్యలతో పాటు సుమారు 20 మంది నాయకులు పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో బిజెపిని మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికలలో పార్టీ తరపున నిలబడే అభ్యర్థులను భారీ మెజార్టీ గెలిపించాలని సూచించారు. పార్టీలో నిబద్ధతగా, క్రమశిక్షణ తో పని చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని, పార్టీ మీద అభిమానంతో చేరిన కార్యకర్తలను ఆహ్వానిస్తూ ఇక ముందు రోజుల్లో కూడా భారీ ఎత్తున చేరికలు ఉంటాయి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోక్ పర్సన్ సురేష్ రెడ్డి, ప్రమోద్, సంతోష్ గౌడ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల సుందరీకరణకు వేగం పెంచాలి

### మురుగు నీటి డైవర్షన్ అనంతరమే అభివృద్ధి పనులు

### అధికారులతో సమీక్ష నిర్వహించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం, జనవరి 27 (నినాదం) :** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో చేపట్టనున్న చెరువుల సుందరీకరణ పనులపై గౌరవ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అధికారులతో విస్తృత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హెచ్ఎండిఏ, ఇరిగేషన్, జిహెచ్ఎంసి శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. చెరువుల్లోకి కలుస్తున్న మురుగు నీటిని ముందుగా పూర్తిగా నియంత్రించాలని, అందుకు అవసరమైన నాళాలు



నిర్మించి మురుగు నీటిని డైవర్ట్ చేసిన తర్వాతే సుందరీకరణ పనులు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను స్పష్టంగా ఆదేశించారు. ప్రత్యేకంగా చందనం చెరువు, పెద్ద చెరువు, జల్పల్లి చెరువు, రావిర్యాల చెరువుల సుందరీకరణ పనుల కోసం హెచ్ఎండిఏ నిధుల నుంచి ఒక్కో చెరువుకు రూ.3 కోట్ల చొప్పున నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే గారు వెల్లడించారు. ఈ నిధులను సమర్థవంతంగా వినియోగించి చెరువులను ప్రజలకు ఆహ్లాదకరమైన విశ్రాంతి కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. పనులు చేపట్టే ప్రతి దశలో నాణ్యతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, పనులను ఆలస్యం లేకుండా త్వరితగతిన ప్రారంభించి నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. సుందరీకరణ పూర్తయిన అనంతరం చెరువులు ప్రజలకు ఉపయోగకరంగా, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే విధంగా ఉండాలని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు.

## వరి పొలంలో నాచు

**సిద్దిపేట దుబ్బాక (నినాదం):** పెద్ద మాసాన్ పల్లి గ్రామం వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంట నాట్లు వేస్తున్నారు మరి కొందరు రైతులు నాటు వేయడం పూర్తయింది నాటు వేసిన రైతులు ఇప్పుడు ప్రధానంగా నాచు సమస్యని ఎదుర్కొంటున్నారు పొలంలో నాచు పోరా మాదిరిగా ఏర్పడి వేర్లకు ఆక్సిజన్ అందకుండా వేర్లు కుళ్ళి ఎదుగుదల తగ్గిపోవడం మరియు ఎర్రబడడం మరియు పిలకల సంఖ్య తగ్గిపోవడం జరుగుతుంది. నాటిన తర్వాత 7--20 రోజులు ఈ దశలో నాచును నియంత్రిస్తే పిలుకలు అధికంగా వచ్చే అవకాశం ఉంటుంది. అనివరి పొలంలో నాచు పెరగడానికి గల చాలా కారణాలు ఉన్నాయి ముఖ్యంగా వరి పొలంలో నాటేసిన తర్వాత చాలా రోజులపాటు నీళ్లు మార్చకుండా నీరు నిలువ చేయడం వలన నాచు ఏర్పడుతుంది మరియు అధికంగా యూరియా వినియోగం . పొలం చదునుగా ఉండకపోవడం మరియు పొలంలో నుండి మురుగు నీళ్లు వెళ్లిపోకుండా ఒకటే దగ్గర ఆగడం వలన ఈ నాచు అనేది ఏర్పడుతుంది . నివారణ కొరకు ముఖ్యంగా పొలాన్ని రెండు నుంచి మూడు రోజులు ఆరబెట్టాలి, ఆరబెట్టడం వలన నాచు ఎండిపోతుంది లేదా నాటు వేసినాక 20 నుంచి 25 రోజుల్లో కలుపు తో పాటు నాచును కూడా చేతితో తొలగించాలి . లేదా ఎకరానికి 250 గ్రాముల కాపర్ సల్ఫేట్ ను బట్ట లో మూట కట్టి బోరు నుండి పొలంలోకి నీళ్లు వెళ్లే కాలువలో 10 రోజుల పాటు పెట్టాలి ఇలా చేసినట్లయితే నాచు చనిపోయే అవకాశం ఉంటుంది . కాపర్ సల్ఫేట్ ను మోతాదుకు మించి వాడకూడదు. నాచుని తొలగించిన తర్వాత 30 కిలోల యూరియా 15 కిలోల పొటాష్ వేసుకోవాలి మరియు లీటర్ నీటికి రెండు గ్రాములు కార్బెండజిమ్ ం మాంకోజెబ్ పిచ్చికారి చేసుకోవాలి అని తెలిపారు.

## మద్ది మేడారం జాతరకు సర్వం సిద్ధం



### ఏర్పాట్లపై ఆర్డీఓ ఉమారాణి సమీక్ష లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశాలు

**నల్లబెల్లి, జనవరి 27 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి గ్రామ శివారులోని ప్రసిద్ధ మద్ది మేడారం జాతర ఏర్పాట్లను ఆర్డీఓ పొలం ఉమారాణి మంగళవారం పరిశీలించారు. జాతర బుధవారం నుంచి ప్రారంభం కానున్ననేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. జాతరకు వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సేవల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేకంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రవాణా సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వైద్య శిబిరాలు, అంబులెన్స్?లు అందుబాటులో ఉంచాలని, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఆర్?ఐ సంపత్, రెవెన్యూ సిబ్బంది, మద్ది మేడారం చైర్మన్ పబ్బు రాజేష్, నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి, నాగరాజుపల్లి సర్పంచ్ ఎరుకల లలిత రఘునా, ఉప సర్పంచ్, మద్ది మేడారం ప్రధాన పూజారి దురిశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు,అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని ఆర్డీఓ ఉమారాణి పిలుపునిచ్చారు.

## నల్లమాటుకు గండి, నీరు లేని ఆయకట్టు

### ఇరిగేషన్ నిర్లక్ష్యం, జాతీయ రహదారిపై రైతుల ఆగ్రహం.





**నల్లబెల్లి, జనవరి 27 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గోవిందపు రం శివారులోని రంగయ్య చెరువు పారకం కింద ఉన్న ఆయకట్టు రైతులు సాగునీరు అందక తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. చెరువు నుంచి ఆయకట్టు ప్రాంతాలకు నీరు తీసుకెళ్లే నల్లమాటుకు కొందరు గుర్తుతెలియని వ్యక్తులు గండి కొట్టడంతో పెద్ద ఎత్తున నీరు వృథాగా పోతుండగా, దిగువ ప్రాంతాల్లోని రైతులకు మాత్రం నీరు అందడం లేదు. ఫలితంగా యాసంగి పంటకు వేసిన నారు ఎండిపోతుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రంగయ్య చెరువు నీటిపై ఆధారపడి గోవిందపురం, నాగరాజుపల్లి, మామిండ్ల వీరయ్యపల్లి, రుద్రయ్యగూడెం శనిగరం తదితర గ్రామాల ఆయకట్టు రైతులు యాసంగి సాగు చేస్తున్నారు. ప్రస్తుతం దశలో ఉన్న పంటకు తగినంత నీరు అందకపోవడంతో పెట్టుబడులు నష్టపోయే పరిస్థితి నెలకొంది. సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇరిగేషన్ శాఖ నుంచి స్పందన లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన రైతులు మంగళవారం ఉదయం రుద్రగూడెం జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. నల్లమాటుకు గండి కారణంగా తమ పంటలు పూర్తిగా నష్టపోతున్నాయని, వెంటనే ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి గండిని మూసివేసి శాశ్వత పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. రాస్తారోకో కారణంగా జాతీయ రహదారిపై కొద్దిసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయి ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న నల్లబెల్లి ఎస్సై గోవర్ధన్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఉన్నత అధికారులకు సమాచారం అందించి రైతులతో చర్చలు జరిపి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళనను విరమించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నల్లమాటుకు గండి సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు.

## జాతీయస్థాయికి కస్తూరిబా గురుకుల విద్యార్థిని అన్విత

### రబ్బీ పోటీల్లో సత్తా చాటి ఢిల్లీ వేదికకు ఎంపిక

**నల్లబెల్లి, జనవరి 27 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయం విద్యార్థిని అన్విత రాష్ట్రస్థాయి రబ్బీ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికై గురుకులానికి గర్వకారణంగా నిలిచింది. డోర్నకల్?లో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి రబ్బీ పోటీల్లో అన్విత రెండో స్థానంలో నిలిచి తన క్రీడా నైపుణ్యాన్ని చాటుకుంది. అండర్-19 రబ్బీ పోటీల్లో వరంగల్ జిల్లా జట్టుకు కెప్టెన్?గా బాధ్యతలు నిర్వర్తించిన అన్విత, జట్టును సమన్వయంతో నడిపించి ఉత్తమ ఫలితాలు సాధించడంలో కీలక పాత్ర పోషించింది. ఆటలో వేగం, పట్టుదల,



వ్యూహాత్మక ఆలోచనలతో అన్విత రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందింది. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు అన్వితను జాతీయస్థాయి రబ్బీ పోటీలకు ఎంపిక చేయగా, ఈ పోటీలు త్వరలో ఢిల్లీలో నిర్వహించనున్నారు. కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయం నుంచి జాతీయస్థాయికి విద్యార్థిని ఎంపిక కావడం పట్ల పాఠశాల వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ఎస్?వో సునీత, పీఈటీ సుజాతతో పాటు ఉపాధ్యాయ బృందం అన్వితను అభినందించి, భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ముందంజలో నిలవాలని గురుకులం అందిస్తున్న ప్రోత్సాహానికి ఇది నిదర్శనమని వారు పేర్కొన్నారు.

## పాలవరం తండాలో దోమల నివారణకు ముమ్మర చర్యలు



**కోదాడ,జనవరి 27(నినాదం):** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పాలవరం తండా గ్రామంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు భూక్య నారాయణ ఆధ్వర్యంలో దోమల నివారణ చర్యలు చేపట్టారు. గ్రామంలో డెంగు మలేరియా వంటి వ్యాధులు సోకకుండా మురుగు కాలవలలో దోమల మందు పిచికారి చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఇంటి పరిసరాలలో నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. పారిశుద్య నిర్వహణలో ప్రతి ఒక్కరు సహకరించాలని సర్పంచ్ కోరారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే ప్రజా బాట

### హబ్సిగూడ సర్కిల్ ఏస్ఈ వెంకన్న.



**జవహర్ నగర్, జనవరి 27 (నినాదం):** విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే ప్రజా బాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హబ్సిగూడ సర్కిల్ ఏస్ఈ వెంకన్న తెలిపారు. మంగళవారం హబ్సిగూడ సర్కిల్ పరిధిలోని, కీసర డివిజన్, బాలాజీ నగర్ సెక్షన్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సిబ్బందిచే చేపట్టిన ప్రజా బాట కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలాజీ నగర్ లోనీ కన్స్యూమర్స్ ను కలిసి వారి సమస్యలు ఏంటో తెలుసుకుని త్వరలో నివృత్తి చేస్తామని తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ లో చిన్న చిన్న మరమ్మతులు అక్కడికి అక్కడే పరిష్కారం చేయడం జరిగింది. చిన్న, చిన్న, సమస్యలను త్వరగా పరిష్కారం చేయడం తో స్థానిక ప్రజలు ఆనందం వక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కీసర డివిజన్ డిఈ లింగయ్య, ఏడిఈ నంద కిషోర్, బాలాజీ నగర్ ఏఈ సాంబ శివ రావు, మాజి కార్పొరేటర్ గొడుగు వేణు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

బుధవారం 28 జనవరి 2026


## టియూడబ్ల్యూజే పోరాటం ఫలించింది

**- టీయుడబ్ల్యూజే అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్**

**- అక్రిడిటేషన్ల సవరణ జీవోపై టీయూడబ్ల్యూజే హర్షం**




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి27(నినాదం):** జర్నలిస్టులను విభజించేలా అక్రిడిటేషన్ కార్డుల విషయంలో గతంలో తీసుకొచ్చిన జీవోపై ప్రభుత్వం వెనక్కి తగ్గిందని టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్, కార్యదర్శి మహమ్మద్ షఫీ, రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్ర నరసింహారావు, వట్టి కొండ రవిలు తెలిపారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్లో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల కొత్త అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం 252 జీవోను విడుదల చేసిన విషయం తెలిసిందేనన్నారు. అయితే ఈ జీవో వల్ల జర్నలిస్టులకు నష్టం జరుగుతుందని భావించి మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ పిలుపు మేరకు పాత్రికేయులు నష్టం జరిగే జీవోపై భద్రాద్రి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. పోరాట ఫలితంగానే జీవో సవరణ చేసి డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడేషన్ కార్డులు జారీ చేస్తామని సవరణ జీవోలో ప్రభుత్వం పేర్కొందని వివరించారు. డెస్క్ జర్నలిస్టులకు జారీ చేసే అక్రిడిటేషన్ కార్డుల్లో తప్పనిసరిగా మహిళలకు 33శాతం జారీ చేయాలని ప్రభుత్వం పేర్కొందని చెప్పారు. అయితే డెస్క్ జర్నలిస్ట్ లకు ఎన్ని కార్డులు ఇస్తారనే విషయంలో స్పష్టత ఇవ్వాలని కోరారు. యూనిట్ ఉన్న జిల్లాలకు కాకుండా అన్ని జిల్లాలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్డుల సంఖ్య తగ్గించకుండా గతంలో మాదిరిగా అర్హులందరికీ అక్రిడిటేషన్ మంజూరు చేయాలని కోరారు. జీవో మారడం టియుడబ్ల్యూజే సాధించిన విజయంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## నరసింహారావు సేవలకు దక్కిన నిండైన గౌరవం

**-ప్రశంసా పత్రంతో అభినందించిన ఐటీడీఏ పీవో**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి 27 (నినాదం):** భద్రాచలం ఐటిడీఏ ఆధ్వర్యంలో నడుస్తున్న గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో, విద్యార్థుల సంక్షేమానికి నిబద్ధతతో పనిచేస్తున్న వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రతిష్టాత్మక గౌరవం పొందారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా భద్రాచలం ఐటిడీఏ పీ.ఓ రాహుల్ ఐ.ఏ.ఎస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి వసతి గృహ సంక్షేమ అధికారి (హెచ్.డబ్ల్యు.ఓ) డి.నరసింహారావు సేవలను ప్రత్యేకంగా గుర్తించి ప్రశంసా పత్రం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డి.నరసింహారావు మాట్లాడుతూ.. ఈ గౌరవం తన వ్యక్తిగత కృషికి మాత్రమే కాకుండా వసతి గృహ సిబ్బంది అందరి సమిష్టి శ్రమకు లభించిన గుర్తింపుగా భావిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా మరింత అంకితభావంతో సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా వసతి గృహాల నిర్వహణలో అధికారులు చూపుతున్న బాధ్యతాయుతమైన సేవలకు అధికారిక గుర్తింపు లభించిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఇలాంటి ప్రశంసలు సిబ్బందిలో మరింత ఉత్తేజాన్ని నింపి, గిరిజన విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో వసతి గృహాల పాత్రను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.


## ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**కార్మిక సంఘాల జేఏసీ పిలుపు**




**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 27 (నినాదం) :** ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు జిల్లాలోని కార్మిక సంఘాల సమావేశం హమాల్ వాడిలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియూసి జిల్లా కార్యదర్శి ఓమయ్య, సిఐటియూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్, ఇఫ్ట్ జిల్లా కార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా సహాయ కార్యదర్శి శివకుమార్ లు మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోయాయన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగినాయని, కానీ కార్మికుల వేతనాలు పెరగలేదన్నారు. కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కరువైందన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించిన కార్పోరేట్ కంపెనీల అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలే ఇందుకు కారణమన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కనీస వేతనాల అమలు కోసం, కనీస పెన్షన్ 9 వేల అమలు కోసం, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. ఈ సమ్మెలో జిల్లాలోని కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఇఫ్ట్ జిల్లా అధ్యక్షులు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటిష్ వారిని గడగడలాడించిన 'సింహం'



"మీ మీద, మీ సామర్థ్యం మీద నమ్మకం ఉం చండి. సమాజంలో మార్పు తెచ్చే సత్తా మీలో ఉంది. అన్యాయాన్ని నిర్భయంగా ప్రశ్నించండి. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా సమాజ సంక్షేమం కోసం పాటుపడండి" అని ఒక పెద్దాయన స్వాతం త్ర్య సమరంలో అప్పటి ప్రజలకు పిలుపునిచ్చారు. "నాపై పడిన ప్రతి దెబ్బ బ్రిటిష్ సామ్రాజ్యవాద శవపేటికలో ఒక్కో మేకు వంటిది. నేను జీవించి ఉంటానో లేదో తెలియదు కానీ, నా తర్వాత నా ఆత్మ స్వేచ్ఛ కోసం మరిన్ని త్యాగాలు చేయమని మిమ్మల్ని ప్రోత్సహిస్తూనే ఉంటుంది." అలాగే లాఠీ ఛార్జ్ సమయంలో ఆయన ఇచ్చిన సందేశం ఎందరినో ప్రేరేపించింది. " ఆయన ఆదర్శం భారతీయ జాతీయవాదం. దీని కోసమే పనిచేశారు, కష్టాలు అనుభవించారు, చివరికి తన జీవితాన్నే అర్పించారు. జాతీయవాద భావానికి తనదైన ముద్రను, కొత్త అర్థాన్ని ఇచ్చి జాతీయోద్యమాన్ని మలుపు తిప్పారు. "దేశభక్తి అంటే స్వేచ్ఛ, న్యాయం పట్ల అపారమైన ప్రేమ, ఆత్మగౌరవం కలిగి ఉండటమే" అని ఆయన చాటిచెప్పారు. ఆయనే అతివాద ఉద్యమానికి ఊపిరి పోయడానికి తమ ప్రాణాలనే బలిపెట్టిన "లాల్-బాల్-పాల్" త్రయంలో ఒకరైన లాలా లాజపతిరాయ్. ఆయన జన్మదినం అయిన జనవరి 28. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకోవడమే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి. పాఠశాల స్థాయిలోనే నాయకుడు: లాలా లాజపతిరాయ్ 1865 జనవరి 28న పంజాబ్‌లోని 'ధుడికే' గ్రామంలో రాధా కిషన్, గులాబ్ దేవి దంపతులకు జన్మించారు. తండ్రి నుండి కర్తవ్య నిష్ఠ, నిర్మోహమాటత్వం, నిజాయితీ మరియు త్యాగనిరతిని, తల్లి నుండి దాతృత్వం, విశాల హృదయం, సున్నితత్వం, భక్తి వంటి సుగుణాలను వారసత్వంగా పొందారు. 1880 ప్రారంభంలో లుధియానాలో చదువుతున్నప్పుడు ఆరోగ్యం సహకరించకపోయినప్పటికీ, పాఠశాల స్థాయి నుంచే చదవడం, రాయడం, ప్రసంగించ డంపై మక్కువ పెంచుకున్నారు. పాఠ్యేతర అంశాల్లో ఆసక్తి చూపుతూ చిన్ననాడే నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకున్నారు. గొప్ప వాగ్ధాటి కలిగిన మేధావి: 1886లో హిసార్‌లో న్యాయవాద వృత్తిని ప్రారంభించి, చురామణితో కలిసి హిసార్ బార్ కౌన్సిల్ వ్యవస్థాపక సభ్యునిగా బాధ్యతలు చేపట్టారు. అక్కడ ఆర్యసమాజ్ జిల్లా శాఖను కూడా స్థాపించారు. భారతదేశ రాజకీయ విధానాన్ని రూపొందించడానికి జర్నలిజాన్ని ఒక సాధనంగా ఎంచుకున్నారు. 'ది ట్రిబ్యూన్'తో సహా అనేక పత్రికలకు రెగ్యులర్ కంట్రిబ్యూటర్‌గా ఉండేవారు. 1886లో లాహోర్‌లో 'దయానంద ఆంగ్లో-వేద' పాఠశాలను స్థాపించడంలో మహాత్మా హంసరాజ్‌కు సహాయం చేశారు. 1905లో కాంగ్రెస్ కమిటీ ఆయన అంకితభావాన్ని గుర్తించి, భారత ప్రజల రాజకీయ సమస్యలను బ్రిటిష్ వారి ముందు ఉంచేందుకు ప్రతినిధిగా ఎంపిక చేసింది. గోపాలకృష్ణ గోఖలేతో కలిసి ఇంగ్లాండ్‌లో రాజకీయ ప్రచారం నిర్వహించి, అప్పటి నిరంకుశ ప్రభుత్వ దురాచారాలను బ్రిటిషర్ల దృష్టికి తీసుకువెళ్లారు. గణాంకాలతో కూడిన ఆయన వాక్చాతుర్యం ఆంగ్లేయులపై బలమైన ప్రభావం చూపింది. ఆ తర్వాత ఆయన అమెరికాకు వెళ్లి అక్కడ అనేక విద్యా సంస్థల పనితీరును స్వయంగా పరిశీలించారు.

## మద్ది మేడారం జాతరపై పోలీసుల పటిష్ట బందోబస్తు

**అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా చర్యలు, గ్రామీణ సీఐ సాయి రమణ**



**నల్లబెల్లి, జనవరి 27 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని ప్రసిద్ధ మద్ది మేడారం టేకుల మేడారం జాతర సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణపై గ్రామీణ సీఐ సాయి రమణ పోలీసు సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతర సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఆలయ పరిసరాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని, గస్తీని మరింత పెంచాలని ఆదేశించారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళలు, వృద్ధులు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జాతరలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, అవాంఛనీయ ఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ సూచించారు. సంబంధిత అధికారులతో సమన్వయంతో పనిచేస్తూ జాతరను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక ఎస్సై వి. గోవర్ధన్, రెండవ ఎస్సై వెంకట్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి గ్రామ పంచాయతీ అండ

**అనారోగ్యంతో మృతి చెందిన యాకోబు కుటుంబానికి పరామర్శ సహాయం**



నల్లబెల్లి, జనవరి 27 (నినాదం): వరంగల్ జిల్లా నల్లబెల్లి గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్‌గా విధులు నిర్వహిస్తున్న గజ్జి స్వప్న బావ యాకోబు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, మృతుడి కుటుంబాన్ని గ్రామ పంచాయతీ పాలకవర్గం పరామర్శించింది. గ్రామ సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, వార్డు సభ్యులు కలిసి బాధిత కుటుంబాన్ని సందర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబం ఎదుర్కొంటున్న కష్ట పరిస్థితులను గుర్తించిన గ్రామ పంచాయతీ, తక్షణ సహాయ చర్యగా ఒక క్వింటా బియ్యాన్ని అందజేసి మానవతా దృక్పథాన్ని చాటింది. గ్రామ పంచాయతీ తరపున ఎలాంటి కష్టకాలంలోనైనా గ్రామస్తులకు అండగా ఉంటామని సర్పంచ్ తెలిపారు. ప్రజాప్రతినిధులు సమిష్టిగా ముందుకు వచ్చి సహాయ చర్యలు చేపట్టడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పరికి రమ కోర్నెలు, కనకం నవీన్, ముస్కే చైతన్య భరత్, సామల లలిత రాజు, పెద్దబోయిన రాజన్న, బుస రాజేశ్వరి లచ్చన్న, పిట్టల సంధ్యారాణి ప్రవీణ్, దండు ప్రవాణి నరేష్, నాగెల్లి అనిల్, మాసంపల్లి అఖిల్, మామిడి వేణు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదు రోజుల బ్యాంకింగ్ విధానాన్ని తక్షణం అమలు చేయాలి







**- కొత్తగూడెంలో బ్యాంకు ఉద్యోగుల భారీ ర్యాలీ**

**కొత్తగూడెం, జనవరి27(నినాదం):** ఐదు రోజుల బ్యాంకింగ్ విధానాన్ని వెంటనే అమలు చేయాలనే డిమాండ్‌తో కొత్తగూడెం పట్టణంలోని సూపర్ బజార్ వద్ద బ్యాంకు ఉద్యోగులు బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులకు చెందిన అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీని ఉద్దేశించి కె. శ్రీకాంత్ ప్రాంతీయ కార్యదర్శి, ఎస్‌బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్, భవానీ శంకర్ కార్యదర్శి, ఎస్‌బీఐ యూనియన్, ఈ. శాంతి ఆర్గనైజింగ్ సెక్రటరీ, టిసిసిబిఇఏ, వి. కృష్ణారావు కార్యదర్శి, డీసీసీబీ, శ్రీకాంత్ కార్యదర్శి, యూనియన్ బ్యాంక్ (కొత్తగూడెం) మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బ్యాంకు ఉద్యోగులపై రోజురోజుకు పెరుగుతున్న పని భారం తీవ్ర ఒత్తిడికి దారి తీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పనివ్యక్తిగత జీవన సమతుల్యత (వర్క్ - లైఫ్ బ్యాలెన్స్) సాధించేందుకు ఐదు రోజుల బ్యాంకింగ్ విధానం అత్యవసరమని స్పష్టం చేశారు. ఈ విధానం అమలైతే ఉద్యోగులకే కాకుండా బ్యాంకింగ్ సేవలు పొందే ప్రజలకు కూడా మెరుగైన సేవలు అందుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ విషయంపై సానుకూలంగా స్పందించి, వెంటనే 5 రోజుల బ్యాంకింగ్ విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు



**జగిత్యాల, జనవరి 27 నినాదం :** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికలు నిర్వహించే జగిత్యాల, రాయికల్, ధర్మపురి, కోరుట్ల, మెట్ పల్లి మున్సిపాలిటీలకు నేటి నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభ కావడం జరుగుతుందని, నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లును చేయడం జరిగిందన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధి నిబంధన ఉంటుందని, నామినేషన్ సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. నామినేషన్ల దాఖలు సందర్భంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాల్సి ఉంటుంద న్నారు. నామినేషన్లు వేసే అభ్యర్థులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. అభ్యర్థులు అనుమతి పొందిన వాహనాలను మాత్రమే వినియోగించాలని, ఊరేగింపు కార్యక్రమాలు ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించాలన్నారు. కుల, మత, ప్రాంత, వర్గ విభేదాలు రెచ్చగొట్టే విధంగా ఎవరూ మాట్లాడరాదని, వాహనాలకు లౌడ్ స్పీకర్లు వినియోగించాలంటే సంబంధిత అధికారుల నుండి అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు.

## మీరు చూస్తున్నది నిజమేనా?!




డిజిటల్ తెరపై కనిపించే ప్రతిదీ సత్యమేనన్న భావన నేటి సమాజంలో వేగంగా వ్యాపిస్తోంది. ఒక వీడియో వైరల్ అవుతుందంటే అది నిజమేనని, లక్షలాది చందాదారులున్నారంటే అది విశ్వసనీయతకు ముద్రనని భావించే పరిస్థితి ఏర్పడింది. అయితే అల్గోరిథంల ఆధారంగా నడిచే డిజిటల్ ప్రపంచంలో సంఖ్యలు ఆకర్షణీయంగా కనిపించినంత మాత్రాన వాటి వెనుక ఉన్న వాస్తవం కూడా అంతే బలంగా ఉంటుందన్న గ్యారంటీ లేదు. సమాచార విప్లవం ప్రజలకు అవగాహన పెంచుతున్నప్పటికీ, అదే సమయంలో అప్రమత్తత లేకపోతే అవాస్తవాలకూ అవకాశం కల్పిస్తోంది. అందువల్ల మనం స్వీకరిస్తున్న సమాచారాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించడం నేటి అత్యవసర అవసరంగా మారింది.

**గణాంకాల ప్రభావం.. విశ్వసనీయత ప్రశ్నార్థకం:**
భారతదేశంలో యూట్యూబ్ వినియోగం విస్తృతంగా పెరుగుతున్నది అన్నది నిర్వివాద సత్యం. కోట్లాది మంది ఈ వేదికను వార్తలు, వినోదం, అభిప్రాయాల కోసం వినియోగిస్తున్నారు. ప్రముఖ మీడియా సంస్థలు, సంగీత సంస్థలు భారీ సంఖ్యలో చందాదారులతో ముందంజలో ఉన్నాయి. అయితే చందాదారుల సంఖ్యకు, వాస్తవంగా వీడియోలను నిరంతరం వీక్షించే వారి సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఉంటుందని అనేక డిజిటల్ విశ్లేషణలు సూచిస్తున్నాయి. అందువల్ల కేవలం గణాంకాల ఆధారంగా ఒక వ్యక్తి లేదా వేదిక ప్రభావాన్ని అంచనా వేయడం సరైన ప్రమాణం కాదన్న అభిప్రాయం బలపడుతోంది. నాణ్యమైన కంటెంట్, విశ్వసనీయత, వీక్షకులతో ఏర్పడే అనుబంధమే దీర్ఘకాలిక ప్రభావానికి కీలకంగా మారుతోంది.

**డిజిటల్ వేదికలు.. చట్టపరమైన పరిధి:**
డిజిటల్ మాధ్యమాల్లో తప్పుడు సమాచారం వ్యాప్తిని నియంత్రించేందుకు భారత ప్రభుత్వం సమాచార సాంకేతిక నిబంధనలను అమల్లోకి తీసుకొచ్చింది. ప్రజా శాంతి, జాతీయ భద్రతకు భంగం కలిగించే కంటెంట్‌పై చట్టపరమైన చర్యలు తీసుకునే అధికారం సంబంధిత సంస్థలకు ఉంది. గత కొన్నేళ్లలో నిబంధనలను ఉల్లంఘించిన పలు డిజిటల్ ఛానళ్లపై చర్యలు తీసుకున్నట్లు అధికారిక ప్రకటనలు వెలువడ్డాయి. ఇది డిజిటల్ మీడియా రంగం పూర్తిగా నియంత్రణల వెలుపల కాదన్న విషయాన్ని స్పష్టం చేస్తోంది. కాబట్టి కంటెంట్ సృష్టించే వారు చట్టపరమైన పరిమితులను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం మరింత పెరిగింది.

**డిజిటల్ ఆదాయం.. పారదర్శకత అవసరం:**
యూట్యూబ్ వంటి వేదికల ద్వారా వచ్చే ఆదాయాన్ని కూడా చట్టబద్ధమైన వృత్తిపరమైన ఆదాయంగానే పరిగణిస్తారన్న అవగాహన క్రమంగా పెరుగుతోంది. సంబంధిత పన్ను నిబంధనల ప్రకారం కొన్ని రకాల డిజిటల్ ఆదాయాలపై పన్ను బాధ్యత ఉంటుంది. ఇది డిజిటల్ కంటెంట్ రంగాన్ని క్రమబద్ధమైన ఆర్థిక వ్యవస్థలో భాగంగా నిలబెడుతోంది. సరైన లెక్కల నిర్వహణ, పారదర్శక ఆర్థిక వ్యవహారాలు క్రియేటర్లకు దీర్ఘకాలిక భద్రతను అందిస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. చట్టబద్ధంగా వ్యవహరించడం ద్వారా మాత్రమే ఈ రంగంలో స్థిరమైన ఉపాధి సాధ్యమవుతుందన్న వాస్తవం ఇక్కడ స్పష్టమవుతోంది.

**తప్పుడు సమాచారం.. సామాజిక సవాలు:**
కృత్రిమ మేధ ఆధారిత వీడియోలు, ధృవీకరణ లేని సమాచారం, సంచలనాత్మక శీర్షికలు సమాజంపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉంది. అధిక వీక్షణల కోసం బాధ్యతారాహిత్యంగా రూపొందించే కంటెంట్ వ్యక్తిగత జీవితాలపైనా, సామాజిక శాంతిపైనా ప్రభావం చూపవచ్చు. ఈ పరిస్థితుల్లో సమాచారాన్ని అందించే క్రియేటర్ల నైతిక బాధ్యతతో పాటు, దాన్ని స్వీకరించే వీక్షకుల విజ్ఞత కూడా సమానంగా అవసరం. డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించుకోవడం ద్వారానే తప్పుడు సమాచార ప్రభావాన్ని తగ్గించవచ్చు.

**బాధ్యతాయుతమైన డిజిటల్ దారి:**
డిజిటల్ వేదికలు సమాజ మార్పుకు శక్తివంతమైన సాధనాలుగా ఎదిగాయి. అయితే అవి సత్యం, బాధ్యత, చట్టపరమైన అవగాహనతో నడిచినప్పుడే నిలకడగా ఉంటాయి. కాపీరైట్, మేధో సంపత్తి హక్కులను గౌరవిస్తూ స్వంత సృజనాత్మకతతో రూపొందిన కంటెంట్‌కే దీర్ఘకాలిక గుర్తింపు లభిస్తుంది.

**-ఫిరోజ్ ఖాన్, సీనియర్ జర్నలిస్టు**

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం, తెలంగాణ
28 జనవరి 2026


## మహిళా ప్రజా ప్రతినిధిపై వ్యక్తిగత విమర్శలు చేయడం దారుణం...

### కోదాడ మహిళా కాంగ్రెస్ నాయకులు



**కోదాడ,జనవరి 27(నినాదం):** కోదాడ,జనవరి 27(నినాదం):మహిళా ప్రజా ప్రతినిధి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ వ్యక్తిగత విమర్శలు చేయడం దారుణం అని కోదాడ మహిళా కాంగ్రెస్ నాయకులు అన్నారు.మంగళవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్?పర్సన్ సామినేని ప్రమీల, మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ బాబు దేవరపల్లి మల్లేశ్వరి నాగిరెడ్డి లుమాట్లాడుతూ. బొల్లం మల్లయ్య ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో చేసిన స్కాములు, అక్రమ దందాలు కోదాడ ప్రజలందరికీ తెలుసు అన్నారు.కర్ల రాజేష్ కుటుంబానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు అండగా నిలిచారని, దీనిపై కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు.గతంలో మీరు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పార్టీ ఫ్లెక్సీ బిగించే క్రమంలో విద్యుత్ ఘాతంతో మృతి చెందిన కందుకూరి సునీల్ కుటుంబానికి ఏం న్యాయం చేశారని ప్రశ్నించారు.అప్పుడు లేని దళిత ప్రేమ ఇప్పుడు ఎన్నికల వేళ ఎందుకు గుర్తుకొచ్చింది?" అని ప్రశ్నించారు.ఇకనైనా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం మాతంగి శైలజ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో , గోపిరెడ్డి స్వాతి, గుండు అనురాధ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు కొల్లా లక్ష్మీ ప్రసన్న కోటిరెడ్డి, తిపిరిశెట్టి సుశీల రాజు, కర్రి శివ సుబ్బారావు, పద్మ నాగిరెడ్డి జయమ్మ, నెమ్మది దేవమని,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గంగాధరకు ఘనంగా నివాళులు



**మిర్యాలగూడ, జనవరి 27(నినాదం):** స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ సైనికులు, మాజీ సర్పంచ్ కీ.శే తిరునగరు గంగాధర్ 6వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద మంగళవారం ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్ పూలమాలలు నివాళులర్పించారు. కార్యక్రమంలో గంగాధర్ తనయుడు మాజీ చైర్మన్ లు తిరునగరు భార్గవ్, మెరుగు రోశయ్య, సిపిఎం నాయకులు డి.మల్లేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, కార్యదర్శి రేపాల మధుసూదన్, నాయకులు వి.మధు, ఎండి ఖాదర్, మెరుగు శ్రీనివాస్, బంటు శ్రీనివాస్, అదేవిధంగా బిసి నాయకులు మారం శ్రీనివాస్, జయరాజు, పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి



**కోదాడ,జనవరి 27(నినాదం):** రాబోతున్న వేసవికాలం దృష్ట్యా గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ కంటు లాజర్ తెలిపారు. మూడవ వార్డులో ప్రజలకు నీరు అందకపోవడంతో, పైపులైన్లను మరమ్మతులు చేయించారు. నూతన పైపులైన్ల ఏర్పాటుతోపాటు, బోర్లను సైతం ఏర్పాటు చేస్తున్నామని గ్రామంలో త్రాగునీరు సమస్య లేకుండా చేయడమే ప్రధాన లక్ష్యని పేర్కొన్నారు.

## శాంతినగర్ గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కారం




**కోదాడ,జనవరి 27 (నినాదం):** శాంతినగర్ గ్రామంలో విద్యుత్ సమస్యలు అధికారులు పరిష్కరించారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఇండ్లకు విద్యుత్తు లేకపోవడం గంగమ్మ గుడికి కూడా విద్యుత్తు అందుబాటులో లేకపోవడంతో గ్రామ సర్పంచ్ ఉమా అధికారుల దృష్టికి తీసుకువెళ్ళింది స్పందించిన అధికారులు మంగళవారం సమస్యను పరిష్కరించారు సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే పరిష్కరించినందుకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

# ఆంధ్ర పాలకుల తొత్తు రేవంత్ రెడ్డి

**తెలంగాణ ప్రయోజనాలకు తూట్లు పొడుస్తున్న కాంగ్రెస్**

**సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించాలి**

**మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్**







**వనపర్తి ప్రతినిధి, జనవరి 27 (నినాదం) :** ఆంధ్ర పాలకుల తొత్తు రేవంత్ రెడ్డి అని, తెలంగాణ ప్రయోజనాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు పొడుస్తున్నదని మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్ అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించాలని, గులాబీ కండువా మెడలో ఉన్న ప్రతి కార్యకర్త నాకు దైవంతో సమానమని, టికెట్ రాని నాయకులు నిరాశ పడద్దని, వారిని పార్టీ గుర్తిస్తుందని చెప్పారు. ఆంధ్ర పాలకుల బానిస పాలనకు చరమగీతం పాడి తెలంగాణకు కెసిఆర్ విముక్తి కలిగించారని, కానీ నేడు రేవంత్ రెడ్డి మళ్ళీ ఆంధ్ర పాలకుల తొత్తుగా మారి తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో కెసిఆర్ సంక్షేమ పథకాలు, మనం చేసిన అభివృద్ధి వివరించి ఓట్లు అభ్యర్థించాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థికి ఐకమత్యంగా పనిచేసి గెలిపించుకోవాలని, టికెట్ రాని వారు నిరాశ చెందవద్దని, పార్టీ భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పిస్తుందని బరోసా ఇచ్చారు.420 హామీలు, 6గ్యారంటీలు అమలు చేయకపోవడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, మహిళలకు రూ.2500, ఆసరా పింఛన్లు రూ.4000, కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు విద్యా బరోసా, విద్యార్థినులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్, గ్యాస్ సబ్సిడీ, రైతులకు రైతు భరోసా, రైతు రుణ మాఫీ, రైతు బీమా వంటి పథకాలు ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు.

**సమర్థత సర్వేలతో అభ్యర్థుల నిర్ణయం : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

సమర్థత, సర్వేలతో అభ్యర్థుల నిర్ణయం ఉంటుందని, పార్టీ పట్ల విశ్వాసం, విధేయత, కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల విజయం కేసిఆర్ కు కానుక కావాలని ఆయన కోరారు.బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన బైక్ ర్యాలీకి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందని, ప్రజలు మళ్ళీ సిఎం కెసిఆర్ కావాలని కోరుకుంటున్నారని అన్నారు. పట్టణంలో అభ్యర్థుల గురించి పార్టీ అంతర్గత సర్వేలు నిర్వహిస్తుందని, పార్టీ పట్ల విశ్వాసం, విధేయత కార్యకర్తల ఏకాభిప్రాయం కలిగిన వాళ్లను అభ్యర్థులుగా నిలబెడతామని, అందరం సమిష్టిగా పనిచేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. టిక్కెట్లు రాని వాళ్ళు సమర్థులు కారని పార్టీ అభిప్రాయం కాదని, వారికి కూడా పార్టీ తగిన రీతిలో గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి కెసిఆర్ కు మన తరపున బహుమతి ఇద్దామని ప్రతిజ్ఞ చేశారు. నా కోసం మీరు కష్టపడ్డారని, మీ కోసం నేను కష్టపడి మిమ్మల్ని ఉన్నత స్థాయిలో నిలుపుతానని అన్నారు. పెద్ద సంఖ్యలో ర్యాలీ, సమావేశంలో పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, కె.మాణిక్యం, మాజీ కౌన్సిలర్స్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి పనిచేయాలి







**• జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశం**

**వనపర్తి ప్రతినిధి, జనవరి 27 (నినాదం)**

మున్సిపాలిటీ ఎన్నికలకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని, కాబట్టి అధికారులు నిష్పాక్షికంగా ఉంటూ నియమావళికి లోబడి పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వనపర్తి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ, ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మంగళవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య తో కలిసి మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ఎంపీడీవోలు, తహసిల్దార్లు, సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో అధికారులు అనుసరించాల్సిన విధివిధానాలపై ఆయన దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపాలిటీలలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల విధులకు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది అందరూ ఎన్నికల సంఘం నిబంధనలకు కట్టుబడి ఉండాలని ఆదేశించారు. ఏ చిన్న పొరపాట్లకూ తావు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల నుండి రాజకీయ నాయకుల ఫోటోలు, ఫ్లెక్సీలు,ఇతర రాజకీయ చిహ్నాలను తొలి 24 గంటల లోపు పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో తదుపరి 24 గంటల్లో ఉన్న రాజకీయ పోస్టర్లు, కటౌట్లను కూడా తక్షణమే క్లియర్ చేయాలని, ఆ తదుపరి 24 గంటల్లో ప్రైవేట్ ప్రదేశాల్లో కూడా ఇలాంటి రాజకీయ సంబంధిత ఫ్లెక్సీలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అధికారులు ఎటువంటి పక్షపాత ధోరణి చూడకూడదని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రిటర్నింగ్ అధికారులు బుధవారం ఉదయం 10:30 లోపల తమ వార్డులకు సంబంధించి ఫామ్ 1 ఎన్నికల నోటీస్ పబ్లిష్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఫామ్ 1 నోటీసు పబ్లిష్ చేయడమే కాకుండా, ఓటరు జాబితాను కూడా పబ్లిష్ చేయాలన్నారు. ఫామ్ 1 పబ్లిష్ చేసే ముందు ఎలాంటి తప్పులు లేకుండా సంబంధిత తహసిల్దార్లు వెరిఫై చేయాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఓటర్ల సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ ఒక్కరికీ అనుకూలంగా వ్యవహరించకూడదని, నిష్పాక్షికంగా ఉంటూ ఎన్నికల నియమావళిని (వీజజ) గౌరవించాలని సూచించారు.ఎన్నికలకు సంబంధించిన రిపోర్టులను వేగంగా టీ పోల్ యాప్ లో అప్డేట్ చేసే విధంగా ఆపరేటర్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. డైలీ రిపోర్టులు ఎప్పటికప్పుడు సకాలంలో పంపించే విధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ ఉమాదేవి, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, డీఎల్పీ ఓ రఘునాథ్, డిప్యూటీ సీఈఓ రామమహేశ్వర్ రెడ్డి, సీపీఓ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

**• జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**



**నల్లగొండ ప్రతినిధి జనవరి 27 (నినాదం) :** రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించినందున జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆర్డీవోలు, కమిషనర్లను ఆదేశించారు.మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి బి.శివధర్ రెడ్డి లతో కలిసి హైదరాబాద్ నుండి మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా రిటర్నింగ్ అధికారులు ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎన్నికలు నిర్వహించేలా చూడాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఎన్నికలు స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో, క్రమ పద్ధతిలో నిర్వహించేలా ఆర్ డి ఓ లు పర్యవేక్షణ చేయాలన్నారు. ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు తక్షణమే రంగంలోకి దిగాలని, ఎన్నికలకు సంబంధించిన రిపోర్టులు ఎప్పటికప్పుడు పంపించాలన్నారు .వెంటనే జిల్లా గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేయాలని, నామినేషన్లు స్వీకరించేందుకు అవసరమైన నామినేషన్ పాత్రలు, సామాగ్రిని సిద్ధం చేసుకోవాలన్నారు. అలాగే కౌంటింగ్ కు సంబంధించి ఆయా మున్సిపాలిటీల వారిగా వార్డులు, అవసరమైన టేబుల్ లపై ఆయన సమీక్షించారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ సెంటర్లను మరోసారి పరిశీలించాలన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాలలోనే మీడియా కేంద్రం సైతం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మీడియాకు సమాచారం అందించాలన్నారు. ఎన్నికల సామాగ్రిని సిద్ధం చేసుకోవాలని, ఓట్ల లెక్కింపు సందర్భంగా ఒక వార్డు పరిధిలో ఎక్కువ ఓట్లు ఉన్నచోట ఎక్కువ టేబుళ్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని నామినేషన్ కేంద్రాలలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని చెప్పారు.

అంతకు ముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుమిదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలను ఆశమాసిగా తీసుకోవద్దని,ఎన్నికలు స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో ,ఎలాంటి పక్షపాతం లేకుండా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్లు, అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్ లకు ఎన్నికలను నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, ఉద్యోగులు, సిబ్బంది ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని, ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల మాదిరిగానే మున్సిపల్ ఎన్నికలను సైతం విజయవంతంగా నిర్వహించాలని, ఎలాంటి ఫిర్యాదులకు తావివ్వకుండా చూడాలని కోరారు. రాష్ట్ర డీజీపీ బి.శివధర్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల శాంతి భద్రతలపై జిల్లా ఎస్ పి ల కు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జెడ్పిసిఈ ఓ శ్రీనివాసరావు, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి





**వనపర్తి ప్రతినిధి, జనవరి 27 (నినాదం) :** వనపర్తి పట్టణంలోని 33వ వార్డుకు చెందిన పైపుల మల్లికార్జున్ తండ్రి విరబొమ్మ లక్ష్మి నారాయణ ఆకస్మికంగా మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు.29 వ వార్డుకు చెందిన రిటైర్డ్ ఆర్టిసి కంట్రోలర్ అర్ వి గౌడ్ ఆకస్మికంగా మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, ఉంగ్లం తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, నీలసామి, సయ్యద్ జమీల్, చిట్యాల రాము, వజ్రాల సాయిబాబా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు భూపాలపల్లి మున్సిపాలిటీకి నిర్వహించనున్న 2వ సాధారణ ఎన్నికల షెడ్యూల్?ను జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం విడుదల చేశారు. జనవరి 28న ఆర్ఓలు ఉదయం 10 గంటల. లోపు ఎన్నికల నోటీస్ జారీ చేస్తారని, తదుపరి ఉదయం 10.30 గంటల నుండి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవు తుందని, అదే రోజు వార్డు వారీగా ఓటర్ల జాబితాలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. జనవరి 30న వరకు నామినేషన్లు స్వీకరిస్తారని, జనవరి 31న నామినేషన్ల పరిశీలన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 1న నామినేషన్ తిరస్కరణపై అప్పీలు చేసుకునే అవకాశం ఉందని, ఫిబ్రవరి 2న అప్పీల్స్ పరిష్కారం చేపడతామని పేర్కొన్నారు. ఫిబ్రవరి 3 వరకు నామినేషన్లు ఉపసంహరణకు గడువు ఉండగా, అదే రోజు సాయంత్రం 3 గంటల తరువాత తుది అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. ఫిబ్రవరి 11 ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అవసరమైతే ఫిబ్రవరి 12న రీ-పోల్ నిర్వహిస్తామని తెలిపారు. ఫిబ్రవరి 13న ఉదయం 8 గంటల నుండి ఓట్ల లెక్కింపు చేపట్టి, లెక్కింపు పూర్తైన వెంటనే ఫలితాలను ప్రకటిస్తామని వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు.

**నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేయాలి...**

నామినేషన్లు స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. 28న బుధవారం ఉదయం.10.30 గంటల నుండి నామినేషన్లు స్వీకరణ ప్రారంభం అవుతుందని, 5 గంటలకు. ముగుస్తుందని తెలిపారు. నామినేషన్ కేంద్రాల్లో సమయం తెలుసుకోవడానికి వీలుగా గోడ గడియారం ఏర్పాటు చేయాలని తెలిపారు. నామినేషన్ కేంద్రాల్లో సహాయక కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. వచ్చిన నామినేషన్ పై సమయం, క్రమ సంఖ్య నమోదు చేయాలని తెలిపారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా నామినేషన్ ప్రక్రియ స్వీకరించాలని ఆర్ ఓ లను ఆయన ఆదేశించారు.

# నిజాయితీకి నిదర్శనం నినాదం



**నూతనకల్,జనవరి 27 (నినాదం)**

సమాజంలో దాగి ఉన్న సమస్యలను వెలికి తీసి ప్రజల గొంతుక నిలుస్తున్న నినాదం పత్రిక అని టిక్యతండా గ్రామ సర్పంచి లావుద్య జ్యోతిసుధాకర్ అన్నారు.మంగళవారం సర్పంచ్ నివాసం లో నినాదం పత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అధికారులకు మధ్య వారాధిగా నిలిచి బాధ్యతయుత జర్నలిజాన్ని కొనసాగిస్తుందని కొనియాడారు. నిజాయితీతో కూడిన పత్రిక ధర్మమే సమాజంలో మార్పుకు దోహదపడుతుందని,ఆ దిశగా నినాదం పత్రిక చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని పేర్కొన్నారు.

# మధిరలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భట్టి శంకుస్థాపన







**మధిర, జనవరి 27 (నినాదం):**
మధిర మున్సిపాలిటీలో మంగళవారం ఉదయం సమగ్ర స్మార్ట్ వాటర్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి మరియు మధిర నగరానికి వైరా నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణం కొరకు శంకుస్థాపనలు చేయడం జరిగింది. సమగ్ర స్మార్ట్ వాటర్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కొరకు అంచనా విలువ 75 కోట్ల రూపాయలు, వైరా నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణం కొరకు అంచనా విలువ 65 కోట్ల రూపాయలను కేటాయించడం అయినది. అలాగే మధిర లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులకు ట్రై సైకిల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

# అవినీతి అక్రమాలపై నినాదం శోధన కథనాలు

# అభినందనీయం

## పత్రికలు నిజాయితీగా తమ వంతు పాత్ర పోషించాలి

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్

**కుత్బుల్లాపూర్, జనవరి 27 (నినాదం)**

సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై నినాదం దినపత్రిక శోధించి ప్రచురించే కథనాలు సమాజంలో ప్రేరణత్మకంగా ఉండటం అభినందనీయమని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ తెలిపారు. మంగళవారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి హిల్ కౌంటీ లోని ఆయన నివాసంలో నినాదం దినపత్రిక 2026 నూతన సంవత్సర కాలమాని ని ఆయన ముఖ్య అనుచరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాసాని వీరేష్



ముదిరాజ్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో పత్రికలు సామాజిక సేవలో, సమాజ ఉద్ధరణలో తమ వంతు పాత్రను నిజాయితీగా పోషించాలని సూచించారు. నినాదం దినపత్రిక అనతి కాలంలోనే అన్ని వర్గాల ప్రజల ఆదరణ పొందడం అందుకు పత్రిక యాజమాన్యం, సిబ్బంది చేస్తున్న కృషికి నిదర్శనం అన్నారు. వార్తలు అందించడంలో ప్రత్యేక కథనాలు ప్రచురించడంలో నినాదం దినపత్రిక అనునిత్యం పెద్దపత్రికలతో సమానంగా పోటీ పడుతూ ముందు సాగుతున్నారని పేర్కొన్నారు. మరింత పట్టుదలతో నినాదం దినపత్రిక యాజమాన్యం, సిబ్బంది విశేష కృషి చేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలిచే ప్రత్యేక దినపత్రికగా నినాదం ప్రాచుర్యం పొందాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నినాదం దినపత్రిక కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ (రిపోర్టర్ ) సంజీవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రగిరి సతీష్, వెంకట్ రెడ్డి, సునీల్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే అభివృద్ధి సాధ్యం

## బొట్టుగూడ పాఠశాల 8 కోట్లతో ప్రతీక్ ఫౌండేషన్ అన్ని రంగులతో అభివృద్ధి

## నా శేష జీవితం ఈ పాఠశాల కోసం పనిచేస్తా

## రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ ప్రతినిధి జనవరి 27( నినాదం )**

బొట్టుగూడ పాఠశాల నిర్మాణం నా చిరకాల కోరిక. పేదవాడు చదువుకోవాలి. చదువుతోనే అభివృద్ధి సాధ్యము" రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోమటిరెడ్డి అన్నారు. మంగళవారం కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8 కోట్ల రూపాయల వ్యయంతో నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్మించిన బొట్టుగూడ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను ప్రారంభించారు. అనంతరం అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎలాంటి వసతులు లేకుండా నిర్వహిస్తున్న బొట్టు గూడ పాఠశాలకు శాశ్వత భవన నిర్మాణం చేపట్టి, అధునాతన హంగులు కల్పించాలన్నది తన చిరకాల కోరిక అని అన్నారు. 2500 గజాల స్థలంలో అన్ని అత్యాధునిక వసతులతో బొట్టుగూడ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను నిర్మించడం జరిగిందని, పేదవాడు చదువుకోవాలని ,చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమని మంత్రి అన్నారు. బొట్టు గూడ ప్రభుత్వ ప్రాథమిక ,ఉన్నత పాఠశాల రొటీన్ పాఠశాల కాదని, సంప్రదాయ విద్య కాకుండా అన్ని రకాల నైపుణ్యాలను అభివృద్ధి చేసే విధంగా ఒక పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా వాల్డాఫ్ విద్యా విధానాన్ని ఈ పాఠశాలలో అమలు చేయడం జరుగుతుందన్నారు. పాత సిలబస్ తో పాటు, సీబీఎస్ఈ ని కూడా అమలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పాఠశాల ద్వారా అనుభవాత్మక విద్యను నేర్పించడం జరుగుతుందని తెలిపారు.

"ఈ రోజుల్లో మనం చూస్తున్న సంప్రదాయ విద్య, ఎక్కువ మార్కులు, ర్యాంకుల చుట్టూనే తిరుగుతోంది. పిల్లలను ఆలోచించేందుకు కాకుండా కేవలం గుర్తుపెట్టుకుని పరీక్షలు రాయమని ఒత్తిడి చేస్తోంది. ఈ ఒత్తిడిలో పిల్లల సహజ కుతూహలం, సృజనాత్మకత నశించిపోతున్నాయి. చదువు ఒక ఆనందకరమైన ప్రయాణంగా కాకుండా ఒక పోటీగా మారుతోంది. ఈ పరిస్థితిని మార్చాలనే ఆలోచనతోనే మేము వాల్డార్ఫ్ విద్యా విధానం నుంచి ప్రేరణ పొందాం. వాల్డార్ఫ్ విద్య ప్రకారం పిల్లలు మూడు విధాలుగా ఎదగాలి – ఆలోచన, భావన,కార్యాచరణ. అందుకే మా పాఠశాలలో అనుభవాత్మక విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నాం. గార్డెన్ పనుల ద్వారా సహనం నేర్పిస్తున్నాం, ప్రకృతితో అనుబంధం పెంచుతున్నాం. కుండల తయారీ, రాయి చెక్కుదల ద్వారా ఏకాగ్రతను, సృజనాత్మకతను పెంపొందిస్తున్నాం. ఇసుకతో ఆటల ద్వారా పిల్లల కల్పనాశక్తిని విస్తరిస్తున్నాం. నృత్యం, యోగా ద్వారా శరీరం–మనస్సుకు సమతుల్యత తీసుకొస్తున్నాం.

ఇండోర్ ఆటల ద్వారా సామాజిక, భావోద్వేగ నైపుణ్యాలను పెంచుతున్నాం.

అదే సమయంలో పిల్లలు ఆధునిక ప్రపంచంలో పోటీ పడాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని కూడా మేము విస్మరించలేదు.

అందుకే పూర్తిగా డిజిటల్ క్లాస్‌రూమ్స్ ఏర్పాటు చేశాం. ఆధునిక కంప్యూటర్ ల్యాబ్, స్టెమ్ విద్య పరిచయం, మంచి గ్రంథాలయం, స్పోర్ట్స్ రూమ్స్, లిఫ్ట్ సదుపాయం, స్మార్ట్ లెర్నింగ్ టూల్స్— ఇవన్నీ పిల్లలకు బలమైన సాంకేతిక అవగాహన ఇవ్వడానికే. ఈ పాఠశాల సంప్రదాయ విద్యకు, వాల్డార్ఫ్ ప్రేరణతో కూడిన విద్యకు మధ్య ఉన్న సమతుల్యమైన సమ్మేళనం. పాఠ్యాంశాలు మారవు. కానీ వాటిని నేర్చుకునే విధానం మాత్రం మారుతుంది. అదే విషయాల్లో సృజనాత్మకతను, కార్యాచరణను, జీవన నైపుణ్యాలను జోడిస్తున్నాం. అందుకే మా పిల్లలు బలమైన మౌలిక అవగాహనతో ఎదుగుతున్నారు. వారు పరీక్షలకు సిద్ధంగా ఉంటారు, వృత్తులకు సిద్ధంగా ఉంటారు, అంతకంటే ముఖ్యంగా పోటీజీవితానికి సిద్ధంగా ఉంటారు. నల్గొండ జిల్లాలో నిరుద్యోగ యువత నైపుణ్యాల పెంపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగానే నైపుణ్యాల అభివృద్ధి సంస్థను నిర్మించడం జరిగిందని తెలిపారు. ఉస్మానియా ,కాకతీయ తర్వాత మహాత్మా గాంధీ యూనివర్సిటీనే అతిపెద్ద యూనివర్సిటీగా ఉందని, ఇటీవలే మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎల్ ఎల్ బి ,బీ ఫార్మసీ, కోర్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఎస్ఎల్ బిసీ వద్ద నిర్మిస్తున్నామని ,రాష్ట్రవ్యాప్తంగా 20 వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. పిల్లలపై ఒత్తిడి లేకుండా విద్య నేర్పించాలన్నది ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. నల్గొండ అభివృద్ధిలో భాగంగా 800 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డు తీసుకొని రావడం జరిగిందని, రానున్న రెండేళ్లలో నల్గొండ రూపురేఖలను మార్చడం జరుగుతుందని అన్నారు. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల ద్వారా మంచి విద్యను అందించడం పై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని ,పాఠశాల ద్వారా ఆణిముత్యాల లాంటి విద్యార్థులను తయారు చేయాలని, ఐఏఎస్, ఐపీఎస్, సైంటిస్టులను తీర్చిదిద్దాలని, అలాగే పేదవారి చదువు కోసం సహకారం అందించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. బొట్టు గూడ పాఠశాల ప్రవేశాల ఆధారంగా అవసరమైతే అదనపు గదులను నిర్మిస్తామని ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి , నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర, గ్రంథాలయ సంస్థ అధ్యక్ష్యులు హఫీజ్ ఖాన్,ప్రతీక ఫౌండేషన్ సీఈఓ గోనా రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలువురు అధికారులు, పాఠశాల హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు



# జననాయగన్‌కు మరోమారు చుక్కెదురు

## సింగిల్ బెంచ్ తీర్పును పక్కన పెట్టిన హైకోర్టు

విజయ్ కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందిన 'జన నాయగన'కు మరోసారి చుక్కెదురైంది. 'జన నాయగన' యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ తీర్పును మద్రాసు హైకోర్టు మంగళవారం పక్కనపెట్టింది. మరోసారి విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని తిరిగి సింగిల్ బెంచ్‌ను ఆదేశించింది. సెన్సార్ బోర్డుకు తన వాదనలు వినిపించడానికి న్యాయపరమైన అవకాశాలు ఇవ్వాలని మద్రాసు హైకోర్టు పేర్కొంది. అలాగే, ఈ వ్యవహారాన్ని రివైజింగ్ కమిటీకి పంపిన నిర్ణయం సరైనదా కాదా.. అనే అంశాన్ని సింగిల్ జడ్జి స్వేచ్ఛగా పరిశీలించి నిర్ణయం తీసుకోవచ్చని హైకోర్టు పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని తగినవిధంగా మరోసారి విచారణ చేసి ఆదేశాలు జారీ చేసే అధికారం సింగిల్ బెంచ్‌కు ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ సినిమా విడుదల మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

# ఓంశాంతితో కల నెరవేరిందన్న ఈశా



ప్రతినాయకుడిగానూ సత్తాచాటాలని ఉందని నటుడు, దర్శకుడు తరుణ్ భాస్కర్ అన్నారు. నటుడిగా కంటే డైరెక్టర్‌గా ఉండడమే తనకు ఇష్టమన్నారు తరుణ్ భాస్కర్. కానీ, జీవితంలో ఒక్కసారైనా పూర్తి నెగెటివ్ రోల్‌లో నటించాలనే కోరిక ఉందన్నారు. ఆయన, ఈషారెబ్బా జంటగా నటించిన చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః'. ఎ.ఆర్. సజీవ్ దర్శకుడు. మళయాల మూవీ 'జయ జయ జయ జయహే' కి రీమేక్‌గా రూపొందిన ఈ సినిమా జనవరి 30న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తరుణ్ ఆసక్తికర సమాధానాలు చెప్పారు. ఇకపోతే ఎప్పట్నుంచో తాను ఎదురు చూస్తున్న పాత్ర ఈ సినిమాతో దొరికిందని, దాంతో ఇందులోని శాంతి పాత్రని వందశాతం మనసుపెట్టి చేశానన్నారు ఈషారెబ్బా. స్వతహాగా తనకు యాక్షన్ ప్రధానమైన సినిమాలంటే ఇష్టమనీ, ఈ సినిమాలోని యాక్షన్ కోణం కూడా తనకు ఎంతో్తృప్తినిచ్చిందన్నారు. అచ్చ తెలుగు కథానాయికైన ఈషారెబ్బా 'ఓం శాంతి శాంతి శాంతిః' చిత్రంలో నటించారు. ఇందులో తరుణ్‌భాస్కర్ కథానాయకుడు. మంచి కథతో రూపొందిన సినిమా ఇది. అబ్బాయిలు, అమ్మాయిలు... అందరూ కనెక్ట్ అయ్యే బలమైన కథ. ఆలోచన రేకెత్తించే సందేశం ఉన్నా, అది కూడా హాస్యకోణంలోనే ఉండటం ఈ సినిమా ప్రత్యేకత. నేను శాంతి అనే యువతిగా కనిపిస్తా. కరోనా సమయంలో నేను నేర్చుకున్న మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ ఈ పాత్రకి బాగా పనికొచ్చిందన్నారు. గోదావరి నేపథ్యంలో సాగే ఈ కథలో పాత్రలన్నీ ఆ యాసలో మాట్లాడుతుంటాయి. నేను పుట్టి పెరిగింది తెలంగాణలో అయినా, మా అమ్మ తరఫు బంధువులంతా రాజమండ్రికి చెందినవారే. దాంతో నాకు ఆ యాస మాట్లాడటం పెద్దగా ఇబ్బంది అనిపించలేదు. తరుణ్‌భాస్కర్ మాత్రం చాలా జాగ్రత్తలు తీసుకుని డబ్బింగ్ చెప్పారు. సినిమాలో చెంపదెబ్బకు సంబంధించిన సన్నివేశాలు చాలానే ఉంటాయని ముందే తెలుసు. అయితే చట్నీ అంటిన చేత్తో కొట్టే సన్నివేశంలో నిజంగానే గట్టిగా కొట్టారు తరుణ్ భాస్కర్. సన్నివేశం పండాలని, చట్నీ ముఖానికి అంటుకోవాలని దర్శకుడు నిజంగానే కొట్టమన్నారట. ఆ సన్నివేశంలో కనిపించే నా కన్నీళ్లు నిజమైనవే. సన్నివేశం పూర్తయ్యాక నిజంగానే ఏడ్చేశానన్నారు.

NINADAM CINEMA



# మేలో దేవర-2 షూటింగ్ మొదలు

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'దేవర'కు సీక్వెల్‌పై అప్డేట్ వచ్చింది. 2024లో ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా మంచి ఆదరణను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్ ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత దీనిపై పెద్దగా అప్‌డేట్స్ రాకపోవడంతో నెట్టింట రకరకాల వార్తలు ప్రచారమయ్యాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత సుధాకర్ ఓ కార్యక్రమంలో 'దేవర 2'అప్‌డేట్ పంచుకున్నారు. ఈ ఏడాది మేలో దీని సీక్వెల్ పనులు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాదిలో సినిమాను విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. దీంతో అభిమానులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. 'దేవర' విడుదలై ఏడాదైన సందర్భంగా గతేడాది సెప్టెంబర్‌లో నిర్మాణసంస్థ ఈ సీక్వెల్‌పై ఓ పోస్ట్ పెట్టింది. 'ప్రపంచం ఎప్పటికీ గుర్తుపెట్టుకునే పేరు ఇది. తాను పంచిన ప్రేమ, తాను చూపిన భయం.. ఎప్పటికీ మర్చిపోలేరు. 'దేవర 2' కోసం అందరూ సిద్ధంగా ఉండండి' అని పేర్కొంది. 'దేవర 2'పై కొరటాల గతంలో కొన్ని ఇంటర్వ్యూల్లో మాట్లాడి అంచనాలు పెంచేశారు. మొదటిభాగం కంటే రెండో భాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని ఆయన వెల్లడించారు. పార్ట్`1లో చూసింది 10 శాతమేనని.. రెండో భాగంలో 100శాతం చూస్తారన్నారు. ప్రతీ పాత్రలో ట్విస్ట్ ఉంటుందని చెప్పారు

# పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ ముమ్మాటికీ నిజం

## మెగాస్టార్ వ్యాఖ్యలతో విభేదించిన గాయని చిన్మయి శ్రీపాద

చిత్రపరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్‌లాంటివి ఉండవని చిరంజీవి చేసిన కామెంట్స్‌తో గాయని చిన్మయి శ్రీపాద విభేదించారు. ఇవి లేకుండా సినీ పరిశ్రమ లేదని ఖరాఖండిగా చెప్పారు. సినిమాలో అవకాశం కావాటంలే..లొంగిపోవాలన్నది నిజమని చెప్పారు. పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ ఉందని ఆమె అన్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఎక్స్ వేదికగా ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఇండస్ట్రీలో నిబద్ధత అనే పదానికి పూర్తి భిన్నమైన అర్థం ఉందని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. సినీ పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ సమస్య ఎక్కువగా ఉంది. కమిట్‌మెంట్ ఇవ్వకపోతే కొత్త వారికి అవకాశాలు రావు. సాధారణంగా కమిట్‌మెంట్ అంటే నిబద్ధత అనే అర్థం. కానీ, ఇండస్ట్రీలో మాత్రం దాని అర్థం వేరు. కొందరు పురుషులు ఈ పదాన్ని ఉపయోగించి మహిళల నుంచి ఏవేవో ఆశిస్తారు. గతంలో ఓ ప్రముఖ సింగర్ ఇండస్ట్రీలో ఎదురైన చేదు అనుభవాలకు భయపడి ఈ రంగాన్నే వదిలి వెళ్లిపోయింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న



ఎంతోమంది ఇక్కడ వేదికలపై స్పీచ్‌లు ఇస్తూనే ఉన్నారని చిన్మయి తెలిపారు. తాను కూడా గతంలో లైంగిక వేధింపులు ఎదుర్కొన్నట్లు చెప్పారు. తన తల్లి సమక్షంలోనే ఎంతో నమ్మిన ఒక పెద్దాయన తనతో తప్పుగా ప్రవర్తించాడని అసహనం వ్యక్తం చేశారు. చిరంజీవి ఓ లెజెండ్ అని ఆమె అన్నారు. ఆయన తరంలో నటీనటులంతా ఒకరితో ఒకరు స్నేహభావంతో ఉండేవారని.. పరస్పరం గౌరవించుకునే వారని చెప్పారు. లెజెండ్‌లతో కలిసి వర్క్ చేసిన వారు కూడా తన దృష్టిలో గొప్పవారేనని చిన్మయి తెలిపారు. ఇటీవల 'మన శంకరవరప్రసాద్ గారు' సక్సెస్ మీట్‌లో చిరంజీవి ఇండస్ట్రీ గురించి మాట్లాడారు. 'సినీ ఇండస్ట్రీ అద్దం లాంటిది. మనం ఎలా ఉంటామో అలాంటి ఫలితమే వస్తుంది. ఎవరైనా సరే సినీ ఇండస్ట్రీలోకి వస్తానంటే వారిని ప్రోత్సహించాలి. ఇది గొప్ప ఇండస్ట్రీ 'ఇక్కడ నెగెటివ్ పీపుల్ ఉంటారు. చేదు అనుభవాలు ఎదురవుతాయి' అనుకుంటే అది నీ తప్పిదం. నువ్వు నిక్కచ్చిగా ఉంటే ఎవరూ అవకాశం తీసుకోరు. క్యాస్టింగ్ కౌచ్‌లాంటివి ఉండవు . నువ్వు ప్రొఫెషనల్‌గా ఉండాలి. కొత్త టాలెంట్‌కు ఎప్పుడూ ప్రోత్సాహం లభిస్తూనే ఉంటుంది' అని ఆయన అన్నారు. అయితే చిరంజీవి వ్యాఖ్యలతో చిన్మయి విభేదించారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787